ఈ

ఊ

ఎ

ప్రస్తావన

గ్రంథకర్తనుగూర్చి—

రామదాసుచరిత్ర మనెడి యీ యక్షగానము యక్షగాన వాఙ్మయములో పేరెన్నికఁగన్నది. ఇందలి గేయములు చాలవఱకును తెలుఁగునాట నింటింటను గానము చేయఁబడుచునే యుండును. ఇయ్యది యక్షగానములన్నింట మిక్కిలి పెద్దది. దీని రచయితనుగూర్చి యీ గ్రంథము నందే యిట్లు కలదు—

> 'రామదాసు కథ వరదరామదాస్
> రచియించెను సూచనగా,
> ప్రేమతోడ సింగరిదాసీకథ
> ప్రకటన పరచెను బాగా.'

దీనింబట్టి పొట్టపోలునీ గ్రంథమును వరదరామదాసను నతఁడు సంగ్రహముగా రచించెననియు, సింగరిదాసు దీనిని విస్తరించి కూర్చి ప్రచారము చేసెననియుఁ దెలియు చున్నది.

సింగరిదాసు పేరు మఱికొన్ని యక్షగానములందునుఁ గానఁబడుచున్నది. వరదరామదాసీ యక్షగానమును సంగ్రహముగా రచింపఁగా, సింగరిదాసను యక్షగాన కళావేత్త దీనిని గానముచేసి, సందర్భానుసారముగ వివిధములగు పద్యములను, గేయములను చేర్చుచు విపులీకరించెనని చెప్ప

వలసి యున్నది. ఆ కారణముననే యిందు నరసింహదాసు యొక్కయు, నారాయణదాసు యొక్కయు నామాంకితము లగు గేయములును, నారాయణ తీర్థుల వారి తరంగములును, కానవచ్చుచున్నవి. రామదాస నామాంకితములగు సంకీర్తనలతో గేయములును కొన్ని కలవు. ఆర్త[illegible] శతకము, దాశరథి శతకము, జానకీపతి శతకము, భావనారాయణ శతకము మున్నగు శతకములనుండి అందందు పద్యములు గ్రహింపఁ బడినవి. విశేషముగా జానకీపతి శతక పద్యములు తరచుగాఁ గానవచ్చుచున్నవి. ఇవి యన్నియు సందర్భానుసారముగా చేర్పఁ బడినవే కాని తొలుత మూలమున నున్నట్లు తోఁచదు.

దేవకీనందన శతకము లోనిదని ప్రసిద్ధిగన్న

మ. 'కరినేలింది హంసక్కి; ద్రౌపదికిఁ గో
కల్ మెచ్చి యిచ్చింది ద
బ్బర; కాకాసురునిం గిటుక్కుమనఁ జే
పట్టిం దబద్ధం; బహో
శరణన్నన్ బగవాని తమ్మునికి రా
జ్యం బిచ్చుటల్ కల్ల; యి
త్తఱి నన్నేలిన నిక్క మీ కథలు కృ
ష్ణా! దేవకీ నందనా!'

అను పద్యము 'చివఱ' నిక్క మీ కథలు భావనారాయణా! అను మార్పుతో భావనారాయణ శతకము లోనిదిగాఁ జూపఁబడినది.

కీర్తనములలో పునరుక్తములు చాల హెచ్చుగ నున్నవి. భద్రగిరి వాసుఁడగు శ్రీరాముని 'కైలాసవాస!' అని సంబోధించుటయు ఉచితమైనట్లు తోఁచదు. కాఁగా ప్రస్తుతము కానవచ్చు గ్రంథము నగవరామదాసుచే రచింపఁబడినది కానేరదు. దాని కెన్నో చేర్పులు చేయఁగా నేర్పడిన స్వరూపాన్తరము సర్వత్ర వెలయుచున్నది. గ్రంథములోని వర్ణ్యావర్ణ్య విషయములును, పునరుక్తములును పై ఆశయమును స్పష్టపఱచుచున్నవి.

ఇది యున్న గ్రంథము, వ్యావహారిక భాషా సమ్మిశ్రితము. గద్య భాగములు, పద్యములు గ్రాంథిక భాషలోఁ గూర్పఁబడినవి. కీర్తనములు మాత్రము వ్యావహారిక భాషలో నున్నవి. పద్యములును, కీర్తనములును చాలవఱకును భక్తి భావ స్ఫోరకములై యింపు గొల్పుచుండును.

కథాంశము.

రామదాసనెడి నామమున ప్రఖ్యాతి చెందిన యుం డిన శ్రీ కంచర్ల గోపన్నగారు ఆత్రేయసగోత్రుఁడు; ప్రథమ శాఖా నియోగి బ్రాహ్మణుఁడు. నివాసము నేలకొండపల్లి. తండ్రి లింగన మంత్రి. తల్లి కామమ్మ. గోలకొండ నవాబు తానీషా వద్ద మంత్రులుగా నున్న అక్కన్న, మాదన్న లీతని బంధు కోటిలోనివారు. ఆ సోదరుల సిఫారసుమూలముననే గోపన్న భద్రాచలము తాలూకా తహసీలుదారుగా ఉద్యోగమును సంపాదించెను. తహసీలులో వసూలైన సర్కారు పైకము

ఆఱు లక్షల రూపాయలను శ్రీరామచంద్రుని గుడిగోపురముల నిర్మాణమునకు వ్యయము చేసెను. ఆ ధనమును ఖజానాకు చెల్లింపనందున తానీషా యతనిని చెఱలో నుంచి పెక్కు విధముల హింసించెను. ఆ బాధలను సహింపలేక గోపన్న తన్ను కాపాడవలెనని సీతారాములను పెక్కు విధముల బ్రార్థించెను. ఎట్టకేలకు శ్రీరామునకు కనికరము కలిగెను. అతఁడొకనాఁటి రాత్రి సోదరుఁడగు లక్ష్మణునితోఁ గూడ తానీషా యంతఃపురమునకుఁ బోయి, నవాబునకు రామదాసు (గోపన్న) ఈయవలసిన ధనమును చెల్లించెను. వెంటనే గోపన్నకు బంధవిముక్తి కలిగెను. అతఁడు శ్రీరామచంద్రుని స్తుతించుచు భద్రాద్రికిఁ బోయి, శ్రీరాముని నిత్యము పూజించుచు జనులకు శ్రీరామ భక్తిని ప్రబోధించుచుండెను. గోపన్న భక్తికి మెచ్చి శ్రీరాముఁ డదృశ్యుఁడై 'వత్సా! నీ భక్తికి మెచ్చితిని. కొన్ని యేండ్లు భూలోకమున నిల్చి యుండుము. పిదప నా సన్నిధిని చేరుటకు విమానమును పంపెదను.' అని పలికెను. గోపన్న పరమానందమునొంది శ్రీరాముని సేవించుచుఁ గొంతకాలము గడపెను. పిదప శ్రీరాముఁడు పంపిన విమానము నెక్కి దివ్యపదమును జేరెను.

శ్రీరామచంద్రుఁడు మ్లేచ్ఛుఁడగు తానీషాకు దర్శనమిచ్చుటకును, పరమభక్తుఁడగు రామదాసునకుఁ గానరాకుండుటకును కారణము కలదు.

'గంగానది కుత్తరదిశను గల శివునకుఁ బ్రతిదినము గంగాజలముతో నభిషేకము చేసినయెడల దేవేంద్ర పదవి

లభించునని పెద్దలు చెప్పుచుండఁగా విని, యొక బ్రాహ్మణుఁడు
మిక్కిలి భక్తితో, గొప్ప నియమముతో నారీతినే అభిషేకము
చేయుచుండెను. ఇట్లొక్క దినము తక్కువగా సంవత్సర
కాలము గడచెను. ఎప్పటికిని పరమేశ్వరుఁడు ప్రత్యక్షమై
తన యభీష్టమును నెఱవేర్పనందులకై ఆ బ్రాహ్మణుఁడు
విసుగు చెంది జలఘుటము నా శివుని నెత్తిపైఁ బడవైచెను.
అప్పుడు పరమేశ్వరుఁ డాతనికి ప్రత్యక్షముకాఁగా పెక్కు
రీతుల వినుతించుచు, తన యపరాధమును క్షమింపవలెనని
పలుమాఱు ప్రార్థించెను. పరమేశ్వరుఁడును అతనితో
"ఓయీ! నీవు తామసగుణుఁడవై యిట్టి పని చేసితివి. కావున
తామసమతి యగు మ్లేచ్ఛుఁడవై, రాజ్యాధికారమును పొందఁ
గలవు. విష్ణుదేవుని దర్శనమును, నా మన్ననను గూడ
పొందుదువు" అని పలికెను. శివుని వాగ్దానమునుబట్టియే
శ్రీరాముఁడు జన్మాంతరమున తానీషాగా పుట్టిన యా
బ్రాహ్మణునకు ప్రత్యక్ష మయ్యెను.

పూర్వ జన్మమున గోపన్న పరమ భక్తుఁడు. శివసేవ
గావించుచుఁ బుణ్యములు సంపాదించుచుండెను. ఒకనాఁ
డాతఁడు చిలుక నొకదానిని తెచ్చి పంజరములో బంధించి,
దానికి రామనామమును బోధించుచు ప్రీతితోఁ బెంచెను. ఆ
కారణమున నీ జన్మలో ఆతనికి రామభక్తి యబ్బెను. చిలు
కను బంధించినందున కారాగారమున కష్టములను అనుభ
వింపవలసి వచ్చెను. కర్మానుభవము పూర్తియైనందున భగ
వత్సాన్నిధ్యమును పొందఁగల్గెను.

చరిత్రాంశములు—

ఈ కథకు చరిత్రాంశములతో కొంత సంబంధము న్నది. ఇందలి యథార్థ విషయములేవో నిర్ణయించుట కవకాశము తక్కువ,

అక్కన్న మాదన్న లిద్దఱును భాగినేయులని ప్రసిద్ధి యున్నను, వీరిద్దరికి వాస్తవముగా నెట్టి బాంధవ్యము లేదనియు. మాదన్న చిన్నమ్మ పుత్రుడు - అనగా పిన్ని పుత్రుడు - ఐశ్వర్యవంతుడనియు, అక్కన్న సవతితల్లి కొడుకు- అనగా జ్యేష్ఠాదేవి కుమారుడు -- దరిద్రుడనియు, మాదన్న నాశ్రయించియే అక్కన్న ఉన్నత స్థితికి వచ్చెనని యు కొందఱు చెప్పుదురు. కాని, వీరిద్దఱును భాగినేయులే యనియు, భానూజీ పంతుల కుమారులనియు సుప్రసిద్ధ చరిత్రకారులు శ్రీ వేదం-వేంకటరాయ శాస్త్రిగారు (బి. ఏ.) తమ 'అక్కన్న-మాదన్నలు' అను గ్రంథమున వివరించి యున్నారు. ఇట్లే కంచెర్ల-గోపన్న వీరికి మేనల్లుడు కాడనియు, దూరపు బంధువనియు శ్రీ శాస్త్రిగారే తెలిపి యున్నారు. ఆ యభిప్రాయమునే సరియైనదని చరిత్రకారుల విశ్వాసము.

రామదాసు చరిత్ర యిదివరకే పెక్కు సంస్థలు పెక్కు సారులు ముద్రించి ప్రకటించినవి. అందు నీచు కాగితములపై ముద్రింపబడిన గుజిలీ ప్రతులే అధికము. కాని యన్నిటిలోను చెన్నపురి ఆనందముద్రణాలయమువారు ప్రచురించిన ప్రతు[illegible] మేలైనవి. ఆ సంస్థవారు సుప్రసిద్ధ విద్వాంసులు శ్రీ [illegible]

గ్నుల-ఆదినారాయణశాస్త్రి గారిచే పరిశోధన పూర్వక
ముగా పరిష్కరింపఁజేసి దీనిని 1931-వ సంవత్సరము తమ
[illegible] ముద్రణముగా ప్రకటించి యున్నారు. ఆ పిదప నా
[illegible] మరల దీనిని ప్రకటించినట్లు కానఁబడదు. [illegible]
[illegible] ముద్రణములు నూత్నము వెలువడుచునే యున్నవి.
[illegible] ముద్రణ[illegible] తప్పులు [illegible] అధిక
ముగాఁ గానవచ్చుచున్నవి. ఆనంద ముద్రణా[illegible]
1931-వ సంవత్సర[illegible] గూడ అచ్చు తప్పులతోఁ
[illegible] [illegible]ములు దొరలినవి. మచ్చునకుఁ
[illegible] యుదాహరణములు—

(1) [illegible] భక్తి[illegible] [illegible] గుణ[illegible]
[illegible] [illegible] ప్రబలఁజేసి,
గీ. [illegible] జెలఁగెను శ్రీరామభద్రుకరుణ
[illegible] భక్తి [illegible] [illegible]
[ఆనంద ప్రతి. పు. 22.]

ఇచ్చట '[illegible]' [illegible] 'వెలయఁజేసి' అనియు,
[illegible] 'ఇట్టి భక్తుని [illegible]' [illegible]

(2) '. . .[illegible]

[illegible] ఆ శ్రీ[illegible] [పుట 28]

[illegible] '[illegible] ఆ శ్రీ[illegible]' అని యుండవలసి
యున్నది.

(3) 'ఇతరుల సేవ కోర్వము - రఘు
పతినే నమ్మినారము
అతి రాజసులఁ జేరము; మా
రాముని దాసులైనాము - మది
రంజిల్లుచున్నాము' [ఆనందప్రతి పు. 119]

ఈ గేయము సరిగా లేదు. నాలుగు పంక్తు లీ క్రింది విధముగా నుండవలెను.

'ఇతరుల సేవ కోర్వము, రఘు
పతినే నమ్మినారము
అతిరాజసుల జేరము, మా
మతి రంజిలుచున్నారము'

(4) 'మృదంగ తాళము తం - బుర శ్రుతిగూర్చి
మృదుగానముల కీర్తనలు పాడిన విన్న' [పు 125]

ఇయ్యెడల రెండవ పంక్తి
'మృదుగానముల గీత - ములు పాడిన, విన్న' అని యుండుట యుచితము.

(5) సీసపాదము - 'వసుధలో జనుల కీ పసగల సుందరం
బీ విలాసంబు నే నెందుఁగాన'
[ఆనందప్రతి పు 163]

అనుచోట
'వసుధలో జనుల కీ పసగల సౌందర్య
మీ విలాసంబు నే నెందుఁగాన'
అని యుండవలసి యున్నది.

(6) 'ఉన్నతి కాంచిన్యాఁడవీవు; నిక్కముగ సత్యాపన్నుఁడ
న్నను, నీ
మతిలో నించుక జాలిపుట్టదిఁక నేఁడే దేవుఁ జింతింతు—'
[ఆనందప్రతి పు. 176]

ఇచ్చట 2 వ పాదమున ఛందోభంగము. దీనిని క్రింది రీతిని దిద్దవలెను.

'మతిలో నించుక జాలిపుట్టదిఁక రామా! వేనిఁ
జింతింతు'

(7) ఉంగడే 258-వ పుటలో కందపద్యము నాల్గవ పాదము
'ఒక జలఘుట మీగసుశిరసుపైఁ బడవైచెన్' అని యున్నది. దీనిని 'ఒక జలఘుటు మీగసు తలను సోఁగిఁ బడవైచెన్' అని యుండిన మేలు.

ఇట్టి తప్పు లీ ముద్రణమున సాధ్యమగునంతవఱకు సరిచేయఁబడినవి.

ఆంధ్రదేశమున బహుళ ప్రచారమున నున్న రామదాసు చరిత్ర యక్షగానమునకు సరియైన ముద్రణము లభింపకున్న యిట్టి కాలమున దీనిని పరిష్కరింపఁజేసి, మేలు కాగితములపయి చక్కగా ముద్రించుటకు బాలసరస్వతీ బుక్ డిపో యజమానులు శ్రీ టి. బాలనాగయ్యసెట్టిగారు పూనుకొనుట ఎంతయు ముదావహము. ఈ గ్రంథమును సరిచూచు నవకాశమును ప్రకాశకులే కల్గించినారు ఇట్టి

యవకాశమును కల్గించిన శ్రీ బాలనాగయ్యగారికి నా [illegible]
కృతజ్ఞతాభినందనములు.

ఆంధ్ర వాఙ్మయాభిమానులు శ్రీ [illegible]
ప్రోత్సాహము నొసంగి యితోధికముగ [illegible]
చేయుట కవకాశము కల్గింతురుగాక!

34. పురుషోత్తమనగరు
క్రోంపేట, మద్రాసు-44
తే. 13-7-1967

బులుసు - వేంకటరమణయ్య



శ్రీ భద్రాచల మాహాత్మ్యము.

శ్లో॥ శ్రీరామచంద్రః శ్రితపారిజాతః
సమస్తకల్యాణ గుణాభిరామః
సీతా ముఖాంభోరుహ చంచరీకః
నిరంతరం మంగళమాతనోతు.

క్షేత్రమాహాత్మ్యములను తెలిసికొనుటకు మనకు ముఖ్యాధారములు పురాణములు. సుప్రసిద్ధమైన భద్రాచల క్షేత్రముయొక్క మాహాత్మ్యము బ్రహ్మాండపురాణమునందలి గౌతమీ మాహాత్మ్యములో వివరింపఁబడి యున్నది. దాని సంగ్రహము క్రింద నీయబడుచున్నది.

ఒకానొక సమయమునందు నైమిశారణ్యమునందలి శౌనకాది మహామునులు పౌరాణికోత్తముఁడైన సూతమహామునితో 'ఓ మహామునీ! సకల జనుల పాపములను పోఁగొట్టి పుణ్యప్రదమగునట్టి కథను చెప్పఁగోరుచున్నా' మని ప్రార్థింపగా, ఆ మహాముని యిట్లు చెప్పసాగెను—

'దండకారణ్యము నడుమనుండి గోదావరీనది ప్రవహించుచుండును. దాని తీరమున శ్రీరామక్షేత్రము కలదు. అచ్చట సమస్త జనుల దుఃఖములను పోఁగొట్టి ముక్తినొసఁగుటకై శ్రీరామచంద్రుఁడు సీతా లక్ష్మణ సమేతుఁడై భద్రాచలమనెడి పర్వతముపై వేంచేసి యున్నాఁడు. ఆ క్షేత్రమహిమను నా నేర్చిన కొలఁది వివరించెదను వినుఁడు.

పూర్వకాలమున పర్వతములకెల్ల ప్రభువైన మేరువు తనభార్య యగు మేనకా దేవితోగూడ పుత్ర సంతాన మునకై బ్రహ్మదేవునిగురించి ఘోరమైన తపస్సు చేసెను. పరమేష్ఠి యాతని తపస్సునకు మెచ్చి ప్రత్యక్షమై వరము వేడుకొనవలెనని పలికెను. శ్రీరామ సేవా పరాయణుడగు కుమారుడు కలుగునట్లు వరము నీయవలెనని మేరువు కోరెను. బ్రహ్మ యట్లే యగునని వరమిచ్చెను. కొంత కాల మునకు మేరువునకు మేనకాదేవివలన భద్రుడను పుత్రు డుద్భవించి, శ్రీరాముని యనుగ్రహమును పొంది యాతనికి నివాసమయ్యెను.

భద్రుడు శ్రీరాముని నివాసమగుటకు కారణము లేక పోలేదు. పూర్వము శ్రీరామచంద్రుడు తండ్రిగారి యాజ్ఞ ననుసరించి పదునాలుగేండ్లరణ్యవాసము చేసెను గదా! ఆ వనవాస సమయమున నొకనాడు శ్రీరాముడు సీతా లక్ష్మణులతో గూడ పోవుచు, మార్గాయాసమున, మార్గమునందున్న యొక విశాల పాషాణముపయి విశ్రమించెను. అప్పుడు మువ్వురికిని మార్గాయాసము తీరి సంతోషము కలిగెను. శ్రీరాముడా పాషాణము నుద్దేశించి 'ఓయీ! నీవు మా మార్గాయాసమును పోగొట్టి సంతుష్టిని గూర్చితివి, పుణ్యమును సంపాదించితివి. ఈ పుణ్య విశేషమున నీవు మేనకా మేరు పర్వతములకు పుత్రుడవై జనించి శైలరూపమును నుండి మా కత్యంత భక్తుడవు కాగలవు' అని పలికెను. ఆ శిల జడస్వరూపమైయున్నను, శ్రీరామచంద్రుని యను

గ్రహమున జ్ఞానము పొంది, మఱికొంత కాలమునకు మేరు పర్వతమునకు పుత్రుడుగా జనించెను. పూర్వ వాసనవలన శ్రీరాముని వరమును తలచుకొనుచు, ఆ దేవుని సర్వదా ధ్యానించుచుండెను. ఇట్లు శ్రీ రా ము ని గూర్చి తపస్సు చేయుచు కాలము గడపసాగెను. ఇట్లు కొన్ని వేల యేండ్లు గడచెను.

మహావిష్ణువు వైకుంఠమున లక్ష్మీసమేతుఁడై సనక సనందనాది భక్తులు సేవించుచుండఁగా, లీలా వినోదంబులఁ దేలుచు, భక్తవత్సలుండగుటవలన నిజభక్తుడగు భద్రుని కృతార్థునిఁజేయఁగోరి శ్రీరామభద్రుని రూపమును ధరించి భువికేతెంచెను. లక్ష్మీదేవి జానకియయి, ఆదిశేషుడు లక్ష్మణుడై యామెని వెంట నుండిరి. అతఁడు భద్రునికడకు వచ్చి వరము లడుగఁగోరెను. భద్రుడా దేవదేవుని మిక్కిలి స్తుతించి, సాష్టాంగ దండప్రణామంబు లాచరించి తనకు వేఱొక కోరిక లేదనియు, సీతా లక్ష్మణ యుతముగా తనపై నివసించుటయే వరమొసంగుట యనియు శ్రీరామునికి మనవి చేసెను. అంత శ్రీరామచంద్రుఁడనుగ్రహించి 'భద్రా! నీవు కోరిన వరమొసగితిని. చంద్ర, సూర్య, నక్షత్రములును, భూమ్యాకాశములును ఉండునంతవఱకును నన్ను నీ మస్తకముపై ధరించి యుందువుగాక! నా భక్తులకు సకల సౌఖ్యములొసంగుచు మిగుల ప్రసిద్ధుఁడవై యుందువు. కల్పాంత సమయమున నీ జడ స్వరూపమును విడిచి, నిర్మల జ్ఞానసంపన్నుఁడవయి పరమపదముంజేరి సుఖింపఁగలవు. నేఁటినుండి

నిన్ను ప్రీతితోఁ జూచినవారును, ధనుర్మాసమున నెల్లనా నుపవాసాదులొనర్చి నీకు ముమ్మాఱులు ప్రదక్షిణము లొనర్చిన వారును, నిర్మల జ్ఞాన సంపన్నులగుచు నా సాన్నిధ్యము చేరి సుఖింతురు. నాకు ప్రియమైన సీతారామనామోత్సవము సలిపినను, యథావిధి నిచట అన్నదానము చేసినను, యజ్ఞము లనేకము చేసినను, జను లాయురారోగ్యసంపన్నులగుచు సౌఖ్యంబుగను నన్ను దర్శించి సుఖింతురు.

ఓయీ! పూర్వము భగీరథుండు స్వర్గమునుండి గంగను భూమికిఁ గొనివచ్చిన తెఱంగున గౌతమ మహర్షి సహ్య మహాచల మధ్యంబునుండి పరమపవిత్రమగు గోదావరీ నది నిటకుఁ దీసికొని రాఁగలఁడు. ఆ నది నీ పాదముననే గౌతమి యను పేరఁ బ్రవహించుచు, తన జలముల మునుఁగు వారి పాపములనుపోఁగొట్టుచుండును. గౌతమియే విరజానది యనియు, నీ శిరఃప్రదేశమే వైకుంఠమనియు భావించి యీ చోట నివసించు జనులు తమ వెనుకటి జన్మముల పాపములు నశించి; పుత్ర పౌత్రాభివృద్ధిగా సమస్త సంపదలతోఁ దులతూఁగి, పరమున వైకుంఠములో నివసింతురు.'

శ్రీరాముఁ డీ రీతిని భద్రునితోఁ బలికి, అతని శిరస్సుననే నివసించెను. నాఁడు మొదలు భద్రగిరి జనులకు సేవ్యమై కలియుగ వైకుంఠమని ప్రసిద్ధికెక్కెను. ఈ లోకములోఁ దమకు మేలు కలుగవలెనని తలఁచిన జనులు శ్రీరామ నవమి దినమున, దేవదేవుఁడై భక్తుల కభయము నొసంగి రక్షించుచుండు శ్రీరాముని దర్శించి, తులసీదళ గంధ పుష్ప

[illegible] దేవుని కీర్తనలు పాడుచు, ఆ రాత్రి జాగరణము [illegible] శ్రీరామ తాదాత్మ్యము నొందుదురు. [illegible] [illegible] [illegible] భోజనములు పెట్టి, [illegible] పుణ్యక్షేత్రము [illegible] చేసిన ఫలము లభించును. [illegible] భద్రాచలము [illegible] [illegible] ప్రశ [illegible]. [illegible] రాత్రులు [illegible] ప్రాప్తిని పొందుదురు.

[illegible] క్షేత్ర మాహా త్మ్యమును [illegible] వచ్చి, గోదావరి తీరమున [illegible] కాలము వసించి, [illegible].

భద్రా [illegible] కోసుల [illegible] గోదావరి [illegible], [illegible] సర్వరాజు [illegible] [illegible] క్రూరు [illegible] [illegible] రాడలేక [illegible] కష్టములం [illegible] ఓయీ! [illegible] భద్రా [illegible]

గౌతమీ తీరమున మహేశ్వరునిగూర్చి తపస్సు చేయుము. నీ కోరిక నెరవేఱి, నీవు తప్పక శత్రువులను జయింపఁగలవు' అని చెప్పి పంపివేసెను.

నాగరాజగు శేషుఁడును భూలోకమునకు వచ్చి గౌతమీ తీరమును జేరి యొక్కెడ శివప్రతిష్ఠ చేసి, యా మహేశ్వరు నుద్దేశించి నియమపూర్వకముగా జపతపంబు లాచరింపసాగెను. మఱియు నొక్క యగ్నిగుండమును గావించి యం దభిచారహోమము చేయసాగెను. అంతట భక్తజన సులభుండగు పరమేశ్వరుఁడు శేషుని తపస్సునకు మెచ్చుకొని ప్రత్యక్షమై అప్రతిహతమును, సమస్త శత్రు సంహారకారియునగు నొక్క శూలము నొసంగి 'నాగరాజా! ఈ శూలమువలన నీ శత్రువులను సంహరించి, తిరిగి నీ రాజ్యమును సుఖముగా నేలుకొను' మని చెప్పెను. శేషుఁడు నా మహాదేవుని పెక్కురీతులఁ గొనియాడి, యా దేవుని యానతిఁ గొని నాగలోకమునకుఁబోయి, త్రిశూలముచే శత్రువులను సంహరించి సుఖముగా స్వీయ రాజ్యమును పాలించుకొనసాగెను. శేషుఁడు భూలోకమునుండి నాగలోకమునకుఁబోయిన బిలము మూలముగా భోగవతీ నదీజలము వచ్చి గౌతమీ నదీ ప్రవాహమునఁ గలిసెను. ఆ స్థలము రసాతల గంగా సంగమముగా ప్రసిద్ధికెక్కెను. అది మొదలు శేషునిచే ప్రతిష్ఠింపబడిన శివక్షేత్రము శేషేశ్వరముగా పేరుపడెను. అతఁ డభిచారహోమము గావించిన గుండము మహాగ్ని జ్వాలలతోఁ గూడి యుండుటవలన నందలి జలము

మిక్కిలి యుష్ణముగా నుండును. అది యూష్మకుండమని ప్రసిద్ధమయ్యెను. రసాతల గంగా సంగమమని దాని నామాంతరము. శేషునివలన నేర్పడుటచే దానికి శేషతీర్థమనియును పేరు కలదు. ఈ తీర్థమున స్నానముచేసి, శక్తి కొలంది దాన జపములు చేసిన యెడల, అట్టివారికి ముక్తి సులభము. అట్లుచేయలేనివారు త్రికరణశుద్ధిగా భద్రాద్రిమహిమను, శేషేశ్వర ప్రభావమును, రసాతల గంగా ప్రకారంబును విని యానందించినను, మనస్సులో తలచినను అభీష్టసిద్ధి కలిగి, అంతమున కైవల్య సుఖమును పొందఁగలరు.

రామదాసు వృత్తాంతము-

భద్రాచల సమీపమునఁగల యొక గ్రామములో తొమ్మల దమ్మక్క యను భక్తురాలొకతె తన పుత్రికతోఁ గూడ నివసించుచుండెను. ఒకనాఁటి రాత్రి స్వప్నములో ఆమెకు శ్రీరాముఁడు కనఁబడి 'ఓ భక్తురాలా! నేను భద్రగిరిపైనున్న శ్రీరాముఁడను. నీవు నన్ను పూజించి, నేనిక్కడనున్న సమాచారమును జనులందరికిని తెలిపి, నాకు నిత్యోత్సవాదులు జరుగుచుండునట్లు చేయుము. కొలంది కాలములో నా భక్తుఁడొకఁడిచ్చటికి అధికారిగా వచ్చి నాకు గుడి గోపురములను గట్టింపఁగలఁడు. అంతవఱకును నీవు నన్ను పూజించుచుండుము. నీకు మోక్షప్రాప్తి కలుగును' అని చెప్పి యంతర్ధానమందెను. దమ్మక్క తెల్లవా

ఆకినపిదపఁ దన స్వప్న వృత్తాంతమును సమస్త గ్రామమునకు, ఊరి
లోనివారికిని తెలిపెను. నాఁటి మధ్యాహ్నము గ్రామస్థు
లతోఁగూడ ఆమె భద్రగిరిపైకెక్కి పరిశీలించఁగా నొకచో
పొడ లతాగుల్మాదులచేఁ గప్పఁబడి యున్న సీతారామ
లక్ష్మణుల విగ్రహములను కనుగొనెను. పిదప వానికి
సంప్రోక్షణాదులను చేయించి పూజలు సల్పించెను. నాఁటి
మొదలుకొని ఆ గ్రామవాసులేకాక చుట్టుప్రక్కల గ్రామ
జనులు తోడురాగా, నైవేద్యము మున్నగు పూజా ద్రవ్య
ములను తీసికొని యామె కొండనెక్కి [illegible] పూజింప
సాగెను. తన శక్తి ననుసరించి యామె చిన్న గుడిమంటపము
కట్టించి, యందు సీతా రామ లక్ష్మణులను ప్రతిష్ఠ చేయించెను.
గ్రామస్థుల సహాయమువలన ఉత్సవాదులు జరుగు
చుండెను. ఇట్లుండఁగా నెలకొండపల్లి నివాసియగు కంచర్ల
గోపన్న (రామదాసు) గారు మిగుల మహాభక్తియుతుఁడు. భద్రా
చల ప్రభావమును విని 'భద్రాద్రికిఁబోయి శ్రీరాముని
సేవించు భాగ్య మెన్నఁడబ్బునో' అని తలంచుచుండఁ [illegible]
నాఁడు స్వప్నమున శ్రీరాముఁడు ప్రత్యక్షమై 'ఓ భక్తాగ్రణీ!
నీకు భద్రాద్రి తాలూకా తహసీలుదారు ఉద్యోగము
లభింపఁగలదు. నీవు వెంటనే గోలుకొండకుఁ బోయి ప్రయత్నము
చేసి చూడుము' అని పలికెను. గోపన్న యుబ్బితబ్బిబ్బై తన
స్వప్న వృత్తాంతమును బంధు మిత్రులకుఁ జెప్పి, నాఁడే

గోలుకొండపురమునకుఁ బోయెను. తానీషాను దర్శింపఁగనే ఆయన భద్రాద్రి తాహసీలుదారు పనికి ఫర్మానా యిచ్చెను. గోపన్న సర్కారు ద్రవ్యమును వ్యయముచేసి శ్రీరామునికి గుడి గోపురములను కట్టించి, తానీషా పెట్టు బాధలను సహించి, శ్రీరాముని యనుగ్రహమున ఋణవిముక్తుఁడై యుగాంతమునఁ బరమపదమును పొందెను.

—:o:—

శ్రీ భద్రాచల
రామదాసు చరిత్రము.

—౧—

శ్లో॥ శ్రీమద్దివ్యమునీన్ద్రచిత్తనిలయం సీతామనోనాయకం
వల్మీకోద్భవవాక్పయోధిశశినం స్మేరాననం చిన్మయమ్.
నిత్యం నీరదనీలకాయ మమలం నిర్వాణసంధాయకం
శాంతం నిత్య మనామయం శివకరం శ్రీరామచన్ద్రం భజే.

ఉ. శ్రీకరలీలఁ బ్రాణుల సృజింపఁ దలంచి విధాత తాస్వయు
చేకొని వానిఁ బ్రోచు నెడ శ్రీవిభుఁడై యిఁక సంహరింప శ్రీ
మాకృతిదాల్చి ముప్పురకు నవ్వలనొక్కఁ డెవ్వఁడై వెలుంగును
శ్లోకుబురాణపుణ్యపురుషున్ పరమాత్ము నతిభక్తిఁగొల్చెదన్

ఉ. శ్రీయన విష్ణుపేరురము చెన్నువహించి యలంకరించి దా
క్షాయణినాఁగ శంభుమెయి సామున నెక్కొని వాణినాఁగ నా
తోయజగర్భు నెమ్మొగము దాఁకొని యొప్పెడు నట్టి శక్తి సు
శ్రీయుఁ జిరాయువున్ సరససిద్ధకవిత్వము మాకొసంగుఁగాక.

క. ఘనవిఘ్నోద్ధతికారణ
మనఘుఁడు పురుషుండు బ్రహ్మ మాద్యుండను సిరిఁ
జనుఁడనుచుఁ బ్రాజ్ఞు లెవ్వనిఁ
గొనియాడుదు రవ్వినాయకుని బూజింతున్.

రాగము_సౌరాష్ట్రము_ఆటతాళము.

జయ జయాహితవైరివర్గప్రచండ
జయజయ గజముఖ జయ వక్రతుండ ॥జయ॥

౧

మూషకవాహన – మునిజనవంద్య
[illegible]షగహిత దళి – తాసురబృంద
శేషఫణిభూషణ – శైలవారిధిచంద్ర
[illegible]పరిజన పుణ్యాకర[illegible] – జయజయస్వామిన్ ॥జయ॥

౨

[illegible]దిసుతాసుత – అనసద్యచరిత
భద్రభక్తభవ – భయహరముదిత
(?)సుగ్రీవదితబుజా – సుస్వక సహిత
[illegible]దాన సరస – జనముదితవినుత జయ॥

3

[illegible] ధీగ – లావణ్యసాగ
[illegible]సుధానిధి – కమ్మారగా[illegible]
[illegible] సదాశివ – సత్కృపచేసుర
శ్రీ[illegible]వేదగీత – సకలాధార జయ॥

౪

శక్రాదిసురగణ – సన్నుతచరణ
[illegible]మణి – దివ్యాభరణ।
సత్కృతసురవిఘ్న – [illegible]హరణ
శ్రీగణనారాయణా – తీర్థంకరణ ॥ జయ ॥

సీ. [illegible]చరణద్వంద్వైక దాస్యంబు పొ
చ్చుసభక్తిం దగు[illegible]చే ననిశమున్ శ్రీరామనామ ప్రకీ

ర్తనముంజిత్తముచేత రామునిగాత్ర స్వభావ్యసమానం ... శ్రీ
హనుమంతున్ సముపాశ్రయించినమదభీష్టాగమ ...


రాగము – సురటి ఆదితాళము

ఆంజనేయుని గొలువరె – శ్రీరా
దాంజనేయునిఁ గొలువరె.

౧

లంకలో నున్న సీతం జూచి
శంక మాన్పినట్టి సంజీవరాయుని.
లంకిణిఁ బరిమార్చి రాక్షసులను
లంకఁ గాల్చినట్టి లాంగూలబలుని ॥ ఆంజ ॥
నిండగు భానుని–మండలమునకు నెగసి
పండని పట్టిన–పరమ సాహసుని.
మొండిరావణుని–మూలబలములను
బిండిచేసినట్టి–భీమపరాక్రమశాలి. ॥ ఆంజ ॥
దిట్ట మైనయక్షకుమారుని
చెట్టులు పట్టి చీల్చిన బలుని।
మట్టుఁ బెట్టిన రావణాసురు
నట్టిట్టు చేసినయంజనాసుతుని. ॥ ఆంజ ॥

౪. మదిఁ బ్రహ్లాదార్జున నా
రదసనకసనందనశుక పరాశరరుక్మాం
గదభీష్మశౌనకాదుల
సదమలులన్ భాగవతుల సతతముఁ దలఁతున్.



భద్రాచల శ్రీరాములవారి ఆలయ గోపురము

శా. కాండవ్రాతముసల్పఁగా నిలుపఁగా ఖండింపఁగా నేర్చి తా
నిండారై యవికారశూరుఁడై సులభుఁడై సింహాసనస్థైర్య దుర్భూ
భాండాగారము సంగతిం జెన్నగు పరబ్రహ్మంబునా నవ్యయున్
చండీశార్చితు దలంపవేల మనసా! సర్వేశుఁ జింతింపవే.

శా. శ్రీరంగేశ సనందనాదినుత హరీ దేవౌఘమందార నీ
ఘోరాంహోఘవిదారణం ముకుంద సృష్టిహరీ గోవింద శ్రీకృష్ణ సం
సారాంభోనిధికర్ణధార కమలాక్షా శౌరి దామోదరా
శ్రీరామా యని యాశ్రితుల్ రమణ నిన్ సేవింతు నిష్ఠాత్మకిన్.

రాగము_నాట_జంపెతాళము.

జయము జానకీనాయక_జయము విభీషణశరణా ।
జయము సరోరుహనయనా_జయము దీనశరణా ॥ జయ॥

౧

జయము శ్రీవత్సాంకితాంగ_జయము భక్తకారుణ్య ।
జయము నిర్మలగుణాఢ్య_జయము జగద్గణ్య ॥ జయ॥

౨

సకలలోకాధారా_సకలలోకాధీశా ।
[illegible] ॥ జయ॥

౩

[illegible] ।
[illegible] ॥ జయ॥

౪

[illegible] శ్రీరామదాసు [illegible]
[illegible] రఘువీర—కమలావిహారా. ॥ జయ॥

౫

సమదరిపుజయశీల—సకలగుణగంభీర
అమలశ్రీరంగసంచార—అఖిలార్తిహారా. హా॥

౬

రూపనిర్జితమార—రుచిరసద్గుణసార
భూపదశరథకుమార—భూభారహారా. హా॥

౭

పాపసంఘవిదార—పఙ్క్తిముఖసంహార।
శ్రీపతీ సుకుమార—సీతావిహారా॥ హా॥

సీ. సంతతార్చితరామ చంద్రపాదాంభోజుఁ
బ్రాచేతసునిఁ గవి ప్రథముఁ దలఁతు
భారతగ్రంథకల్పనదక్షు ఘ జనంబు
సేతు నా సత్యవతీసూను
శైలరాట్తనయాప్రసాదవర్ధితవాగ్వి
లాసుని నలకాళిదాసు నెంతుఁ
పార్వతీవల్లభో పాసను నెమ్మదిఁ
బొడుదు వేములవాడభీముఁ

తే. దనకవిత్వంబు నారాయణు కొరకుఁగ
యవ్యయంబైనకైవల్య మందినట్టి
పుణ్యచరితుని బమ్మెర పోతరాజు
నాత్మ గణుతింతు మత్కావ్య మలరుకొఱకు.

చ. ఘనులు మహానుభావులు జగన్నుతపుణ్యకథాప్రసంగవా
గన్వితులు మీరెయుంగని సవ్రతసంఘము నేను నే ద్యసా?

నను నీకెఱిద్ద జేసి కరుణన్ విన గోరుటగాదె తాముసెం
చి॥ శుకవాక్యములిన్నియుఁ గ జిత్తమెలర్చెడువారికై వడిన్.

వ. ఇట్లిష్టదేవతాభివందనంబును, గీర్వాణాంధ్ర కవిస్తుతి
యును జేసి పరమ భాగవతశిఖామణి యగు శ్రీరామదాసు
చరిత్రంబు నక్కాణింప నుపక్రమించెద.

చ. జనవర వింతె నీదుగుణ
సంపద మానుష వేషధారివై
ఘనయము నాహంతాత్ములుగ
సందడిఁ జేయుదు నిశ్చలుండ వ
ద్యున్నను జరియించెడు నన్నుటను
నొప్పియు నొక్కటనుండు నెల్లనా
ళును స్వవశంబు గానట్టియుఁ న
ఘానసనన్న మునకస్తు చెంతయున్.

రాగము – నాట – ఆదితాళము.

నమోఽస్తుతే రఘునాయకా న మో॥

౧

[illegible]
[illegible] న మో॥

౨

[illegible]
[illegible] పంకజలోచన న మో॥

౩

మందరగిరిధర-మహితవిచార
మానితసార-మణిమయహార ॥ సా. నే. ॥

౪

వారణదుఃఖని-వారణ శుభకర
(?)నారసింహదా-నవసంహార ॥ సా. నే. ॥

శా. శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనోనాయకా
కారుణ్యాభయదానహస్త వరదా కామారి సంసేవితా
దారిద్ర్యాదితమిస్రతాపహరణా సద్భక్తసంరక్షకా
రారా నాయెదుటన్ వసించి కృపతో రక్షింపవే గొబ్బునన్.

రాగము - సౌరాష్ట్రము అటతాళము.

భజనఁ జేసే విధము తెలియండీ-జనులారా మీరు
నిజము గనుఁగొని మోసపోకండీ ॥ భజన ॥

౧

భజన జేసేవిధము తెలిసి
నిజముగా హరిభక్తు లనుకొని
నిజమదము దెగ ద్రేంచు లేక
సుజను లని తిరుగంగ నేలా. ॥ భజన ॥

౨

వారు వీరని మెచ్చఁబోకండీ-జనులారా మీరు
నోరు వచ్చిన వారు గాకండీ
వారు వీరని మెచ్చు టెల్లను
సారమే లేనట్టిహీనత

[illegible]రుష్యాలకేకాక పుణ్యము
[illegible] ఫలం దేమి యున్నది. భజన॥

3

జ్ఞానము లనుకొని యెంగిలిపడకండి—జనులార తత్త్వ
జ్ఞానసుధాం దే మానసు నిలుపండీ
జ్ఞానము లనుకొని యెంగిలిపడి యు
[illegible] పై బెట్టుకొనినను
[illegible] మిట్టిచచ్చియు
[illegible] జన్మింపవలయును. భజన॥

4

[illegible]—జనులార కలియుగ
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] భజన॥

5

[illegible]ండి—జనులార మీరు
[illegible] వదకండి
[illegible]
[illegible]
[illegible]
[illegible]. భజన॥

౬

ధరణి శ్రీనరహరిని గొలువండి—జనులార మీరు
పరమపదవిని బొందగోరండి
ధరను శ్రీఘటికాద్రినరహరి
పరమభక్తవరుల మనుకొని
విరివిగా నరసింహదాసుని
వరకవిత్వము సార మనుకొని. ॥ధర॥

సీ. భూలోకమున నొక్క బుధజనాగ్రణికథఁ
జెప్పెద వినరయ్య చెన్నుమీర
నుర్వి గోల్కొండయాంతర్వర్తియై యొప్పు
భద్రాచలం బని ప్రబలుచున్న
పురమునఁ దహసీలు పొలుపొందఁ జేసిన
ధీరుఁడై గోపన్న ధీసమేతుఁ
డతిభక్తియుక్తుండు సమ్మృతగుణశ్లాఘ్యుండును
ప్రేమతో హరిసేవ నెలయఁ జేసి

తే. పరముఁ జెందెను శ్రీరామ భద్రుకరుణ
నట్టిభక్తునిచరిత నయమ్ముగాను
జెప్పెదను మీరు వినరయ్య చిత్తమిచ్చి
పరమభక్తులు సజ్జనుల్ భక్తిమీఱ.

సంధిచరణములు — తోహరా.

రాగము — నాదనామక్రియ — ఆదితాళము.

శ్రీకరముగ భద్రాచలమందునఁ జెలగెడి [illegible]సను
ప్రాకటముగ రామదాసుఁడరిగెను బరమపదమ్మునను

ఇది వినరయ్య శ్రీహరిదైత్యారి యనరయ్యా జనులు
సదయత శ్రీరామదాసునికథ విని సద్గతి గనరయ్యా సరులు.

సీ. శ్రీకరంబై బుధసేవ్యమై సుజనవి
లోక్యమై కుజనావిలోక్య మగుచు
శివునినైనను గాసి చేసి వాసికి నెక్కు
రాసింగములచే విభాసి యగుచు
[illegible] ల్పాటనంబున ద్రవ్య
కోటి గల్గు కిరాటకూట మగుచు
సర్వసర్వోచిత క్రయవిక్రయాదికముచేఁ జెలువొందు
సౌంద్రసమాజసుభద్ర మగుచుఁ

తే. గలిగిన సహకారవనవాటికాయుతంబు
గలిగిన నారంగ జంబీర పనస వకుళ
[illegible] తాన్వితంబు
[illegible] ధర నొప్పు గోలకొండ నగర మెలమి.

[రగడ.] గోలకొండనగరవర్ణనము.

[illegible] నున్నత మయ్యెడి కోటలు
[illegible] స్వచ్ఛపుఁ బూఁదోఁటలు,
[illegible] ంబుల మయమగు వేదులు
[illegible] నున్నని బలువీథులు,
[illegible] గలిగిన [illegible]
[illegible] ఘర్మముఁ బాపిన రాజులు,
[illegible] సౌధంబులు

నిర్మల మణిమందిరయూథంబులు,
పచ్చలు కూర్చిన బలుతోరణములు
మచ్చిక లెసఁగెడి మదవారణములు
కట్టందములుగఁ గట్టిన తేరులు
నెట్టన సాములు నేర్చినరౌతులు
నవరత్నంబుల నయమగు మేడలు
కవగూడిన పటికపు ప్రాగోడలు
పటుతర గేహ ప్రాంగణంబులు
స్ఫుటతర భేరీస్ఫుటనాదంబులు
వేలుపు జేడెల వెలగొను వేశ్యలు
శ్రీలఁ గుబేరుని జెనకెడి వైశ్యులు
నిమ్ములఁ బొడ నగు నిల హోమంబులు
కమ్మనికృష్ణాగరుధూపంబులు
నిరుపమమాగధ నిజగానంబులు
గరిమ వహించిన ఘనయానంబులు
విమలోదకముల వెలసిన బావులు
సమచతురములగు చల్లనితావులు
మహితబలంబుల మను సామంతులు
బహువిద్యలఁ బేర్వడు ధీమంతులు
నీతులు పతులకు నేర్పెడి మంత్రులు
ద్యూతాదులకును దొడగు తంత్రులు
సంగడిఁ బుష్పము లమ్మెడిబోటులు
సంగతి గల విటజనముల సీటులు

గలిగి ధరిత్రిని ఘనత వహించెను
అలకాపట్టణముల్లు రహించెను.

క. అన్నగర మేలుచుండును
నన్నీ లంపటములను గోలున మదనసురూపుం
డన్నటు పరనరిద్వై యగా
వన్నుండౌ గోర్కో యనుచు జనులు వినుతి యొనర్చన్.

శా. తానీషా యను నామధేయమున నా తానేశలింగాలసనా
హా నవ్మ్యాముసుగాంచనాంగమునుబై పైసిడెం దేర్ప గా
నన పేరడి నారహారములు తేజఃప్రాపణి ...లై
యాసందడింబోనగంగసూరిజనపూస్యంబై నస్త్ర ...

క. ఆలమున మ్లేచ్ఛుండైనఁగ
నెల నాతెసిద్ధినపుణ్యా మెట్టిదో యెఱుఁగన్
జయశీల తాన్త్రాభిషాదుల
కలవియె? శ్రీరాముఁ గాంచె నాతఁడు ప్రీతిన్.

క. ఎన్నఁగఁ దానీషా క
గన్నయు మాదన్న యను ద్విజవరులు
అన్నయుఁ దమ్ముఁడుఁ గను సం
పన్నులు మంత్రులును నీతిశాలులు లరయన్.

వ. వారి మేనల్లుండు.

తో హాం గా.

శ్రీమించిన నేలకొండపల్లెలో శిష్టజనులు ...
... గోపన్న జనించెను గమలాంశసంభవుం...

ఆత్రేయసగోత్ర [illegible] ప్రాగ్భాగ్యు [illegible]
పుత్త్రుఁ డగుచుఁ [illegible]
—[illegible]

కం. భూసురవరుఁడు [illegible]
భాసురకంచర్ల కులజుఁ డ్వ[illegible]
వాసరపతివంశజవర
దాసక్తుఁడు గోపన యన [illegible] కౌస[illegible].

దోహరా.

పుట్టిన పుత్త్రుని [illegible] ఘనముగ [illegible]
దిట్టముగా గోపన్న [illegible] దీవెన [illegible]
ఉపనయనంబును సొప్పుగ [illegible] యుక్త [illegible]
ఉపను గలిగె పుత్త్రుని కని సేర్పిరి యురుతర శాస్త్ర[illegible]
—ఇది [illegible]

తే. శాస్త్రచింతన సేయుచో శాస్త్రవిదులు
బాలరామాయణంబు తాత్పర్య మెప్పఁ
దనకు జెప్పిన రాముని ఘనమహిమ
లెల్లఁ దలపోసె నుల్లము పల్లవిలఁగ.

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుండై యెదిగి [illegible]ప్రాయ[illegible]
లుగా నుంచవా రొకచోటఁ గూడి [illegible]
యణంబు సేయుచు వినువారలకు తాత్పర్యంబు [illegible]
నీబాలుండా రామాయణంబు మూలాగ్రముగా [illegible]
నే నా రాములతో [illegible] మొదటి[illegible]

[illegible] మొగది యుంటినని సుగ్రీవాదివానరులవలె నేనును శ్రీరాములకు [illegible] గాదా! అని తన యభిప్రాయమును కీర్తన చేయుచున్నాఁడు —

రాగము — ఆనందభైరవి ఏకతాళము.

ఆశా[illegible] (శ్రీ)రాములతో — [illegible]! [illegible]ట్టనైతిని
[illegible] — అయ్యో! [illegible]ట్టనైతిని
(శ్రీ)రా[illegible] [illegible] [illegible] [illegible]నైతిని ఆశ॥

౧

[illegible] — దాశరథి [illegible]
[illegible] పరదుః[illegible]
[illegible] [illegible]
[illegible] యభక్తిప్రేమలతో — (శ్రీ)రామరామ
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
యచ్యుతుండు వెడలి రాఁగాను
[illegible] [illegible] ముందును
[illegible]మిత్రుని [illegible] [illegible]నును
[illegible] [illegible] పెండ్లి సేయుంగా
[illegible] [illegible] [illegible]యము నేఁ చేస్తును
[illegible] [illegible] [illegible] చిక్కను
[illegible]! [illegible] [illegible] నేఁ జాటుదును
[illegible] [illegible] [illegible] వచ్చెసందును
మనగతి ముందు [illegible] ముందును

ప్రభు దశరథు నే బ్రతిమాలుదుఁగద
కైకేయిని నేఁ గాదందును గద
రాములకై పో రాజ్య మిత్తుఁగద
ప్రభువై సేవింపఁగఁ బనులు చేతుఁగద

అడవికిఁ బోఁగా నంటి పోదుఁగద
గుహునితోఁ గూడుక కూడి మురియుదుఁగద
నిలిచి దానవుల నెత్తి కొడుదు గద
ఖరయుద్ధంబునఁ గొంగిలింతుఁ గద ॥అయ్యో॥

౨

కనకమృగము దా గాఁ గాంచె నమ్మగాఁ
ఓ నిర్దయులార! అయ్యో! [illegible]
ఆ మృగమును దెచ్చిమ్మనకుంటిఁగద
హరిని నేను బోవలదందునుగద

ఆ మృగము వలె

దశముఖుఁడంతటఁ దపోవేషమున
శశిముఖికిఁ దన శౌర్యము జూపంగ [illegible] ॥అయ్యో॥
ఆ రావణుఁడు సీతమ్మను జెఱఁబట్టంగ
అపుడు నేనుంటే అమ్మ కభయము నిచ్చెదను
ఆ శ్రీపాదములు అట్టె పట్టుక మ్రొక్కుదును
హరి దుఃఖింపఁగ అమ్మజాడ నే దెత్తును
సర్వజ్ఞమూర్తి! చాలు నీ విరహ మందును
విశ్వములో నందఱు వినవట్టె యూరకుండిరి
సురవరు లందఱు ముఖము చూచుచుండిరి ॥అయ్యో॥

౩

అయ్యయ్యో! యిది మోసమందుగద
ఆ బ్రహ్మాదుల శపియింతునుగద
విక్రమవంతులు శౌర్యవంతులును
నేమిచేతు నే నెవ్వరి వేడుదు
ఏమైతే యుండిరి రామబుద్ధు లందరును
ఏల పోయెనో ఆ క్షీరాబ్ధికి
ఏల దశరథుడు యజ్ఞము చేసెను?
ఎందుకు బుట్టిరి యీ లోకమునను?
ఎందుకు వచ్చిరి యీ వనమునకును?
ఇట్టి వరములను నేలా వేడిరి?
ఎక్కడ దాగెను ఇంతటివాలి.

౪

పంపాతీరమునకు జరిగి సుగ్రీవ కబంధుని
ఇంపుగ శబరినిచూలా సిష్టముగా జేసి
సుగ్రీవసుతుడు సోదరుని హింసను గావించి
ఆంజనేయుడంగదముఖ్యాదులు
మంజులవానరసి మహినక వెదకగ
వానలుకూడి గూండి వెదకుదు గద
వైదేహిని, జీవనమును సహాయముగ రమ్ము
సంపాతి పోకుమన్నను, సముద్రము నే
చాకళించి వేగ మనుకుదును
లంక గాలించి పంకజాక్షిని నే సేవింతును

అంగుళీయక మిచ్చి అసురాగ్ర సోదర నాశము సేయఁగను
ఆ వృత్తాంతము హరికి నే నిన్నవించెను
జానకీరాము! జాగేల తేలెనుగ్గుమను ॥ఆ॥

౫

హరికి వార్తను ఆంజనేయుఁడు తెల్ప!
ఆ లక్ష్మణునకు అంగదాదుల జేరి!
ప్రభురాముల నేఁ బ్రార్థించెను గదా!
సేనలఁ గూడుక చెలరేఁగెను గదా!
కపులచే వారధిఁ గట్టించెను గదా!
సముద్రుడా! యిది సమయము నాఁగెనుగదా!
హరిసేనలపను లోచరించెఁగదా ॥ఆ॥

౬

బలిముఖులకుఁ గల బలము జూపెఁగదా
శుభ రాములతో సంగ్రామకమైనఁగదా
లక్ష్మణాగ్రజుఁడు సేనను రాపించి
లక్ష్మణకోటకుఁ గపులు లంకఁ జుట్టంగ
రక్షించు భద్రాద్రిరామదాసుఁడైన
రణములో రావణుని ద్రుంచెను
ఆక్షణమున రఘువరు నప్పుడే పిలచెను
మంగళపతివ్రతను మాంధవ్వ కన్పించు నుండిగెనను ॥ఆ॥

౭

అమ్మను మాఱుగ నగ్నిలోఁ జొచ్చెను
ఆ పుష్పక మెక్కి హరితో సయోధ్యకేఁ జేరెను

వ. ఈ ప్రకారముగా కబీరుదాసుగారు గోపన్నకు రామనామ
మంత్రము బరగించినందున నాడు రామమంత్రమును చెప్పి,
యీ కీర్తన పాడెను.

[illegible] రాగం.

[illegible] సుగామల [illegible] కబీరుదాసు దాసను
[illegible] గోపన్న [illegible] వేదవేద్యుం [illegible].
కబీరుదాసునికటాక్షమును గాంచె రామనామమును
జగముల సేయుచు జలజాక్షుని చరణాశ్రిత నివాసుని
—ఇది వినరయ్యా

వ. గోపన్న కబీరుదాసునన్నుతుని రామమంత్రప్రభావంబు విని
యానందించి యీ విధంబుల నుతించెను.

శ్లో. జయమంత్రం జయమంత్రం మంత్రం జన్మసాఫల్యమంత్రం
జననమరణభేదక్లేశవిచ్ఛేదమంత్రమ్,
సకలనిగమమంత్రం సర్వశాస్త్రైకమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రమ్.

శ్లో. సకలభువనమంత్రం సిద్ధసామ్రాజ్యమంత్రం
[illegible] మంత్రం భవభయహరమంత్రమ్,
మనసిజమదనాశమంత్రం [illegible] మంత్రం
రఘుపతినిజమంత్రం [illegible] రామమంత్రమ్. ౧

శ్లో. ప్రణతభయహరమంత్రం [illegible] మంత్రం
[illegible] మంత్రం బ్రహ్మరుద్రేంద్రమంత్రమ్.
[illegible] మంత్రం.
రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రమ్. ౨

శ్లో. సంసారసాగరభయాపహవిశ్వమంత్రం
నాథాన్ముముక్షుజనసేవిత సిద్ధమంత్రమ్,
సారంగహస్తముఖహస్త నివాసమంత్రం
కైవల్యమంత్ర మనిశం భజ రామమంత్రమ్. ౨

రాగము - ధన్యాసి - ఆదితాళము

తారకమంత్రము కోరిన దొరికెను
ధన్యుఁడనైతిని ఓరన్నా
మీరిన కాలుని దూతలపాలిటి
మృత్యువె యని నమ్మి యున్నా॥ తా॥

౧

మచ్చికతో నిఁకఁ బాతకంబుల
మాయలలోఁ బడఁబోకన్నా
హెచ్చుగ నూటయెనిమిది తిరుపతుల
తెలిమిఁ దిరుగఁ బనిలేదన్నా॥ తా॥

౨

ముచ్చటగా నా పుణ్యనదులలో
మునిఁగెడి పని యేమిటికన్నా
వచ్చెడి పర్వపుదినములలో సుడి
వడి పడుటలు మాను మికన్నా॥ తా॥

౩

ఎన్ని జన్మముల నెంచి చూచినను
ఏకో నారాయణుఁడన్నా

అన్ని రూపులై యున్న పరాత్ముని
నా మహాత్మ్య కథలను విన్న. తా॥

౪

ఎన్నిజన్మములఁ జేసిన పాపము
ఈ జన్మముతో విడుచున్నా
అన్నిటి కిది కడసాగి జన్మమిది
సత్యంగ లేకఁబుట్టుట సున్న. తా॥

౫

సిగ్గులు అంతర్లక్ష్యభావమున
నిత్యానందముతో నున్న
దుర్గుణంబులు విడి మోక్షసద్గతిని
గన్నుల నే జూచుచునున్న. తా॥

౬

స్వర్గము తప్పక భద్రాద్రీశుని
దాసమతితో సమ్ముఖమునున్న
స్వర్గమున దలిసిన రామదాసుని
సాయుజ్యమున కేఁగుచునున్న. తా॥

[illegible]

రామదాసుని నామము దలచుచు
సర్వము మోక్షపు సాధ చేసెన్
కామితదాయి పవర్గము నెల్లను
గడువడిఁ బ్రోచెను నిలిచెన్.

—ఇది వినరయ్యా

రాగము - ధన్యాసి - అటతాళము.

శ్రీరామనామమే జిహ్వాకు-స్థిరమై యున్నది.
శ్రీరాములకరుణ లక్ష్యకరమై యున్నది.

౧

ఘోరమైన పాతకములు-గొట్టినన్నది - నన్ను
జేరకుండ నాపదలను - చెండేసన్నది.

౨

దారి తెలియని యమదూతలను - దండించునన్నది
శ్రీమన్నారాయణ దాసులకుఁ - జెలువై యున్నది.

౩

మాయావాదుల పొందు-మాను మన్నది-యిక
కాయ మస్థిరమని తెల-పోయు మన్నది.

౪

పాయక గురురాయని బోధఁ - బాయుమన్నది
నే యెడఁ జూచినఁ దన్నెడఁ-బాయకున్నది.

౫

కామ క్రోధ లోభములఁ - గడవమన్నది
మోదముతో స్త్రీలపొందు - మోసమన్నది.

౬

వదలని దుర్విషయవాంఛ-వదలు మన్నది-నా
మదిలో హరిభజన సంపత్కర-మై యున్నది.

౭

కోపమని యెడు ప్రకృతిని-కొట్టు మన్నది-యిప్పుడు
ప్రాపు నీవే యనిన దారిఁ - జూసే నన్నది.

౮

సప్తమిరాల నారులదోష–మెన్న కన్నది–ఈ
పాపబంధములఁ బట్టు–పడకు మన్నది. శ్రీ॥

౯

భక్తభావన దెలిసి మమ్ము–బ్రతుకుమన్నది – పరమ
భక్తులతో సేవఁ జేసి – ప్రబలుమన్నది. శ్రీ॥

౧౦

ముక్తిమార్గమున కిది–మూలమన్నది – వి
రక్తి నొసఁగు భద్రాచలరామ–దాసుఁ డన్నది. శ్రీ॥

[illegible]

[illegible] సంకీర్తనాగి [illegible] సంగీంచెన్
[illegible] సద్గతికై తాఁగాంచెన్
[illegible] రంబునను దా – సంఘవృత్తి యోచించెన్
మోదమున శ్రీహరిదాసులఁ గూడుక–మోదమలర వర్తించెన్.
ప్రవృత్తి నంతటికి దానధర్మముల – దారిఁ జూపె గోపన్న
[illegible] శ్రీరాముల పద–మందఁదల చెబుధుకొన్న
[illegible] వ్యయము–పరిచియుఁ దానిశ్చలుఁ డై
[illegible] సిలువంబడెఁ – గమలాపతిదాసుఁ డై.
[illegible] సునుని తేమి గని – కన్నుల నీరిడుచుండెన్
[illegible] మున్న నుగాలబముమునుండెన్.
[illegible] పొందగ– [illegible] పొందెన్
[illegible] కొనమున–కీర్తి కెక్కె ఘనమొదవెన్.
—ఇది వినరయ్యా

రాగము - నాదనామక్రియ - చాపు తాళము.

శ్రీరామనామము మరువాం మరువాం
సిద్ధము యమునికి వెరువాం వెరువాం॥

౧

కేశవ యని మ్రొక్కి గలుతాం గలుతాం
దాశరథిని మది తలుతాం తలుతాం॥ (శ్రీ)॥

౨

నారాయణుని మేము నమ్మాం నమ్మాం
నరనాథులను మేము నమ్మాం నమ్మాం॥ (శ్రీ)॥

౩

మాధవు పదసేవ మానాం మానాం
మఱి యితరులసేవ మానాం మానాం॥ (శ్రీ)॥

౪

గోవిందు నేవేళ గొలుతాం గొలుతాం
దేవుని గుణములు తలుతాం తలుతాం॥ (శ్రీ)॥

౫

విష్ణుకథలు చెవుల విందాం విందాం
వేఱుకథలు వల్ల మందాం మందాం॥ (శ్రీ)॥

౬

మధుసూదనుని వే మహామ ల్మహిమల్
మధురేశుదాసులై మనుజులు మనుజుల్॥ (శ్రీ)॥

౭

త్రివిక్రముని మాయ తెలుతాం తెలుతాం
కువలయాధిపు నమ్మి కొలుతాం కొలుతాం॥ (శ్రీ)॥

౮

వామనుని చూచి వత్తాం వత్తాం
వాని ప్రభావమే మెత్తాం మెత్తాం. (శ్రీ)॥

౯

శ్రీధరుని జేర్చింది చిత్తం చిత్తం
చిన్మయు నుతి చేసి చూతాం చూతాం. (శ్రీ)॥

౧౦

హృషీకేశు మది నుంతా ముంతాం
ఒసరి జన్మాదుల త్రుంతాం త్రుంతాం. (శ్రీ)॥

౧౧

పద్మనాభునిదే భారం భారం
పరమేశ్వరుని యాజ్ఞ మీరాం మీరాం. (శ్రీ)॥

౧౨

దామోదరుని తలుతాం తలుతాం
తామసులకు తొలగి నిలుతాం నిలుతాం. (శ్రీ)॥

౧౩

సంకర్షణుని మాట సత్యం సత్యం
సర్వేశ్వరుని మాట నిత్యం నిత్యం. (శ్రీ)॥

౧౪

వాసుదేవుని సేవ చేసేం చేసేం—ఆ—
వానిరూపే మేము చూసేం చూసేం. (శ్రీ)॥

౧౫

ప్రద్యుమ్నుని మీఁది పద్యాలు పద్యాల్
పరగ నాథుని గొలుచు విద్యలు విద్యల్. (శ్రీ)॥

౨౬

అనిరుద్ధుముందటి ఆటలు ఆటల్
ఫణిశయనుని మీఁది పాటలు పాటల్. (శ్రీ)॥

౧౭

పురుషోత్తముని కోరే పురుషుల్పురుషుల్
అతని గొల్చినవారె సరసులు సరసుల్. (శ్రీ)॥

౧౮

అధోక్షజ యని యందాం మందాం
అతని స్మరించుచు మందాం మందాం. (శ్రీ)॥

౧౯

నారసింహుల దివ్యనామం నామం
చేరి అతనిగొల్వ క్షేమం క్షేమం. (శ్రీ)॥

౨౦

అచ్యుతభక్తుల మనినా మనినాం
అతడే దేవుడని వినినాం వినినాం. (శ్రీ)॥

౨౧

జనార్దనుని సేవ సారం సారం
సతమౌని మాయ సంసారం సారం. (శ్రీ)॥

౨౨

ఉపేంద్రుకథ గాని ఒప్పాం ఒప్పాం
ఉన్నమాటాడితే తప్పాం తప్పాం. (శ్రీ)॥

౨౩

హరి దప్ప ఒకరికి అదరాం అదరాం
వేరె దేవుళ్లకు బెదరాం బెదరాం. (శ్రీ)॥

౨౪

శ్రీకృష్ణ నమ్మిందే సిద్ధం సిద్ధం
చెనటుల గొల్చు టబద్ధ మబద్ధం — శ్రీ॥

౨౫

మట్లపల్లి సిరులు మమ్మేల్మ మ్మేల్
ఆనాసిగొల్చినవారె ముక్తుల్ ముక్తుల్. — శ్రీ॥

౨౬

రామదాసులు మాకు సారం సారం
కామదాసులు మాకు దూరం దూరం. — శ్రీ॥

౨౭

నారాయణుని మేము నమ్మం నమ్మం
నాగుల సింకస్త్రీ మేము నమ్మం నమ్మం. — శ్రీ॥

౨౮

మాధవనామము మరువాం మరువాం
మాయల నెమము బాధకు వెరువాం వెరువాం. — శ్రీ॥

౨౯

జననిజానకి సేవ మానం మానం
మునులచయనజో లంటు మానం మానం. — శ్రీ॥

30

భద్రగిరీశుని కందాం కందాం
మోదమున మన ముందా ముందాం. — శ్రీ॥

తోహరా

హైదరాబాదున మీనమామలు – అక్కన్నమాదన్నగారు
సాదృతి తానీషాకు మంత్రులై – సౌఖ్యముతో నున్నారు.

అని యోజించుచు హైదరాబాదున-కరిగ నన్నికలోనను
అనయము వారలవలనఁ బాదుషా-యధిపుసమ్ముఖముగ నను
చూచి తానిషను సింహాసనమునఁ-జూడ్కుల కింపొదవంగః
దాఁ జేనుచుంగులుచుట్టికక్షమున-దనవినయము దెలియంగః
చూపుమేరలో నుండి వేడుకను - సుభగచరిత్రుం డపుడు
ఏపునడుగు సలాములు చేయుచు - నీ గతి భూసురవరుఁడు.
భయభక్తులతో రత్నాంచితమగు - పాదుషాతక్తును జూచి
రయ మొప్పంగ తివాసీ ముద్దిడి - రైతువలెన తా నిలిచి
తానీషాఁ గనుఁగొని గోపన్నయుఁ - దా జరుగని భాషింప
మానఘనునివలెఁ దోఁ చెనాతఁడతి - మానియనుచును హర్షింప.
గోపన సామర్థ్యము భయవితరణ-గుణములు తానిషా దెలిసి
ఏపని యితనికి నిప్పింతామని-యింపుగ మంత్రులఁ జూచెన్.
బల్లిదుఁడౌ తానిషతోఁ జెప్పిరి - పట్టుగ మంత్రులు బాగ
ఢిల్లీ సంస్థానముతోఁ జేరిన - గొల్ల హద్దులలోఁగ.
భద్రాచలమును తాలూకాకు -పంపుడు తహసీల్ పనిగా
ముద్రనిషానీహుకుములనిచ్చి - ముజరా [illegible] వేగా.
ఇటువలెఁ గల్కి-నమంత్రులమాటల-కెదఁ గోపతి సమ్మతించెన్
అటుభద్రాచలమునకుఁబొమ్మనుచు-సనదిపతియు నలవిచ్చెన్.
అనిన భాగ్యమతి యానందంబున - హరినారాయణయనుచు
వినయంబున సెలవందియు వెడలెను-మని [illegible]చు.
—ఇది వినరయ్యా

క. భద్రాద్రికి నధిపుఁడవై
  భద్రయశుఁడ వగుచుఁ బ్రజలఁ - బాలించుచు నే

ఛిద్రము లేకయు పైకము
భద్రంబుగఁ గూర్చుమనుచుఁ – బతి నియమించెన్.

తో. హా. రా

హాకుమునుగాని గోపన్నయప్పుడు–హుటాహుటిని దారిఁగ
ముకుందనిలయంబగు భద్రాచల–మునుమును గనుఁగొనెఁగా.
—ఇది వినరయ్యా

వ. ఇట్లు భద్రాచలము తాలూకాకుఁ దహసీలుచేయవచ్చుచుఁ గోపన్నగారు భద్రగిరిని దూరంబునందుండి కాంచి గోపురప్రాకారమంటపాదులను ఇటులు వర్ణించుచున్నారు.

రాగము–వరాళి–ఆదితాళము

ఇదిగో భద్రాద్రి – గౌతమి
అదిగో చూడండి॥

౧

ముదముతో సీతాముదిత లక్ష్మణులు
కదసి కొలువఁగా రఘుపతి యుండెడి॥ ఇదిగో॥

౨

చారు స్వర్ణ ప్రాకార గోపుర
ద్వారములను సుందరమై యుండెడి॥ ఇదిగో॥

౩

అనుపమానమై యతిసుందరమై
దనరు చక్రము ధగధగ మెరయుచుండెడి॥ ఇదిగో॥

౪

కలియుగమందున గల వైకుంఠము
నలరుచునున్నది నయముగ మ్రొక్కఁడి॥ ఇదిగో॥

౫

పొన్నుల పొగడల పూఁబొదరిండ్లను
చెన్నుమీఱఁగను శృంగారం బగు॥ ఇదిగో॥

౬

శ్రీకరముగ నిల రామదాసుని
ప్రాకటముగఁ బ్రోచు ప్రభునివాసము॥ ఇదిగో॥

వ. ఈ ప్రకారముగాఁ గోనెల గోపుర ప్రాకారములవైభవం బుఁ జూచుచు భద్రాచలంబు చేరి గౌతమీ నదిం గాంచి సేవకులు దానును స్నానంబుచేసి సీతారాముల దివ్యమంగళవిగ్రహముల సేవించి యానందంబునొంది భద్రగిరి డిగ్గి తానీషాసీమకు వచ్చి రీసి ప్రవేశించి కాఁపులం బిలిపించి యిట్లనియె.

తోడి ॥

సాలాఖరులో సర్కార్ పైకము - చయ్యన దీసుక రండీ
వాలాయము శ్రీరాములఁ గొలుచుచు - వర్ధిల్లిన మేలండీ,
అని కాఁపులఁ దనపుత్రులరీతిని-నధికప్రీతిఁ బ్రోచుచును
కనకాంబరధరు సేవఁ జేయుచు-ఘనుఁ డెన్నఁగ మెలఁగుచును
——ఇది విశదము

క. అవనీశునాజ్ఞఁ గొని య
య్యవనీసురుఁ డతిసునీతి - నా భద్రగిరిన్
భువిపతి మెచ్చఁగ నేలెను
భవహర శ్రీరామపాద - భక్తినిరతుఁడై.

తోహరా

ఎప్పుడు సీతఁడు తహసీల్ పనిలో-నుండఁగ జనులెన్న
నొప్పుగఁ బైకము వసూలు చేసెను-నోర్పుతోడ గోపన్న.
సర్కారు పైకము సాలాఖరులో-సర్వము హుజూరు కంప
పేర్కొని పాదుష ప్రేమగల్గి తాఁ-బెంపలరఁగ వర్తింప.
దానధర్మముల నుపకారంబుల - దైవభక్తి గోపన్న
మానక చేయుచునుండె నప్పుడు-మహిలోపలఁ బ్రజలెన్న.
—ఇది విసరయ్యా.

క. భూమిసురు లెందఱేగిన
ధామంబున నన్నమిడుదు - నెమ్మదిలో శ్రీ
రామార్పణ మని యెన్నుచు
క్షేమం బొసఁగుఁడు గోపసుకవి - దినకరసిభుఁడై.

ఆ. అంత నొక్క నాఁడు - సంతర్పణము సేయ
భూసురులు ప్రేమ - నారగింప
నాతని ప్రియతనుజుఁ - డుండున్న తొట్టెయ
బాగునుండఁ బడిన - వసటుఁ జెంది.

ఆ. అంతనిపత్ని సాధ్వి - యతిరూపసుందరి
యతిసుశీల తనదు - పతిని మదిని
నెనఁ జేయుచుండు - శ్రీరాముఁడని ప్రీతి
సేవయు సేయుగాన - ఈషు కనఁగ.

ఆ. భూసురులు సుడుచు - నందఱ కఁ బత్తిశోడఁ
బలుకు వా దటంచుఁ - దెలివి మీఱి

మరణమైన సుతుని – మఱుఁగున బడవైచి
పిదపఁ దెలిపెఁ దనదు – ప్రియుని కెలమి.

వ. ఇవ్విధంబున దైవగతిం జెందిన కుమారునిం జూచి భగవద్భక్తుండగుటవివేకదృష్టిచే ధైర్యంబవలంబించి భగవద్భక్తులకు రామచంద్ర భూపాలుండు రా జగుటం జేసి రాము రాజ్యంబున నొక్కవిప్రుని పుత్త్రుండు పంచత్వంబునొందిన నా బ్రాహ్మణుం డా పుత్త్రశవంబు నెత్తుకొని రామచంద్ర ప్రభునాస్థానమంటపంబున కెదురుగ వైచి రామభద్రా! పుత్త్రమరణశోకాతురుని మొఱ 'నాలింపు' మని మొఱలిడిన వాని మొఱ నాలించి పుత్త్రవంతునిం జేసెనని పురాణంబుల విందు; నది నిజంబైనచో నా పుత్త్రు నేల బ్రతికింపఁ డని దుఃఖంబు మాని గోపన్న పుత్త్రకళేబరంబును తన భుజంబుపై నిడుకొని యీ చిన్నవానిం బ్రతికింపఁగ మా రినుణుం డుండఁ జింత యేల యని రామకీర్తనంబు చేయుచున్నాఁడు—

శా. మందారస్థలహేమరత్నమయసద్మద్యోతసత్పుష్పకం
బందు న్నైజసభా శుభాసనమునం దాసీనుఁడై మౌనిస
ద్బృందాశాధిపలక్ష్మణాన్వితుఁడునై పృథ్వీసుతాయుక్తుఁడై
కుందేందీవరవర్ణుఁడౌ రఘువరుం గూర్మిన్మదిం గొల్చెదన్.

రాగము - నాదనామక్రియ - ఏకతాళము.

కోదండరామ కోదండరామ
కోదండ మాం పాహి కోదండరామ॥

౧

నీదండ నాకు నీ వెందుఁ బోకు
నా దేల నీకు వలదు పరాకు — కోదం॥

౨

శ్రీరామ మమ్ముఁ జేపట్టుకొమ్ము
ఆనుకో నిమ్ము ఆరోగ్య మిమ్ము — కోదం॥

౩

జయ రఘువీర జగదేకశూర
భయవినివార భక్తమందార — కోదం॥

౪

మణిమయభూష మంజులభాష
రణవిజయఘోష రమణీయవేష — కోదం॥

౫

ఏల రావయ్య యేమంటినయ్య
పాలింపవయ్య ప్రోవఁ గనవయ్య — కోదం॥

౬

తల్లివి నీవ తండ్రివి నీవ
దాతయు నీవ దైవము నీవ — కోదం॥

౭

ఉద్ధృతకోదండ భూపాలులగండ
సాధ్యజనపాల సమరప్రచండ — కోదం॥

౮

సరసిజనేత్ర సౌందర్యగాత్ర
సకలపవిత్ర భవ్యచరిత్ర — కోదం॥

౯

ఏబుద్ధి వీఁడు ఎఱుగని వాఁడు
పాపఁడు వీఁడు బడలియున్నాఁడు — కోదం॥

౧౦

పాపను లేపి బాధల మాన్పి
యాపదఁబాపి యటు ప్రీతిఁ జూపు — కోదం॥

౧౧

నమ్మిన చిన్న(?)వాఁ డెందఱున్న
మమ్ములఁగన్న మాయన్న వన్న — కోదం॥

౧౨

ఎవరు మీతోటి ఎవరు మీపాటి
రారు మీసాటి రాజుల మేటి — కోదం॥

౧౩

దశరథబాల దాసానుకూల
దశముఖకాల ధరణీశపాల — కోదం॥

౧౪

మారుతభీమ మాల్యాభిరామ
కల్యాణనామ కారుణ్యధామ — కోదం॥

౧౫

మంజులభాష మణిమయభూష
కుంజరపోష కువలయవేష — కోదం॥

౬౧

పుట్టింప నీవె పోషింప నీవె
ఫలమియ్య నీవె భాగ్యము నీవె — కోదం॥

౧౭

శరణన్న చోట క్షమసేయుమాట
బిరుదు నీచోట యెఱిఁగిన మాట కోదం॥

౧౮

రావయ్య వీని రక్షింతువుగాని
సేవించువాని స్థితిఁ గందుగాని కోదం॥

౧౯

మునిశిబిరోల మునిజనపాల
తులసీవనమాల తుంబురులోల కోదం॥

౨౦

రావణాభంగ రమణీయాపాంగ
పావనలింగ పాదాబ్జభృంగ కోదం॥

౨౧

సాంద్రహార మన్మథాకార
సారసోద్ధార మౌక్తికహార కోదం॥

౨౨

నాదుమనవయ్య నా దేవయ్య
నాచేత సేయఁదగదు మీరయ్య కోదం॥

౨౩

నిత్యనివాస లక్ష్మీవిలాస
సత్యాసువాస భద్రాద్రివాస కోదం॥

౨౪

శ్రీ విజయరామా శ్రీ తులసీధామా
పావననామా భద్రాద్రిధామా॥ కోదం॥

వ. ఇవ్విధంబున రామచంద్రుం బేర్కొని స్తుతించుచుండి నబ్బాలుండు శ్రీరామ ప్రసాదంబున నిద్రించుచుండ మేల్కొన్న తెలంగునం బునర్జీవితుండై నం జూచి పరమా-నందంబు నొంది రామదాసు శ్రీరామభజనంబు సేయు చున్నాడు,

తోహరా

ఇటు విహరింపుచు నింపున నుండెను-సలభద్రాచలమునను
అటుతర్వాత తార్లక్షిల వరసా - లనుదరె ఖునానాలోనః.
అప్పుడు శ్రీభద్రాచలరాములు - సార్ష్ట మునిసీనిం వన
ముప్పిరిగొని శ్రీపాదపద్మములు-ముదముతోగ ధ్యానిం వన.
—ఇది వినగను

రాగము - రేగుప్తి - రూపకతాళము.

వందే విష్ణుం దేవ ము శేషస్థితి హేతుం
త్వా మధ్యాత్మజ్ఞానిభి రంతర్హృది భావ్యస్,
హేయాహేయ ద్వంద్వవిహీనం పరమేకం
సత్తామాత్రం సర్వహృదిస్థం దృశిరూపమ్. వం॥

౧

ప్రాణాపానౌ నిశ్చయబుద్ధ్యా హృదిరుద్ధ్వా
భిత్వా సర్వం సంశయబంధం విషయౌఘాన్
పశ్యంతీశం యం గతమోహా యతయ స్తం
వందే రామం రత్నకిరీటం రవిభాసమ్. వం॥

౨

మాయాతీతం మాధవ మాద్యం జగదీడ్యం
నిత్యానందం మోహవినాశం మునివంద్యమ్,
యోగిధ్యేయం యోగవిధానం పరిపూర్ణం
వందే రామం రంజితలోకం రమణీయమ్. వందే॥

౩

భావాభావ ప్రత్యయహీనం భవముఖ్యై
ర్యోగాసక్తై రర్చితపాదాంబుజయుగ్మమ్,
నిత్యం శుద్ధం బుద్ధమనంతం ప్రణవాఖ్యం
వందే రామం వీర మశేషాసుర దావమ్. వందే॥

౪

త్వం మే నాథో నాధిత కార్యాఖిలకారీ
మానాతీతో మాధవరూపోఽఖిలధారీ,
భక్త్యా గమ్యో భావితరూపో భవహారీ
యోగాభ్యాసై ర్భావితచేతస్సహభావీ. వందే॥

౫

త్వామాద్యంతం లోకతతీనాం పరమీశం
లోకాతీతం లౌకికమానై రధిగమ్యమ్,
భక్తిశ్రద్ధాభావసమేతై ర్భజనీయం
వందే రామం సుందర మిందీవరనీలమ్. వందే॥

౬

క్రోధాజ్ఞానౌ త్యక్త్వా మతిమానం గతమానం
మానాసక్తో మాధవశక్తో మునిమాద్యమ్,

బృందారణ్యే వందితబృందారక బృందం
వందే రామం భవముఖవంద్యం సుఖకందమ్. వం॥ దే॥

2

నానాశాస్త్రై ర్వేదకదంబైః ప్రతిపాద్యం
నిత్యానందం నిర్విషయజ్ఞాన మనాదిమ్,
మత్సేవార్థం మానుషభావం ప్రతిపన్నం
వందే రామం మరకతవర్ణం మథురేశమ్. వం॥ దే॥

తో॥ హ॥ గ॥

జగదీశుని నిట్లభినుతించి తన జని సాఫల్యము గాంచెఁ
తగునీసన్నిధి జీర్ణోద్ధారణ తాఁ జేసెద నని తలఁచెను.
ఒక్కదినంబునఁదనగృహంబునకు నొసరఁగఁగాఁపులఁ బిలిచి
వెక్కసపడకను వినుఁడు తెల్పెదను వేఁడుగఁ దలఁపక నిలిచి.
ఎన్నిదినంబులు బ్రతికిన మరణము సున్నయగుట లేదు
పన్నగ శ్రీహరిపదములఁ గొలిచినఁ గ్రన్నన సద్గతిగాను.
చేయఁదలచితిని రామునికోవెల జీర్ణోద్ధారణ మేను
పాయక మీరలు ప్రక్కబలముగాఁ బ్రబలుఁడు కార్యములోను.
అన విని కాఁపులు హర్షమునొందుచు హరిభక్తునకిట్లనిరి
మనవివినుచుమీమర్జీచొప్పున మనఁగఁదలతుమేమనిరి.
ఆ మాటలు విని యానందంబున నప్పుడె శిల్పులఁబిలిచెను
కామాటులఁ గొనికడువేగంబునఁ గార్యము ప్రారంభించెన్.
రామరామ తానీషద్రవ్యమిా రాత్రి నిల్వయార్ల సెల
భీమవినుత నీకై వ్యయపఱచిన స్వామి కందునే శిక్ష. 40

దేహ మనిత్యంబని తా నెంచుచు ధీరతఁగా నూహించెన్
సాహసమునఁ దానిష్టపైకమును సరగున దా వ్యయపఱిచెన్.
—ఇది వినరయ్యా

వ. మరణకాలంబున నొకటియుఁ దన వెంటఁ రాదు గాన జీవిత కాలమందే భగవత్కైంకర్యముఁ జేయవలయు నని రామదాసుగారు తలఁచుచున్నారు.

రాగము - నాదనామక్రియ - ఆదితాళము.

పోయ్యేటప్పుడు వెంటరాదు ఒక
పుచ్చిన వక్కైన
నిర్భాగ్యులు దాచుకొనియు నర్థుల
కియ్యలేని లోభుల కయ్యయ్యో. పో॥

౧

ఇచ్చినమాత్రమె యిచ్చును దైవము
హెచ్చడిగిన రాదు
వచ్చేటప్పుడు వెంట నేమియును
దెచ్చుక రాలేదు. పో॥

౨

సచ్చుగ నిది తెలియని పామరులు దు
రీహను తగులుకొని
ముచ్చట నార్జించిన ధనమెచ్చటి
కెత్తుక పోయ్యే రయ్యయ్యో. రా.

౩

తమరక్షణకై మూలమూలలను
ధనములు దాచేరు
తనువులు మలభాండము లస్థిరమని
తెలచి కానలేరు. పా॥

౪

తలచేరు దారలు పశుపుత్రాదులు
తమపని భ్రమ సేసు
తనవారెక్కడ తా నెక్కడనో
తనువు విడిచి యీ జీవుండేగెడిగ. పా॥

౫

ఇరవుగఁ బోలిజన్మంబులఁ బేదల
కియ్యని దోషమునఁ
దిరిసెము లెత్తేడివారిని గాంచియుఁ
దెలియక యున్నారు. పా॥

౬

పరులకు బలిభిక్షంబులు పెట్టని
పరమలోభు లిలను
ధరలో వేంకటవిఠలుని దలఁపక
ధనమదాంధతను దగిలి యీ జీవుఁడు॥ పా॥

వ. ఈ ప్రకారముగాఁ దలంచి గోపన్నగారు ఏమిచేయు
చున్నా రనిన.

రాగము – కళ్యాణి – ఆదితాళము

కైంకర్యముచేసెను రామదాసు
    కైంకర్యము చేసెను
కైంకర్యముచేసెఁ గాకుత్స్థకులునకు
    సంకటహరణా సర్వాత్మ యని మ్రొక్కి॥ కైంక॥

౧

శ్రీకరమగు రాజితమణిశాలలఁ
ప్రాకారంబులఁ బహుమరకతపఙ్క్తుల
[illegible]లతోరమగు మణిమంటపములఁ
[illegible]గమణి కలితాంగణములఁ
చాకచక్యకాంచనకూటంబుల
నాకాశంబును నంటెడు తేరుల
గోపురమొరసెడి గోపురవితతుల
దీపించు వితర్దికల బెడంగులఁ
[illegible]లకు పగడంపుఁగంబములఁ
గలువడంబులను గలకలువడముల
రంగగు ముత్యఁపు రంగవల్లికల
శృంగారములగు చిత్రపాళికల
మాణిక్యతోరణ సమాజంబుల మణి
[illegible]తోరణసమూహంబులఁ గడు
ఘుమఘుమ వలచెడు పూఁజప్పరముల
అగరుధూపముల నాలవట్టముల
[illegible] నిరీక్షించి మేలిమిగాఁగను॥ కైంక॥

౨

ధారాళము లగు ద్వారబంధములఁ
జారురత్న కాంచనశిఖరంబుల
గమగమ మనియెడు గంధవాసనల
ఘుమఘుమ యను బలు కుసుమరసముల
ఘణఘణ ఘణ యను ఘంటల మ్రోతల
ధణధణ యనెడు మృదంగవాద్యముల
మిసమిస మెఱసెడి మేలిమిగోడలఁ
గనకమయంబగు గరుడధ్వజముల
రామరామ యను రామశుకంబుల
వేమఱు పొగడెడు విబుధగణంబుల
బోసఁగ మ్రోయు తంబురలరవంబులఁ
గొసరి యాడు భక్తుల నృత్యంబుల
వైనతేయముఖ వాహనచయములఁ
బూని శంఖ భుం భుం నాదమ్ముల
మెఱసెడిరీతిని మేలిమిగాఁగను॥ ॥క్షే॥

3

వెల్లగొడుగులను వింజామరముల
మల్లెల మొల్లల మంచివాసనలఁ
భిల్లనగ్రోవి గభీరస్వరముల
ఝల్లరి ఢక్కా జయనాదంబులఁ
బల్లవపాణుల పాటల నాటల
సల్లలితోత్పలచయ పరిమళముల

వనమాలాసంపత్సౌరభముల
ఘనతులసీవన గణగంధంబుల
రామభజనసంరావోత్కారముల
రామతీర్థసారసములతావుల
రామస్మరణారవమధురంబుల
రామభద్రవిగ్రహాదర్శనముల
హనుమద్ధ్వజవాహనముల ఘనముల
ననుపమశృంగారానందంబుల
రమణాభద్రగిరి రామాలయ మ
త్యమరానందంబై ధరలోపల
మా॥ సడిరీతిని మేలిమిగాంగను॥ కైంక॥

తోహరా.

గర్భగృహప్రాకారమంటపాల్ గట్టించెను గడుబాగ
నిర్భయుండై గోల్కొండనగరహాల్ నెమ్మి సెలవటు కాంగ.
వ్యయముచేసి కోనెలలోంగాంగల వైభవమంతయునించెక్
భయమునేక తానార్స్క శ్రీజానని బాగుగనానందించెక్.

—ఇది వినరయ్యా

వ. గోపన్న భద్రాచలమందు గోపురప్రాకారమంటపాది కైంకర్యములు చేసి శ్రీరామచంద్రస్వామిని సేవించి యానందించి నర్తించు విధం బెట్లనిన.

రాగము - మోహన - చాపుతాళము.

సందీ రఘురామ శుభనామ
శుభనామ తులసీదళ దామాభిరామ శ్రీరామ॥

౧

కనకమణిమయహారా సుకుమార
సుకుమారపఙ్క్తిరథమహితకుమార
సువిహార అరిశూర భూధరధీర కల్మషదూర
పాలితవారణదారుణకారణమదహరణ
రఘువీర రఘువీర నీరదాభవిమలశరీర నిర్వికార వందే॥

౨

వందితానిమేష సత్యభాష
సీతాననపంకజపూష బుధతోష
దళితదోష సజ్జనపోష మానుషవేష
సంగరభీషణ భీషణదూషణ శోషణనిజతోష
రత్నభూష-రత్నభూషనురాంభోజ
పుంజప్రత్యూష సుమనస వందే॥

౩

కుంతలజితనీల భక్తపాల భక్తపాల
సురద్వేషిపటలసిఫాల (?) వరశీల
కనకచేల కాంతిజాల మానుషలీల
దానవపాలక తావకసేవక
సురపాల భూపాల (?) కౌస్తుభజస
మాలవిశాల సుకపోల. వందే॥

౪

ధరణిజాసత్కళత్ర సుచరిత్ర
మునిస్తోత్ర హృదయాబ్జమిత్ర

సత్పవిత్ర త్రిశిరోజైత్ర నీరజనేత్ర
వారిదగాత్ర విపులశాత్రవ భైరవకైరవ
పదమిత్ర అజపవిత్ర అజపవిత్ర
విభీషణపరభృతజైత్ర అరత్ర వందే॥

౫

భూసురకల్పవృక్ష సత్కటాక్ష
సత్కటాక్షవిరాధ మదేభ హర్యక్ష
మృదువక్ష పంకరుహాక్ష నిజరూపాక్ష
శత్రువిపక్ష సువర్ణేక్షణ శిక్షణ శిక్షణ
దక్షణరామదాస భద్రాద్రీశ
అహో రామదాస భద్రాద్రీశ వందే రఘు॥

రాగము - వరాళి - రూపక తాళము.

ఎంతో మహానుభావుండవు నీవు
ఎంతో చక్కనివాఁడవు
వింతలు నీవు చేసినావి లోకమందు
సంతత భద్రాద్రిస్వామి రామచంద్ర ఎం॥

౧

ఱాతి నెల్లు [illegible] జేసినావు
మాలి నెల్లు వనసఖుంగా జేసినావు
వెలయ సూర్యసుగ్రీవుంగ జేసినావు
అల సర్వాసురలఁ గోఁతులఁ జేసినావు ఎం॥

౨

కారణ శ్రీ సీతగఁ జేసినావు
కరిమ శేషుని లక్ష్మణునిఁ జేసినావు
ఆరెంటిని భరతశత్రుఘ్నులఁ జేసినావు
నారాయణ నీవు నరుఁడవైనావు ఎం॥

౩

జాతికిఁ బ్రాణము లిప్పించినావు
నాతియెంగిలి కానందించినావు
కోఁతిమూఁకల నెల్లఁ గొలిపించినావు
నీటిపై కొండల నిల్పించినావు ఎం॥

౪

లంకపై దండెత్తి లగ్గెక్కినావు
రావణకుంభకర్ణులఁ ద్రుంచినావు
పంకజాక్షి సీతమ్మఁ బాలించినావు
లంకేశు దివ్యపుష్పక మెక్కినావు ఎం॥

౫

పరఁగ నయోధ్యకుఁ బఱతెంచినావు
పట్టాభిషిక్తుఁడై పాలించినావు
వరభద్రగిరియందు వసియించినావు
ధరలో రామదాసు నేలినావు. ఎం॥

తోహరా

కొందరు పురజనులప్పుడు కోవెల-క్రొత్తనా యెనని చూడ
నందరు సంతసమందిరి గోపన – నతిధార్మికుఁ డని యాడ.

హితులాప్తులు తినకై నవారలును - నెంతో యోజన సేయు
మతిలో సర్కారై కమును నను - మాత్ర మెంచ లేడాయె.
సర్కారు పైకము సెలవు సేయు టిది - సరిగాదని యెవరనినన్
అక్కున నుండగు రఘుపతి నాకొక - యాపద రానీడనియెన్.
—ఇది వినరయ్యా

వ. గోపన్నగారితో హరిభక్తులు సర్కారు పైకము వ్యయము చేయుటచే నాపత్తు సంభవించు ననగా శ్రీరామదాసుగారు శ్రీరామచంద్రుల నమ్మినవారల కాపద గలుగదని చెప్పుచున్నారు.

ఉ. వారిధిని దాటకుండుసుమి వారిగ పుంగాచి యహల్యం బ్రోచి సీ
తాలలనన్ వరించి రణదర్పిత రావణ కుంభకర్ణము
ఖ్యాలి వధించి రాజ్యమునయుంబుగ నేలిన రామచంద్రభూ
పాలుడు రంగ శాయి మనపాల గలండు విచార మేటికిన్.

రాగము - నాదనామక్రియ - చాపుతాళము.

పల్లవి. వేమి మనసా రాముం డొక్కడుండు పలికెదా

౧

ప్రక్కతోడుగా - భగవంతుడు మును
చక్రధారియై - చాచుచునుండగ. పక్క॥

౨

ద్రముచ్చు సోమకుని - మును చంపిన యా
మత్స్యమూర్తి మన - పక్షమునుండగ పక్క॥

౩

సురలకొఱకు మం - దరగిరి మోచిన
కూర్మావతారుని - కూరిమి యుండఁగ తారక ||

౪

దురాత్ముఁ గనకనే - త్రుని ద్రుంచిన యా
వరాహమూర్తి మన-వాఁడై యుండఁగ తారక ||

౫

హిరణ్యకశిపుని - నిరుచెక్కలుగాఁ
బఱిచిన నరహరి - ప్రక్కనె యుండఁగ తారక ||

౬

భూమి స్వర్గమును - పొందుగఁ గొలిచిన
వామనుండు మన-వాఁడై యుండఁగ తారక ||

౭

ధరలో క్షత్రియు-లను దండించిన
పరశురాముఁడు మన-పాలిట నుండఁగ తారక ||

౮

దశగ్రీవు మును-దండించిన యా
దశరథరాముని - దయ మనకుండఁగ తారక ||

౯

ఇలలో యదుకుల-మం దుదయించిన
బలరాముఁడు మన-బలిమై యుండఁగ తారక ||

౧౦

దుష్టకంసుని - ద్రుంచినట్టి శ్రీ
కృష్ణుఁడు మనపైఁ-గృపతో నుండఁగ తారక ||

౧౧

కలియుగాంతమున-గలిగెడు దైవము
కల్కి-మూర్తి మము-గాచియు నుండఁగ తక్కు॥

౧౨

నారాయణ దాసుల గాచెడి శ్రీ
నారాయణు నెఱ-నమ్మి యున్నను గా. తక్కు॥

తో॥ హా ౧.

బ్రహ్మోత్సవములు బ్రహ్మార్పణమని భాగవతుఁడు చేయించన్
బ్రహ్మాజనక పదమందును నీగోపన్న యనుచుఁ బ్రజలెంచన్.
ఈగతి భద్రాచలమున గోపన యోగభోగముల నుండన్
త్యాగభోగముల సిరులఁ జెలఁగు మాదన్నగారు గోల్కొండన్.
అలగోల్కొండ సభా పాదుషాలెక్కలు తనిఖీలను సేయన్
చిలుకా [illegible] భద్రాచలమున నిలిచినదాయెన్
కలఁ జెంది మాదన్నగారు అక్కన్నగారి కిది వినిచెన్
అలగోపన్నకు నిది దెల్పను నొకదూతన్ని వేగ మంపనిచెన్
—ఇది వినరయ్యా

వ. ఈ ప్రకారంబున అక్కన్నగారివద్దనుండి వచ్చిన పరమాప్తుఁడు గోపన్నగారితో గోల్కొండ సంస్థతోఁ జేరిన తాలూకాల లెక్కలు తనిఖీ సేయఁగాను తాలూకా కిస్తీ బాకీల పైకము నిల్వ యేర్పడినది. అది తానీషాకుఁ దెలియఁ జేయక ముందుగా మీకుఁ దెలియఁ జేయుమని అక్కన్నగారు చెప్పిరి వినుఁడని యిట్లనియె.

క. 'అన్నా! ద్రవ్యముఁ బంపక
యున్నావిక నృపతితోడ-నూర్జితముగ నే
విన్నపముఁ జేతునని య
క్కన్నయుఁ దెల్పుమనె నన గ-నతఁడిట్లనియెన్,

క. శ్రీరాముల కైంకర్యము
నారూఢిగఁ జేసి భద్రనగమందున మీ
కారుణ్య కటాక్షమునన్
ధీరుఁడనై యున్నవాఁడ - ధీరతతోడన్.

క. రాముల కటాక్షవీక్షణ
మామోదముగాఁగ నున్న-నఱలేకయ మీ
భూమీశుపన్ను పైకం
బేమాత్రము కొఱఁతలేక-యికఁ జెల్లఁబడున్.

క. భూమీశుని కృప గల్గిన
భూమీశునికృపయుఁ గల్గు-భూతలమందున్
భూమీశుని కృప లేమిని
భూమీశుని కృపయు లేదు-భూతలమందున్.'

క. అని యిటులు చెప్ప వారలు
విని యాశ్చర్యంబునొంది-వెసఁ జని యచటన్
గని యా మంత్రులతోడను
వినినతెఱఁగుఁ జెప్పిరంత - విశదముగాఁగన్.

క. శ్రీరామ రామ యని వే
సారక శ్రీరామనామ-సారము గ్రోలున్

రారా రామా యని వే
వారలును బిల్చుచును నట్టి-మైఁ దామఱచున్,

వ. ఇవ్విధంబునఁ బల్కిన గోపన్న వాక్యంబులను నడతయును చెప్పఁగా విని వారు దీనాననులై యుండి; రంత నిచ్చట గోపన్న గారితోఁ దమవారు అనేకవిధంబులుగా మందలించి సర్కారు సైకము వ్యయమైనందున రాజాజ్ఞకు లోఁబడని క్రమంబెట్లో విచారించుకొమ్మని చెప్పిన విని రామదాసు వారి కిట్లనియె.

దోహరా.

అసి తసవారిలు చెప్పినపలుకుల-నాలకించి యెంచకను మనసమునరాముని మరవక యుండెను-మానఘనులు పొగడగను
—ఇది వినరయ్యా.

ఉ. నమ్మితి రామచంద్ర-మదినమ్మితి రాజకులేంద్ర మేలుగా నమ్మితిఁ గీర్తిసాంద్ర కడు-నమ్మితి దాసచకోరచంద్ర నా నమ్మిక నేమిచేసెదవు;-నమ్మఁగ నర్హులు గానివారలన్ నమ్మనసామీ! దయాబ్ధివని-నమ్మితి నిన్మది జానకీపతీ!

రాగము - నాదనామక్రియ - ఆదితాళము

పాలిగుగ నను దయఁజూచెదవో-యినవంశోత్తమ రామా నాతరమా భవసాగర మీఁదను-నళినదళేక్షణరామా! ప॥

౧

శ్రీరఘునందన సీతారమణా-శ్రితజనపోషక రామా కారుణ్యాలయ భక్తవరద నిను-గన్నది కానుపురామా.

౨

మురిపెముతో నా స్వామివి నీవని-ముందుగఁ దెల్పితి రామా
మరువకయిఁకనభిమానముంచుమీ-మఱుఁగుఁజొచ్చితిని రామా

౩

క్రూరకర్మములు నేరక చేసితి-నేరములెంచకు రామా
దారిద్ర్యము పరిహారముసేవవె-దైవశిఖామణి రామా.

౪

గురుఁడవు నామది దైవము నీవను-గురుశాస్త్రంబులు రామా
గురువుదైవమని యెఱుఁగకతిరిగెడు-క్రూరుఁడనైతిని రామా

౫

తాండవమున నఖిలాండకోటి-బ్రహ్మాండనాయక రామా
బంధనమున నీ నామముదలఁచిన-బ్రహ్మానందము రామా.

౬

వాసవకమలభవామరవందిత - వారిధిబంధన రామా
భాసురవరసద్గుణములు గల్గిన-భద్రాద్రీశ్వర రామా. ఏ॥

౭

వాసవనుత రామదాసపోషకా - వందనమయోధ్య రామా
దాసార్చిత మాకభయముసంగవె-దాశరథీ రఘురామా॥ ఏ॥

తోహారా.

తప్పక పాచ్చాకొలువున నాయా-తానీషా కాల్ సహజముగ
నొప్పుగఁ బైకమువచ్చెనే యనుచు-నుద్యోగస్థుల సహముగ.
అన్ని తాలూకాల్ పైకమువచ్చెను-అనియిచ్చిరి తమ లెక్క
తిన్నగఁ జెప్పిరి షాజరత్ భద్రాద్రియు నొక్కటిదక్క..

ఏల రాదు భద్రాచలపైకం బేమి కారణం బనిన
చాలఁగ వ్యయపఱచెను గోపన్నయు సర్కారైవకములోన.
—ఇది వినరయ్యా

౮. గోపన్నగారు సర్కారైవకమును వ్యయము చేసి భద్రాచల సీతారామస్వాములవారి కైంకర్యములు చేసినారని యుద్యోగస్థులు చెప్పుచున్నారు.

రాగము—నాదనామక్రియ—ఆదితాళము.

వినవయ్య తానీషగారు—మా
మనవి చేకొనవయ్య మహారాజ మీరూ విన॥

౧

దినదినమును వారియింట విప్ర
సమూల సంతర్పణ విందు లటంట
చేసేది సర్కారుదంట బుజువు
చేస్తేము హాజార్ల—బంపు మావెంట

౨

దండికాఁపులు బలసి రండు—చేరి
చేసేటితంటాల నేమనుకొందు
ఆగుఁ లంకల పైకమందు—
నిలిచె సర్కారుకు రా దికముందూ. విన॥

3

జాగ్రత్తసములు పాడాయె—దే
వాలయములు బహుచక్కగా నాయె

లెక్కలు సరిలేదాయె-హూ
జూరూకు దూకలు రాకానెపోయె నిస॥

౪

తక్త్రాధికారులు మీరు-తహా
సీలుచేసేకీ మా గోసన్నగారు
చాలా తెంటాల్ చేసినారు-తా
నిష పైకనుంత కొల్లగొట్టారు. నిస॥

౫

రామచంద్రుల నమ్మినారు-శ్రీ
భద్రాద్రిపురియందు భాగ్యయున్నారు
జాగుసేయక యింక పిలాసు-వారిని
రప్పింప దెలియు నన్నీకారు భార్యా. నిస॥

తోహరా.

ఇట్లని చెప్పిన, పాచ్ఛా కన్నుల - నెఱ్ఱచేసి కోపించెనసీ
ఎట్లుఖర్చుచేసెను గోపన్నకు ఎంతకుదర్తని యెంచేకా.
హర్కారులు మీరా రా గోపన్నను నఱలేకందఱుంబూడ
సర్కార్ పైకము లెక్కతో తెండి సకలఖాయిదాతోడ.
—ఇది విసరయ్యా

క. గోపన్నను దోత్రెమ్మని
భూపతి నియమించె భూరిభుజమ్మేచ్ఛుల ను
ద్దీపిత యమభటసములన్
చాపయుతులఁ గ్రూరమతులఁ బటుతర ఖలులన్.

తో. హా. గా.

హుకుంచేకొని యిరువురు హర్కార్లు త్వరితంబుగా వచ్చి
గ్రక్కున నా గోపన్న కారుబార్ కచేరితో పలఁజొచ్చి.
క్యాజీ గోపన్న సలాం తుం దేఖో తానీషాబల్ హుకుం
ఆవుజీ ఉఠావ్జీ చెల్జీ యని హా రాడిరి నిష్ఠురవాక్యాల్
—ఇది వినరయ్యా

వ. హర్కారులు రామదాసుగారికిఁ దానీషాహుకుమును జూపి రమ్మని చెప్పుచున్నారు.

రాగము - అసావేరి - రూపకతాళము.

ఆవు మ్యా హమారాపాచ్ఛాక్యాస్ చెల్ మ్యా
గోల్కొండ [illegible] చెల్ మ్యా ఆగే లేవు మ్యా
[illegible] యోశించేవు మ్యా
అరే వృథా వృథా వృథా చెల్. ఆవు॥

౧

[illegible] దిండు ఔక్యానేఁడు
దిగో సవాబు హుకుమిది చూడు
జవాబు [illegible] సరిగా నేఁడు
[illegible] మానసము [illegible]. ఆవు॥

౨

[illegible] లోనా
అనేకతహశీల్ దార్లున్నారు
వారలపై బాకీలు సున్నా
యేమా నీపై బాకీ శానా. ఆవు॥

3

నిమిషమైనా నిలువనీయం
నిలువలన్ని ఝూడా పైకం
చేకొనుము వేగమె యిపుడు
జేర్బందు చేకొందుము చూడు. అను॥

౪

అరలేకా నీవే యీ సీమా
కధికారైన వెరువాము మీ
దొరభద్రాద్రి శ్రీరామ
దాసుఁడవని తాళితిమి సుమ్మా. అను॥

తోహరా.

ఈ విధనాడిన హర్కారులతో నెంతో సాంత్వపుసాంబఁగను
భావముఁదెల్పుఁడి సాధులార గోఫర్నానా సంక్లోను.
అనియడిగిన హర్కారులు చెప్పిరి యన్ని ఖజానాల్ వచ్చెన
విని సీతాలూక్ బాకీ లేబహు(?) నిండయనుచుఁ గోపించెను.
ఇట్లని చెప్పిన గోపనమనమున నెలమిమీఱ రాజించెన
ఎట్లుచేసినను రఘుపతియుండఁగ నెందుకుభయమని యెంచెన.
—ఇది వినరయ్యా

వ. ఈ ప్రకారంబున భద్రాద్రినుండి గోపన్నగారిని ఖండితమైన విచ్చుకత్తిపహారాలతోఁ దెచ్చునప్పుడు భద్రాద్రినిలయనింగూర్చి యేమని మనవిచేయుచున్నారనిన.

చ. కటకట! రామచంద్ర! నను గావఁగ దే యిటు వేగ రాగదే
కుటిలమనస్కులై రిపులు క్రూరభయంకర తర్జనంబులన్
బటుతర రోషభీషణత బాధలఁ బెట్టఁగఁ దాళఁజాల నీ
పటువిశిఖంబులం దునిమి పాఱఁగఁ దోలవె జానకీపతీ!

రాగము_పూరికల్యాణి_ఆదితాళము.

నీ సంకల్పం బెటువంటిదొ కన
నెంతవాఁడ రామా!
నాసి దొలఁగి నీ దాసజనులు భువి
గాసిపడిన యీ ఘనత యెవ్వరిదో? నీసం॥

౧

ప్రోచిన మతికి విడఁజూచిన నీ కృప
గాచియుండుఁ గానీ
త్రోఁచితోఁచకను దొడరి కరంబులు
చాఁచి పరులనే యాచన సేయను. నీసం॥

౨

పటుతరముగ నీ మటుమాయలకును
నెటువలె నోరుతును?
చటులతరంబుగఁ జెలఁగు భవాంబుధి
నెటు దాఁటుదు నే నెవరిని దూఱుదు? నీసం॥

3

భావజపురినుత పరమపురుష నీ
భావము దెలియదుగా

దేవదేవ నీ సేవకజనులకు
సేవకుఁడను ననుఁగావుమ ప్రమొక్కెద. ॥సీసం॥

౪

దరిఁజేర్చెద వని ధైర్యముచే నీ
దరిఁ జేరితిఁ గాసీ
అరసి ప్రోవక యె యూరడిఁబెట్టుట
నెఱుఁగనైతి నా దొరవనుకొంటిని. ॥సీసం॥

శరణాగతరక్షణ భవసాగర
తరణా రిపుహరణా
కరుణఁజూడు భద్రాద్రినివాసా!
అరమర సేయకు హరి నిను నమ్మితి, ॥సీసం॥

వ. గోపన్నగారు దేహమనిత్యంబని తానీమహాఖకమునుజూచి ధైర్యం బవలంబించి శ్రీరాముల స్తుతించుచున్నారు.

శా. శ్రీరంజిల్లెడు మోముతో మురువుగాజేరాడు మేల్ సేలుతో
గారుణ్యామృతధారతో ఘనలసద్దివ్యే యహారాళితో
సారౌన్నత్యవిభూషణప్రతతితో శాంతస్వరూపంబుతో
రారా నాకభయప్రదానమిడరా రామా మహీజాధిపా.

శా. పోకన్నానదు దేహ మేవిధమునన్ బోషించి దక్షించినన్
రాకన్నానవు హానివృద్ధులు మహారణ్యంబులోడాఁగినన్
గాకన్నానవుపూర్వజన్మకృతముల్ కాఁగల్గు నర్థంబులున్
లేకన్నానవ దెంత జాలిఁబడినన్ లేముల్ సిరుల్ రాఘవా.

వ. ఇట్లు చింతించు సమయంబున.

తోహరా.

ఖైదుచేసికొని గోపననప్పుడు కారుబార్లు వెడలించి
హైదరబాదుకుఁ దోడుకపోయిరి యటు షారాలో నుంచి.
ఈవిధముగ గోపన్నను హార్కార్లేపునఁ గొనిపోవఁగను
భానజుఁగన్న భద్రాచలరాముల భానమందునిడుకొనెను.
—ఇది వినరయ్యా

ఉ. నమ్మిన నిన్ను నమ్మనలె నానది యట్లపయోధి తమ్మునిన్
నమ్మిన రాజుఁజేసితి వనాథులపాలిటి దైవరాయ నే
నమ్మ మహాత్వరినిఁ మిగుల నమ్మితి నిర్మలకర్మచిత్తవా
క్యమ్ముల నిన్ను నమ్మితి నఖండ కృపానిధి జానకీపతీ.

రాగము - తోడి - అటతాళము

రామ ♦ దైవశిఖామణీ సుర
రాజ మనోజ్జ్వల భూమణీ
తామరసాక్ష సుధీమణీ భవ్య
తారక భక్తచింతామణీ. రా

౧

నాఁడే మిము వేఁడుకొంటిఁగా శర
ణాగత బిరుదని వింటిగా
వేడుకై మిము పొడఁగంటిగా నన్ను
దిగవిడనాడవద్దంటిఁగా. రామా

౨

చింతసేయఁగ నేమి లేదుగా ముందుఁ
చేసిన గతి దప్పఁబోదుగా

ఇంతకు మిక్కిలి రాదుగా నే
నితరులఁ గొలిచేది లేదుగా. రామా॥

3

తమ్ముఁడు నీవొక్కజంటను రామ
దాసుని రక్షించుకుంటను
సమ్మతి నుండు మా యింటను భద్రా
చలవాస నీబంటు బంటను. రామా॥

రాగము - యమునా. చాపుతాళము.

దీపదయాళో - దీనదయాళో
దీనదయాపర-దేవ దయాళో. దీన॥

౧

కనకాంబర ఘనశ్యామ దయాళో
సనకాది ముని యోగివినుత దయాళో. దీన॥

౨

శరధిబంధన రామచంద్ర దయాళో
వరదామర బృందానంద దయాళో దీన॥

3

నారదముని దేవనాథ దయాళో
స్వారసాక్ష రఘునాథ దయాళో దీన॥

౪

దశరథసుత లోకాధార దయాళో
పశుపతి(శ్రీ)చాపభంగ దయాళో దీన॥

౫

ఆగమకల్పిత అమిత దయాళో
భోగిశయన పరమపురుష దయాళో. దీన॥

౬

వర భద్రాద్రినివాస దయాళో
పాలిత శ్రీరామదాస దయాళో. దీన॥

అంటివని భక్తిచేతను భయంబొకయించుకలేక నమ్మినే నుంటిని బంగారుబంటుగ దునొప్పక కిక్కిలి తాళనంటివి నీ కంటికి మేటిగాని పనులు గాచుట నీకిది ధర్మమంటివి నా కంటికి జెప్పరాని పని గావు నిటుంటివిని జానకీపతీ!

రాగము - యమునాకల్యాణి - ఆదితాళము.

గరుడగమన రారా నను నీ
కరుణ నేలుకోరా
పరమపురుష యే వేల్పులెరుగ నీ
మరుగుజొచ్చితిని అరమరసేయకు. గరుడ॥

౧

పిలచినగాని పలుకవు [illegible] భయము
తలచినగాని [illegible]
కలిమి బలిమి నా[illegible] నీవని
పలవరించితిని పలుక[illegible] గన్నయ. గరుడ॥

౨

పాలకడలిశయనా [illegible]
బాల జలజనయనా

పాల ముంచు నను నీళ్ళముంచు సి
పాలఁబడితి నీకె జాలముసేయక. ॥గనుక॥

3

ఏల రావు స్వామీ నను నిపు
డేలుకోవ దేవా
యేలువాఁడ వని చాల నమ్మితి నీ
కేల రావు కరుణాలవాల హరి. ॥గనుక॥

౪

ఇంత పంత మేలా భద్రగి
రీశ వర కృపాలా
చింతలణఁచి శ్రీరామదాసుని
అంతరంగపతివై రక్షింపుము. ॥గనుక॥

తోహరా.

రామరామ సన్నుతుసేయుట నా ప్రాణ ఫలము [illegible]గా!
కోమలదేహా! కుజనులచే నను గొట్టించగ మానగలేవా.

—ఇది [illegible]

ఉ. ఏమిర రామచంద్ర! [illegible]
బామరుఁడోటనే మిగుల [illegible]
యేమి యొనర్చిన న్నాతని [illegible]
నీమదిఁ జిత్త గింపు [illegible].

వ. ఓ భద్రాద్రీశ్వరా! నేను బూర్వజన్మంబున [illegible]
శేషమో లేక మీ కరుణకు పాత్రుండను గానో [illegible]
యీ దుర్మతులచేఁ గొట్టించుటకు మనస్సు కలిగెనా.

యొప్పులకుప్ప వటుంటివి [illegible]
యప్పుడు నే వనుకొంటి
అప్పటప్పటికిఁ దప్పక నీవే
తెప్పలఁ బెట్టక తీర్చిదిద్దుకొను ఇతర॥

3

నామీఁదను దయరాదా రామ
నా మనవిని వినరాదా
[illegible] నా [illegible] దా నను
[illegible] యనరాదా
ప్రేమమీర [illegible] భద్రాచలపురి
[illegible] రామదాసుని నేలుము ఇతరము॥

వ. [illegible] రక్షింపు మని స్తుతింపు చున్నారు.

రాగము - అసావేరి .. ఆదితాళము.

నాతప్పులన్ని క్షమియించుము జగ
న్నాథ శ్రీరామచంద్ర రక్షించుము
[illegible]
[illegible] నా॥

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] నా॥

3

కడుపునఁ బుట్టిన తనయుఁడు ఎంతో
దుడుకుతనము చేసేటప్పుడు
కొడుకా రమ్మని చేకొనుఁగాని నూతిలోఁ
బడఁద్రోయునా యెంత పాపాత్ముఁడైనను॥ నా॥

౪

దాసునిమనవి చేకొంటివా చక్ర
ధర యింక నన్నేలుకొంటివా
నాసామి నీవని నమ్మితి భద్రాద్రి
వాసుఁడవై రామదాసు నేలిన తండ్రి॥ నా॥

తోహరా

ఈవిధమున శ్రీరాములఁ దలఁచుచు నేఁగను పాద్షాసభకు
భూవరుఁడగు తానీషా తెమ్మనె భూసురవరుఁ దనకనుచు
తెచ్చిరి గోపన్నను పహరాతోఁ దేజరిల్లఁ బెంపునను
వచ్చిన భూసురుఁ జూచి తానీషా వైర మెంచి యిట్లనను.
—ఇదిర వినరయ్యా

పాదుషా రామదాసుల సంవాదము.

రాగము_నాదనామక్రియ_ఆదితాళము.

౧

పా:—రండీ గోపన్నగారు మా పైకమిప్పుం
చండీ వేగామె మీరు భూ
మండలములోని గోలకొండ తురకవాఁడు చాల
బండాఁడని సుంతైన నీగుండెలో నెంచవైతి ॥రండీ॥

గో:—వినండీ తానీషగారు ఏల నాపైను
దండ కోపము చేసేరు
కండక్రొవ్వుచేత నేను తుంటరికము సేయను భూ
మండలములో మీకీర్తి నిండగల్గఁ జేసినాను ॥వినుడీ॥

2

తా:—తా సంపాదించి చేసిన ధర్మానఁగల్గును కీర్తి
గోశాస్త్రజ్ఞుఁడు ఇప్పుడు నీకీమతిగల్పించినాఁడు॥రండీ॥
గో:—ఘనమైనమీనగరు కొక్క దినముఖర్చు కనదు స్వల్ప
ధన మిటుగా మీభద్రాచల పురములో గుడి కట్టినాను॥
వినుడీ॥

3

తా:—బాలుసంతోషాలుసుమా హారి పలువు లేక ఖర్చు సేయ
తాలుపోవునని మదిలోఁ దలపోయవైతి విదేమి ॥రండీ॥
గో:—అస్థిరమా నీ దేహ మట్లే నెఱనమ్మలేదా నీయట్ల
(?)దొంగ భద్రాచలశ్రీరామదాసుఁడనై చేసితిఁ జుమ్మా॥
వినుడీ॥

తోహరా

గో: పస్య ధర్మ కార్యములను గని కోపమంది తానీష
మీకు నీమద మణగించెద నేనిప్పుడు చూడు తానీష.
నాలుఖరులో సర్వకైంకర్యము సరిగ నేల రాదోయి
చాలా తప్పును చేసినావు నా పనువు నీపయి లేదోయి.
నన్ను నంగనాచియయ్యున్నవా నా జాతిని నెంచఁగరాద
తన్నుఁ దెలియక పలవుచేయుటకు తానీషపై కముగాద.

వెక్కస మందక పైకం బంతియు వేగము యిస్తునన్నావా
కక్కసమైన మాహులుకుం మేరకు ఖైదున నుంటున్నావా.
పైకం బడిగిన పలుకులు తడంబడి పలుమాటల నాడవన్న
మైకమందినటువలె నున్నాఁడవు మామజ్జెలుంగ విని సున్న.
అని తానీషా యడిగినపల్కుల నాలకించి గోపన్న
విను తక్సీర్ నేఁజేసినతప్పులు వినిపించెద ఘను లెన్న.
నీవు పంపిన తహసీల్ పనిలో నిజముగాను నేనున్న
భావములో హరిభక్తి విడక బహు భద్రముగానే యున్న.
జీవాధారుఁడు రామునికో వెల జీర్ణోద్ధారణ నేను
నీవాఁడనమై చేసితి హజరత్ నీ ఫర్మాం బడి యునేను.
గోపన చేసినకైంకర్యమునకు గొంతతెడన్న సుహాతంటు
యేపునమునుపటిసుకృతమునమున నెలమినిమాపు చూపించిది.
గోపనపైనే కోపముసేయక కొంచెముగా విడిచినను
ఈపగిదిగఁ దహసీల్ దార్లందఱు నెంచకనడుచుకొందురను.
అనుచు దానివిషయమునందఱు వినహర్కారులతో సిట్లనను
వినుఁడికనొకవారములోఁ బైకము వేగనసూల్ కావలెను.
అని తానీషా యాగోపన్నను నపుడు బందిఖానానను
గొనిపొమ్మని క్రూరముగాఁ బల్కెనుగొంకు లేకమనమునను.
—ఇది విసరయుక్త

వ. తానీషాగారు శ్రీరామదాసులవారిని ఖయిదుకుఁ దీసికొని పొమ్మను మని హర్కారులకు నుత్తరువులు చేయు సమయంబున రామదాసుగారు శ్రీరాములవారిని రక్షింపు మని మొఱపెట్టుచున్నారు.



శ్రీ గోపన్నను తానీషావద్దకు భటులు తెచ్చుట ;
పాదుషా రామదాసును ఖైదీలో నుంచునట్లు ఆజ్ఞాపించుట.

దీక్షవహించి నాకొలఁది దీనుల నెందఱఁ గాచితో జగ
ద్రక్షక! మున్ను నా ద్రుపద రాజతనూజ తలంచినంతనే
యక్షయమైన వల్వ లిడి తక్కట! నా మొఱలాలకించి ప్ర
త్యక్షముగా నదేమిటికి? దాశరథీ కరుణాపయోనిధీ!

రాగము_నాటకురంజిని_ఆదితాళము.

ఏడ నున్నాఁడో భద్రాద్రివాసు డేడ నున్నాఁడో
నాపాలిరాముఁ డేడ నున్నాఁడో

౧

ఏడ నున్నాఁడో జాడ దెలియరాదు
నాఁడు గజేంద్రునికీడుఁ గాపిన స్వామి ఏడ॥

౨

ద్రోణబాణజ్వాల దాఁకినబాలునికిఁ
బ్రాణ మిచ్చిన జగత్ప్రాణరక్షకుఁడు ఏడ॥

౩

పాంచాలిసభలోన భంగ మొందిననాఁడు
వంచన లేక యె వలువ లిచ్చిన తండ్రి ఏడ॥

౪

దుర్యోధనుండుగ్రతతో ధర్మసుతుఁ జూడ
సర్వ్వహించిన నవనీతచోరకుండు ఏడ॥

౫

అక్షయముగ శ్రీభద్రాచలమందున
సాక్షాత్కరించిన జగదేకవీరుడు॥ ఏడనున్నాఁడో॥

తోహరా

గోపన నప్పుడు బందిఖానకుఁ గొనిపోవుటఁజూచి
యాపట్టణమునసందఱు వగచిరిఅనుతాపము మదిఁదలఁచి
పోవుచుండఁ బ్రజలెల్లరుపుర పుర బొక్కుచుదమమదిఁ గుంది
దేవుని రాముని దూఱుచునుండిరి దీనతతో వగఁ జెంది,
—ఇది వినరయ్యా

వ. ఇవ్విధంబున దశరథకుమారస్మరణాయత్తచిత్తుండైతన్నుఁ గనిన పురజనంబు లార్తహృదయులై పరివేదనంబునొందు చుండం బ్రభునియాజ్ఞానుసారులైన హర్కారులు బందిఖానాకుఁ గొనిపోవుసమయంబున గోపన్నగారు శ్రీరాముని నిట్లుపేక్షింపదగునా ? యని వేఁడుకొనుచున్నారు.

రాగము_వంకి రాభరణము_రూపక తాళము.

తగునయ్యా దశరథరామచంద్ర దయఁదలఁచవేమి నీకుఁ
బగవాఁడనా యెంతో బతిమాలినఁ గాని పల్కవేమి తగు॥

౧

నగుమోఁజూపర నాయన్న నినుజాల నమ్మినాను ఇఁత
అగడుగఁ జూచిన నామీఁద నెవరిపాలయ్యా నేను తగు॥

౨

పతితులనెల్లఁ బావనులఁ జేయుదునని తలుకనేల ఇపుడు
అతిఘోరఖలుల మచుచు మమ్మును విడనాడనేల తగు॥

౩

మన్నించి కావరాకున్నాఁడవే రామా నిన్ను మాన నే
నిన్నె కాని పరుల నెన్నఁబోను నాకన్నులాన. తగు॥

౪

పడపడి మిముఁ జేరఁబడినవారలను జేపట్టలేదా నన్ను
వదలిన మీవంటివారికి నపకీర్తి పోదు కాదా. తగు॥

౫

అనుదినము భద్రాద్రిధాముఁడ వని నిన్నరసినాను నేను
వినయముతో రామదాసుఁడ నని విన్నవించినాను. తగు॥

చ. [illegible] నజాండపంక్తు లొనగూర్చి చరాచరజంతుకోటి సం
రక్షణ సేయు తండ్రివి పరంపరగాఁ దనయుండనైన నా
పక్షము నీవు గాఁగదవె పామరుఁడన్ గరుణించుమో జగ
ద్రక్షక! కర్తవీవె కద దాశరథీ! కరుణాపయోనిధీ.

రాగము - నాదనామక్రియ - ఏకతాళము.

సెలవా మాకు సెలవా యీచెఱ కేఁగ॥ సెల॥

౧

సెలవా మాకింక జలజసంభవనుత
జలజాప్తనేత్ర సజ్జనమిత్ర శ్రీరామ సెల॥

౨

నీవాఁడ నన్నేలుకోవా యికను
వేగ రావా సమయము కావ రామయ్య సెల॥

౩

వాసిగ భద్రాద్రివాసా వర రామ
దాసహృదయనివాస రామయ్య॥ సెల॥

వ. ఇవ్విధంబున రాముని దలంచు సమయంబున.

రాగము - కాంభోజి - చాపుతాళము.

కటకట నీదుసంకల్ప మెట్టిదో కాని
కన నెంతవాఁడరా రామా!
నిటలాక్షుఁడు తొల్లి నీమాయ గనలేక
తటుకున నీవలఁ దగిలెను గనుక — కట॥

౧

శరణన్న జనముల బిరబిర బ్రోచెడు
బిరుదు గల్గిన దొరవే ఓ రామ!
పరిపరి విధముల మొఱలిడ వినక న
న్నలమట చేసిన హరి నిన్నేమందు — కట॥

౨

భావజజనక నా భావమెఱుంగవె
వేవేగ దయఁ జూడవే
దేవాదిదేవా! యో దీనశరణ్యా!
నీవే దిక్కని నిక్కము నమ్మితి — కట॥

౩

గీర్వాణనుత! భద్రగిరివాస! సర్వ
యోగీశ్వరేశ్వర! రామా!
సర్వాత్మ! రామదాస హృదయాబ్జనిలయా!
సర్వాధార! పరాకేల రామా! — కట॥

శ్లో॥ హా గా

కనుఁగొని గోపన కడుదుఃఖితుఁడై కరుణాసాగర రామా
మనఁగలనేయీయన్నముదినినే. మార్గము నాకిఁక రామా
—ఇది వినరయ్యా॥

రాగము - బేగడ - ఏకతాళము.

ఏలాగు తాళుదు నేమిసేతు రామా
ఈ జాలిచేతను దాళఁజాలను రా
దీనజనులకెల్ల దిక్కునీవే రామా
మనమున నిన్నే నే మఱువనో రామా ఏ॥

౧

పావనమూర్తి వౌరా పట్టాభిరామా
కావవే యీవేళఁ గౌసల్యారామా
శరణాని నీ మఱుఁగుఁ జేరితి రామా
శరణన్నఁ గాచెడి బిరుదు రఘురామా ఏ॥

౨

ఎన్నరాని ప్రేమ నెందా దాఁగెను రామా
ఆపన్నరక్షకుఁడవె నాపాలి శ్రీరామా
నిన్నమ్మి నే నమ్ముట నిజము మో రామా, నా
దోసములన్నియుఁ దొలఁగించు రామా ఏ॥

౩

ఆసక్తినై నేఁ జేసుట రంజిల్లు రామా
ఆశగు నీ మనసునొందదు రామా
వాసిగ నామకీర్తనఁ జేసితిని రామా
రామదాసుని నిత్యమై రక్షించు రామా ఏ॥

ఈరీతిని స్తుతియించుచు నతఁడు వచనంబుచేసికొనినయ న్నంబు దివ్యాన్నంబై యుండె నంతట: బ్రతిదినంబును నా లేఖకులొసంగు బత్తెంబును బచనంబుచేసి భుజియింపుచు

౩

ఆత్మలోపల నిన్ను నెఱ నమ్మినారా
శరణాగతత్రాణ బిరుదేమైనదిరా
శరధి బంధించిన శౌర్య మెక్కడరా
రాక్షసంహార రక్షింపవేరా అ॥

౪

రామా భద్రాద్రి శ్రీరామ రామా నీ
నామ మెప్పుడు భజియించితిఁ గదరా
రామదాసుని నిటులఁ జేయించితేరా అ॥

వ. ఈ ప్రకారంబున శ్రీరాములంగూర్చి పలవించుచుతాఁ
రాముండు భక్తపరాధీనుండు గావున నాతని మాహా
త్మ్యంబున నా దెబ్బలవలనఁ గలుగు శ్రమ నివారణంబగు
చుండ నొకతఱి నా భటులు సేయు బాధలం దలంచు
కొని యిట్టి దుర్నయుల యాజ్ఞాబద్ధుండనై యుండునట్లుఁ
జేసితి గదా నా స్వామీ యని విచారింపుచునున్నారు.

ఉ. ఎన్నఁటిదాఁక నోర్తునిఁక నెన్న డనాకనుకూలుఁడయ్యెదో
విన్నపమెంత చేసినను వీనులు మూసుక యున్నయట్లు నీ
వున్నదియేమి కారణమొయొక్కనిమాత్రమునన్నుఁ గావుసీ
కన్నను నాకు దిక్కెవరు గల్గుదు రీ యెడ జానకీపతీ॥

రాగము - బిలహరి - అటతాళము

రక్షించు దొరవని నమ్మితీ నన్ను
శిక్షింపఁ దప్పేమి చేసితీ

రక్షింప మీకంటె రాజు లెవరున్నారు
దాక్షిణ్య మింతైన దలఁపున నుంచవు రక్షిం॥

౧

నీ ప్రాప నెరనమ్మి యుంటిని నన్ను
గాపాడు బిరుదు నీ దంటిని
చేపట్టి విడనాడఁ జెల్లదు ఇఁక నాకు
బాఁపుఁదగునేయు సూరే దైవము సాక్షిగ రక్షిం॥

౨

ఎంతో నే జేసిన నేల పల్కవు నే
నెంత ప్రార్థించినా దయరాఁ జూడవు
ఎంతో వేసారిల నేలేటి కర్గవు
అంతరంగాన నాస్వామి నగుబాటు సేవు రక్షిం॥

౩

భద్రాద్రిపావన నీనే యంటిని ఇతర
దైవము లేదు నా వెంటను
అద్రిజాసన్నుత అమరాదివందిత
భద్రేభవరద నా పాలిటి దైవము రక్షిం॥

ఉ. నిన్నపి చాలఁ సమ్మితిని నేఁటికి నెందువనస్థ వాయగో
పన్నగతల్ప యో జనక భావములం దయజూచియాసదల్
అన్నియుఁ బాలఁద్రోలి సుఖమందఁగఁ జేయవె రామచంద్రనీ
కన్న కుమారు సంబలెన కావుము శీఘ్రము జానకీపతీ.

రాగము_వరాళి_ఆదితాళము.

రామ నీదయ నాపై రాదుగా పతిత
పావననామమే నీ బిరుదుగా
సామజవరద నిన్నే మని దూఱుదు
ఏమి యదృష్టమో యెంత వేఁడిన గాని॥ రామ॥

౧

ఈశ్వరుల నడుగ గజాలఁగా మీ
శ్రీపాదసేవ మాకుఁ బడి నేలుగా
భావజజనక నా భావము తెలిసి తే
నీవే దైవ మనుచు నే నమ్మియున్నాను॥ రామ॥

౨

నీకే నేను మఱులుకొంటిఁగా నే
నితరులకు లోఁగక యుంటిఁగా
ఆఁకొన్నవాఁడనై యనవల నుంటిఁగాని
నీకే దయలేకున్న నే నేమి సేయుదుఁగాని॥ రామ॥

౩

ప్రేమ నిబ్బర మాయెఁగా భద్రాచల
ధామ యిదే మాయెఁగా
భూమిజానాయక నాస్వామి వీ వనుచుఁ
గామించి సేవించు రామదాసునిఁ బ్రోవ॥ రామ॥

వ. ఇవ్విధంబున దయఁజూడు మని మొఱలిడుచుండెఁ గొన్ని
దినంబులకుఁ దర్వాతఁ దానీష మరల గోపన్న పైకము

చెల్లించెనా యని యడుగగ, ఖజానాజీ లేదన నీ దినంబు మొదలా విస్తరించి ప్రతిదినంబు నొక్కొక్క జాముముండ్ల [illegible] నడిపింపుచేసి యాజ్ఞాపింప నా రాజభటులు [illegible] నడిపింపగా నప్పుడు రామదాసు గారు శ్రీరాముల [illegible] యిట్లనుచున్నారు.

సీ. [illegible] కష్టముల్ గొందుచు రాక్షసావళి [illegible] యట్టి నిక్రియ [illegible] యున్నవాడ నో [illegible]! [illegible] బట్టుగా నిల్పవె జానకీపతీ.

రాగము - [illegible] - రూపక తాళము.

రామా దయజూడవే భద్రాచల
ధామా నను బ్రోవవే
రామా దయచేసి రక్షించు నను నేలు
రామా [illegible] జగత్తు రామా॥

౧

[illegible]
[illegible]
[illegible]
[illegible] రామా॥

౨

[illegible]
[illegible]

నీటుతో నీ నామకోటి వ్రాసితి నీకు
సాటిలేదని సారెసారెకు వేఁడితి   రామా॥

3

దిక్కు నీవని నమ్మితి నీ పాదముల
మక్కువఁ గని మ్రొక్కితి
చిక్కులఁ బెట్టకు చిన్నిభద్రాద్రిని
గ్రక్కున వెలసిన చక్కని సీతా॥   రామా॥

వ. ఈ తీరుగ స్తుతియింపఁగా నా బాధ నివారణం బగుచుండ మఱి యొక తఱిఁ దానీష గోపన్న చేతులకుఁ గిట్టికోలలు వేసి కొట్టు మనఁగా నప్పుడు శ్రీ భద్రాచల నిలయునిం దలంచి రామదాసుగా రిట్లని మొఱ పెట్టుచున్నారు.

ఉ. రామ యిదేమిరా నిరపరాధిని దుర్జను లేఁచుచుండఁగా
నేమి యెఱుంగనట్టుల సహించుక యున్న వ నేమి చెప్పరా
నీమది కింత సహ్యమగునే యిఁక నెవ్వరు నాకు గతింకనో
కోమల నీలవర్ణ ! రఘుకుంజర ! మద్గతి జానకీపతీ !

రాగము - అసావేరి - చాపుతాళము

అబ్బబ్బా దెబ్బలకు నోర్వలేరా
జబ్బుసేయక రారా తబ్బిబ్బాయెరా॥   అబ్బ॥

1

అట్టె నినుఁ బూజించినట్టి చేతుల నిదిగో
గిట్టి కట్టి కొట్టే రెట్టు తాళుదు నయ్యా॥   అబ్బ॥

౨

రట్టు దీర్చి యీవేళ గట్టిగా నీవు నా
చెట్టఁబట్టి యేలుకో పట్టాభిరామా అబ్బ॥

3

శరణాగతత్రాణ బిరుదాంకుఁడవు గాదా
శరధి బంధించిన శౌర్య మేమాయెరా అబ్బ॥

౪

పరంధామ నీపాదములయాన వినరా
పరులకొక్క కాసు నేనియ్యలేదురా॥ అబ్బ॥

క. తానీష యొక్కనాఁడు జ
వానులఁ బిలిపించి ఖైది వర్తన లడుగన్
'భువనావనాథా! ద్రవ్యము
తా నీయఁగఁ దలఁపఁ డతని దండింపఁదగున్.'

వ. అని యిట్లనేక విధంబుల విన్నవించి రాజాజ్ఞను పొందిన
వారై.

ద్విపద.

రామదాసుని దెచ్చి రచ్చలో నిల్పి
కామాలంబైన యంగా కోకలు విప్పి
గట్టి స్తంభంబునఁ గట్టి బిగించి
కొట్టిరి కొరడాల గుద్దులు పెట్టి
యేవిరా నగనాలు ఏవి మొహరీలు
ఏవిరా మాడలు ఇపుడు చెప్పుము

తెప్పింపకున్న నీ దేవుని నిన్ను
నొప్పింతు మిప్పుడు నోర్వంగఁ గలవె
వద్దురా యాకలు వరుసతో నిపుడె
పద్దులు సేయక బాకి చెల్లించు
పొద్దులు పుచ్చకు పోవలె మేము
హద్దులు గట్టకు మడ్డి సేయకుము
ఇఁకమీఁద మేము నీ కెక్కువపనులు
పగఁగొని యిత్తుము బాగుగా వినుము,
అని చేరి కొరడాల నంటించఁగాను
ముని చేతు లెత్తుక మొఱలిడఁ గడఁగె.

క. గొబ్బున రావే శ్రీహరి!
నిబ్బరముగఁ ద్రాటఁ గట్టి నెఱిని బిగింపఁగ
దెబ్బలకెట్లోర్తును నే
నబ్బబ్బా తాళఁజాల నార్తశరణ్యా!

రాగము-బిలహరి-చాపు తాళము.

రామయ్యా భద్రాచలరామా
రమణీయజగదభిరామలలామా
కేవలభక్తి విలసిల్లఁగ భావము
దెలిసిన దేవుఁడవై తే — రామ॥

౧

ప్రొద్దున నిన్నుఁ బొగడుచు నెపుడు
పద్దు మీఱఁగాను భజన చేసెదను

గద్గదగానమునఁ బొద్దులు పుచ్చుచు
ముద్దులు గులుకుచు మునుపటివలె నిటు

౨

నన్నుఁ గన్నతండ్రి నామదిలోన నీ
కన్న నితరులఁ గొలిచెదనా
శ్రీకర దివ్య ప్రభాకరకులర
త్నాకర పూర్ణసుధాకర తేజా రావ॥

3

అంజలి సేయ నీ వజముఖ లేని
యొడిగోని నీవు కటాక్షము పూని
ముజ్జగములకును ముదమిడు పదముల
గజ్జెలు గదలఁగ ఘల్లుఘల్లు మన రావ॥

౪

రోషము లేదని దొర వని నీకు
రోసిలి యొగ్గితిఁ గొలుతు నే రాను
దాసుని నవ్వులు దండముతోఁ దీటు
సింహాసనము గలిగిన పోషకుఁడైన రావ॥

వ. మఱియు సేవసి కొనియాడుచున్నాఁడు——

చ. దినకరచంద్రనేత్రములు దివ్యకిరీటము కుండలంబులుఁ
ఘనగుణకౌస్తుభంబు కనకాంచితచేలము లక్ష్మిచెంగటన్
దనరెడునట్టి రూపమును దాసుఁడు సంతసమందునట్లుగా
ననిశముఁ జూపి యాపదల నన్నిటిఁ బాపవె జానకీపతీ.

రాగము - కల్యాణి - చాపుతాళము.

ఇన్ని గల్గి మీ యారకున్న నే నెవరివాఁడనౌదు
కన్నతండ్రివలె రక్షించుటకును కరుణయేల రాదు॥ఇన్ని॥

౧

అక్షయమియ్యఁగఁదలఁచిన శ్రీమహాలక్ష్మిదేవి లేదా
రక్షింపంగా దలఁచిన భూమియె రత్నగర్భ గాదా
పక్షపాత మెడలించిన జానకిలోఁ బరుసవేది లేదా
ఈ క్షణమున దయ గలిగిన ధనమెంతైనా నీకదె లేదా॥

౨

కనుఁగొని నిర్హేతుకకృపఁ జూచిన కల్పతరువు లేదా
మనవాఁడని నెనరుంచినఁ జింతామణి యున్నది కాదా
పెనువడు వెతదీర్ప శరణాగతబిరుదు నీదె కాదా
వనజభవాండములేలు దొరలు దేవరవారలె కారా॥ఇన్ని

3

కరిప్రహ్లాద విభీషణాదులను గాచితి నని వింటి
హరిహరబ్రహ్మాదులకంటెను నిను అధికుఁడనని యంటి
సిరినాయక నీమఱుఁగుఁజొచ్చితిని చేపట్టు మటంటి
కరుణతో భద్రాచలరామదాసుని కావ వెయనియంటి॥ఇన్ని॥

వ. ఈ విధంబున భద్రగిరీశుం ధ్యానించుచుండ నా బాధలు నివారణం బగుచుండ రాజభటులు రాజాజ్ఞాక్రమంబున మఱికొన్ని దినంబులకు ఖడ్గంబులపై నడిపింప నుద్యమించిన నీ శ్రమంబు నివారించుటకు శ్రీరాములకంటె నన్యులు లేరని రామదాసుగారు స్తుతిచేయుచున్నారు.

చ. పరులకుఁ జేతికియ్యకయె పంకజలోచన నీదుహస్తమున్
గరివరుమీఁద నంచి కృపఁ గాచిన రీతిని నా శిరంబుపై
నిరవుగ హస్తము న్నిలిపి యింపుగ దండన సేయ కేలుకో
నరసఖ వాసుదేవ సురనాయక మాధవ జానకీపతీ!

రాగము - పున్నాగవరాళి - ఆదితాళము.

ఏమి రామప్రభో నీదయా
నామీఁదను రాదేమయా

౧

పామరుఁడను జడుఁడను దాసుఁడను
నేమవర్జితం బగు నరపశువను
నీ మహత్త్వ మెన్న నెంతవాఁడను
రామరామ యని తలఁతు నిరంజన. ఏమి॥

౨

పరులను వేఁడ నంటినీ నీ
పదయుగములె నమ్మి యుంటిని-న
న్నఱమర సేయవద్దంటిని - (శ్రీ)
హరిహరి యని వేఁడుకొంటిని
మొఱలిడినంతనె కరివరు నేలిన
దొరవని నమ్మితి నిరసింపఁదగదుర
మందరగిరిధర త్రిభువనసుందర
యిందిరాసుందరీమనోహర. ఏమి॥

3

ఏల నాపైఁ గోపము మున్నేమి చేసితినో పాపము
నీలవర్ణ నీ రూపము నిరతము కన్నులఁ జూపుము

మేలోనరించెడి శ్రీలోలుఁడవని
చాల నమ్మియుంటి జాలముసేయక
యేలుకొనుము గానలోల సురరిపుజాల
కాల! జాలమేల కరుణాలవాల. ఏమి॥

౪

ఈ సమయమునను గావర జగ
దీశ జనకసుతావర
చేసితి నఘములఁ గావర
నేను జేసెదను నీసేవర
ఆసించిన శ్రీరామదాసు నిటు
మోసముచేసిన దోసం బెవరిదో
వాసవార్చితాంఘ్రి వనజయుగ కై
లాసవాస భవ్య భద్రగిరీ హరి. ఏమి రామప్రభో॥

వ. మఱియు నేమని కొనియాడుచున్నాఁడు.

ఉ. తాటక నేసి తత్తనయు దర్పమణంచియువాలిఁద్రుంచియు
న్నీటుగ రావణాదులను నేఁపణఁగించిన నీదు శక్తియున్
బాటియుఁ దప్పెనే?యకట!పద్మవిలోచన! నాదుశత్రులన్
దీటని యున్నవారి నిదె నేర్పునఁ ద్రుంపవె జానకీపతీ!

రాగము – మధ్యమావతి – ఆదితాళము.

ఓ రఘువీరా యని నేఁ బిలిచిద
నోహో యనరాదా
సారెకు మఱివేసారి యన్యము
చేరదు నామది యేరా ధీరా. ఓరఘు॥

౧

నీటఁ జిక్కి కరి మాటికి వేసరి
పాటలాధర నీపాటలుపాడఁగ
మేటిమకరి తల మీటి కాచు దయ
యేటికి నాపై నేటికి రాదో. ఓరఘు॥

౨

మున్ను సభను నాపన్నత నొందఁగ
నిన్ను కృష్ణయని యెన్నఁగ ద్రౌపది
కెన్నో వలువ లిచ్చి మన్ననఁ బ్రోచిన
నెన్నఁడ నామొఱ వినవేలేదో. ఓరఘు॥

౩

బంటునై తినని యంటు పరాకున
నుంటివి తెలిసె ముక్కంటివినుత నా
జంటఁ బాయకను వెంటను రమ్మని
యంటి భద్రగిరి రామదాసపోషక. ఓరఘు॥

వ. అని యిట్లనేక ప్రకారంబుల నాశ్రితవాంఛాప్రపూర్ణుండగు రామచంద్రమూర్తిని దలంచి భాగనేయుని నడిపించుతఱి నా ఖడ్గంబులు ఖండఖండంబులుగ విరుంగిపోవుటను రాజభటులు గాంచి యాశ్చర్యంబు నొంది మరలఁ గారాగృహంబునకుం గొనిచని యేతద్వృత్తాంతంబు తానీషాగారికిఁ దెలియఁ జెప్పి వీనికి యుపాయం బెట్లోకోయని నుడివిన.

తోహరా.

అన విని యాజ్యాహుతిచే వెలిఁగెడు నగ్నివలెను దామండి
పెనఁగొని వీఁపున గుండుఁ బెట్టి పురవీధులు ద్రిప్పుచుండి.

అని ఖండితముగ నాడినపల్కుల నాలకించి వేగమున
నానతిసేయఁగఁ బ్రారంభించిన హరిదాసుఁడు మూర్ఛిలిన.
—ఇది వినరయ్యా

ద్విపద.

తడయక జైల్ఖాన తలుపులు తెఱచి
జడునికై వడి ధరాస్థలిఁ బడియున్న
బాడబు నేకాంతభక్తాగ్రగణ్యు
జాడ దెలియఁగ లేక చారు లా ఘనుని
నిఱుకుసంకెళ్ళ నేపఱఁ బాదములను
కరముల బంధించి కరుణారహితులు
గ్రక్కున నుక్కుగుం డొక్కటి దెచ్చి
ఉక్కణంగఁగ భూసురోత్తముశిఖను
బట్టి నేలకు వంచి పదుగురు నెత్తి
వెట్టిన వీఁపునఁ బెనుభారమైన
మోవఁజాలక ఓం నమో రామ యనఁగఁ
గావలివారలు ఖడ్గముల్ పూని
తనయిరుప్రక్కలఁ దఱుముచు రాఁగ
ఘనభార మగుటచేఁ గాళ్లు వడంక
భూతలాధిపునాజ్ఞఁ బౌరిపౌరి భటులు
నీతిదప్పినయట్టి కూఁతలతోడ
గోల్కొండవీథులఁ గొని త్రిప్పుచుండ
నాల్కయెండఁగ రమానాథుని మదిని

దలపోసి తలపోసి తలయూఁచి యూఁచి
వినుతించె ని ట్లని విశ్వేశుఁగూర్చి.

ఉ. దండము రామచంద్ర! శరదభ్రవినిర్మలకీర్తిసాంద్ర! వే
దండధరోగ్రవీరభట దండన కోరువఁజాల కిప్డు నీ
దండను జేరినాఁడం బరదైవము వేఁడఁగఁజాల నార్తవే
దండశరణ్య! నాకభయదాన మొసంగవె జానకీపతీ!

రాగము_ఆనంద భైరవి_ఆదితాళము.

భారము లన్నిటికి నీవే కలవని ని
ర్భయుడనై యున్నానురా
దారిదప్పక నీవు దరి జేర్చెదవని
ధైర్యము తోచిందిరా శ్రీరామ భారము॥

౧

అతి దుష్కృతములు నేనన్ని చేసితి నిజమే
నయినా నుతేమాయెరా
పతిత పావన బిరుదు వహించినావని
ప్రఖ్యాతి గొన్నానురా శ్రీరామ. భారము॥

౨

పరితినైన నే నిను నమ్మియున్నాఁడ
నన్నేలుటది కీర్తిరా
నేరుపునేరము లెంచి చూచుటకు
నేనెంతవాఁడనురా శ్రీరామ. భారము॥

౩

మును నినుఁజేరి కృతార్థులైనవారి
ముచ్చట విన్నానురా

వినివిననట్లున్నావేమని పలుకవాలు
విన్నవించనేరరా శ్రీరామ. భారము॥

౪

శరణన్నవారి రక్షణసేయు బిరుదు ని
శ్చయమై యున్నదిరా
మురిపెముగా నన్నటికి నే బట్టినది
మునగకొమ్మ గాదురా శ్రీరామ. భారము॥

౫

బహువిధముల నిన్నుఁ బ్రస్తుతించుమని
బ్రహ్మ వ్రాసినాఁడురా
విహితజనములలో నేనెవ్వఁడో యని
వేఱుచేయక బ్రోవరా శ్రీరామ. భారము॥

౬

వాసిగ భద్రాచలేశుఁడవని చాల
నర్థింపుచున్నానురా
భాసురముగ రామదాసు నేలునట్టి
భావము గన్నానురా శ్రీరామ. భారము॥

శా. అంతం దాసుఁడు హా మురారియిటునేరార్తుండనై పడ్వఁగో
రం తైనం గరుణించిచూడ వయయో రామా పరంధామ శ్రీ
కాంతా యీ ఘనపాపకర్మములచేఁ గాఱింపఁగాఁ జేయకీ
సంతాపంబు హరింపఁజేసి నను నీ సాన్నిధ్యముం జేర్పవే.

గీ. వాలుసమ్మెట్లకోర్చిన వజ్రమనఁగఁ
గాఁకలకు వన్నె కెక్కిన కనక మనఁగ

రాహులనిహాతికిఁ దెరలని రా జసంగ.
దన్ను జేయించుబాధలం దలఁకఁడయ్యె.

వ. ఈ క్రమంబున సీతాపతిని భజించు నా భాగవతకులాలంకారుని శ్రమం బాశ్రితబాంధవుఁడగు శ్రీరాముని కటాక్షంబుచే నివారితం బగుచుండె నొకనాఁడు తానీషా యుతం డెవ్విధంబున గష్టంబులకు నోర్చియుండువాఁడో; సహియనుం జూచెద నని యత్యుగ్రుండై నిండువేసవిలో నిసుకతిన్నియలపై నిలుపుండని యాజ్ఞాపింప భటులతనిం గొని చని యాలాగున నొనర్ప నా రామచంద్ర పాదపద్మారాధకుం డగు రామదాసుగారు స్వామి నేమని వేఁడుకొనుచున్నారు

రాగము - యమునాకల్యాణి - ఏకతాళము.

శరణాగతరక్షణ బిరుదని నే
 శరణంటిఁ గదయ్యా
వెఱవకుమని యభయం బొసగవె ననుఁ
 గన్న తండ్రివయ్యా. శర॥

౧

కరివరదా! సిరులొసఁగను దశరథ
 నందన! రావయ్యా
నిరతము నీనామము నా జిహ్వకు
 రుచిగొన నీవయ్యా. శర॥

౨

నరహరి! బాలునిఁ గాచిన శ్రీజగ
 న్నాథా! వినవయ్యా

గరుడవాహనుఁడవై నాకన్నులఁ
    గానుపింపవయ్యా. శర॥

3

ఆదిదేవ మీచిత్తము భాగ్యము
    భావ మెవరిదయ్యా
నీ దాసులకును నే దాముఁడ దయ
    యుంచి యేలుమయ్యా. శర॥

౪

హరి! నీతోడ సమానమైన మా
    సాప్తు లింకెవరయ్యా
కరుణాసాగరుఁడని మొఱలిడఁగా
    నరుదేమిటి కయ్యా. శర॥

౫

కోరితి నాదైవము నీవే యని
    దూటితేఁ గదవయ్యా
నేరము లెంచక గారవించి కృపఁ
    జూడు సల్లనయ్యా. శర॥

౬

ముద్దులు గుల్కఁగ రామదాసుఁ డని
    ముచ్చటాడుమయ్యా
వద్దుల నీడేర్చెడి భద్రాచల
    పతి నీవేగదవయ్యా. శర॥

వ. ఇవ్విధంబుగ గోపన్న యా్త్రశమను సహించి రామకీర్తనంబు
చేయుచుండ నా వేసంగితీక్ష్ణత యతని నొడలినంటదయ్యె.

నట్టియెడ నిది రామానుగ్రహంబుగ దాయని ముఱియుచు రామునిందలంచి నృత్యంబు సలుపుచుఁగీర్తించుచున్నారు.

సీ. రాముఁడు రక్షకుండు రఘురాముని నమ్మినబంట నేను నా కేమి భయంబు చింత లేక నేటికి నేమి ఘటించినన్ రఘు స్వామిది కీర్తి సత్యమిది సత్యము నాకు పనేమటంచు నే నీ మహనీయ కీర్తి విని నిన్నెద నమ్మితి జానకీపతీ!

రాగము - ఆనందభైరవి - ఆదితాళము.

రామునివారము-మా
కేమి విచారము
స్వామి నీదే భారము-దా-
శరథే జీవాధారము. రాము॥

౧

తెలిసి తెలియనేరము-మా
దేవుని దే యుపకారము
తలఁచిన శరీరము - మది
పులకాంకుర పూరము. రాము॥

౨

ఘోరాంధకారము సం
సారమే నిస్సారము
శ్రీరాముల యవతారము-మదిఁ
జింతించుటే సారము. రాము॥

3

ఎంతెంతో విస్తారము - ఆ
వింతల యొయ్యారము

ఎంతో శృంగారము-మా
 సీతేశుని యనతారము. రాము॥

౪

ఇతరులసేవ కోర్వము-రఘు
 పతినే నమ్మినారము
అతిరాజసులఁ జేరము-మా
 మతి రంజిల్లుచున్నారము. రాము॥

రాగము - ధన్యాసి - ఆదితాళము

కోదండరాములు మముఁ గన్నవారు-ధరలో
నాదరించి పెంచి విడనాడలేరు. కో॥

౧

మోదముతోఁ గూడక తమ్మునిజోడు-ఖలులు
బాధించు వేళలో నాకు భక్తితోడు. కో॥

౨

సీతారామనామమే మా జిహ్వయందు-యముని
దూతలఁ బాఱఁదోలెడి దొడ్డమందు. కో॥

౩

పట్టాభిరాములఁ జెయి పట్టినాము-మేము
గట్టిగ యమునికి నామముఁ బెట్టినాము. కో॥

౪

ప్రేమతో భద్రగిరీశ రావవేమి
రామదాసుని రక్షింప వేగ రామస్వామి. కో॥

సీ. నిఖిలరోగంబుల నిర్మూలముగఁ జేయు
భవభయంబుల నెల్లఁ బాఱఁదోలు
బంధనంబులఁ బటాపంచలు గావించు
నోలయ నాపదలను నులిమివైచు
శాత్రవవిజయంబు సతతంబు సమకూర్చుఁ
దూలించు బహువిధ దుఃఖములను
దలఁ జూపకుండ దుర్దశలను దొలఁగించు
సకలశుభంబుల సంగ్రహించుఁ
తే. జగమపావన మంగళప్రదము గానఁ
గలితధర్మార్థకామమోక్షములలోన
నెసఁగు భక్తుల కొసఁగని దెద్దిలేదు
ఏమి చెప్పుదు శ్రీరామనామమహిమ.

రాగము – గౌళిపంతువరాళి – ఆదితాళము

శ్రీరామ నీనామ మేమి రుచిరా
ఓరామ నీనామ మెంతో రుచిరా. శ్రీరామ॥

౧

కరిరాజ ప్రహ్లాద తరణిజ విభీషణులఁ
గాచిన నీ నామ మేమి రుచిరా. శ్రీరామ॥

౨

కదళీఖర్జూరాది ఫలములకన్నను
పతితపావననామ మేమి రుచిరా. శ్రీరామ॥

3

దధిఘృతసోమధురస ఫలములకన్నను
పతితపావన నామ మేమి రుచిరా. శ్రీరామ॥

౪

నవరసపరమాన్న నవనీతములకంటె
అధికమా నీనామ మేమి రుచిరా. శ్రీరామ॥

౫

పనసజంబు ద్రాక్ష ఫలరసముకంటె
అధికమా నీనామ మేమి రుచిరా. శ్రీరామ॥

౬

అంజనాతనయ హృత్కంజతలమునందు
రంజిల్లు నీనామ మేమి రుచిరా. శ్రీరామ॥

౭

సదాశివుండు నిను సదా భజించెడి
సదానందనామ మేమి రుచిరా. శ్రీరామ॥

౮

సారము లేని సంసారమునకు సం
తారకమగు నామ మేమి రుచిరా. శ్రీరామ॥

౯

శరణన్న జనముల సరగున రక్షించు
బిరుదు గల్గిన నామ మేమి రుచిరా. శ్రీరామ॥

౧౦

తుంబురునారదుల్ డంబుమీఱంగ గా
నంబుచేసెడి నామ మేమి రుచిరా. శ్రీరామ॥

౧౧

అరయ భద్రాచల శ్రీరామదాసుని
నేలిన నీనామ మేమి రుచిరా. శ్రీరామ॥

గీ. ఇవ్విధంబుల రాముని నేకచిత్త
వృత్తిఁ గొల్వఁగ భక్తునివేధఁ బాపఁ
దన్మయంబున నాతఁడు తనువు మఱచి
చిత్రరూపంబుకై వడిఁ జేష్టలుడిగె.

వ. ఈ ప్రకారంబున రామునియందు మనంబు లీనంబు చేసి తన్మయత్వంబుఁ జెంది యొండెఱుంగక చిత్రరూపంబు కై పడి నుండిన రామభక్తునిం గని యా భటు లతఁడు నిర్జీవుం డయ్యెఁగాఁ దలంచి కదలించి గోపన్నా! యనిపిలువఁ గనుదమ్ములం దెఱచి యెదుటనుండు కింకరుం జూచి రామా యన నీ బ్రాహ్మణుండు జాలగాఁడని తలంచి యతనిం గొనిపోయి బందిఖానాలో నుంచి పరమభద్రంబునఁ గాపుండ నొక్కనాఁ డా గోపన్న యుదయంబునఁ బలు దోముటకొఱకు నూతికి నీళ్లుచేఁద బోవు సమయంబున నచ్చట నొక వృశ్చికం బతని వ్రేలమీఁటిన నప్పు డాతండు బాధవలనం పరిభ్రమింపుచు స్వామికిఁ దనబాధ నెఱుక పఱచుచున్నాఁడు.

రాగము – ఆనందభైరవి – రూపకతాళము.

మేలైన చిటికెనవ్రేలు–ప్రాతః
కాలమందునఁ గుట్టె తేలు
బాలత్వమున నేను బావినీళ్ళకుపోయి
కాలుపెట్టఁగ చిన్న తేలు పొడిచెనయ్యా. మే॥

౧

చలి వచ్చె నీ నొప్పిచేత–దీని
వేదన పాపిష్ఠి ఘాత

యీలాగైన నే నేలాగు తాళుదు
మూలమైన గురుమూర్తి పాదములాన. నే॥

2

మిక్కిలి సలుపుచున్నది-రామ
గ్రక్కున నాదరించేది
వెక్కసపెట్టుచు కడ తేరనీయదు
మ్రొక్కెద నా స్వామి నే నోర్వఁజాలను. నే॥

3

దరిచూపు స్వామి కేశవా యిట్లు
నరులు చేసిన రీతిఁ జేసెదవా ?
పుడమిలోపల భద్రగిరి రామదాసుని
బడలనీక కాపాడుతండ్రివి నీవె. మేలైన॥

వ. ఈ ప్రకారంబుగ వృశ్చికదష్టుండైనను రాముని స్తుతించుచు బాధలం బొందక యుండెడి రామదాసునిఁ గాంచి భటులితండు మహానుభావుండని చేరవచ్చి యీ శ్రమంబున కేలాగున సహించెదవు? దీనిం బాపి నునుట కేమైనా నుపాయాంతరంబు లున్నవా? యనిన, అతఁడా భటుల కిట్లనుచున్నాఁడు.

రాగము - నాదనామక్రియ - చాపుతాళము.

రామునివారమైనాము-ఇతరార్యులగణనసేయము

1

ఆ మహామహుఁడు స-హాయుడై విభవము
గా మమ్ముఁ జేపట్టి-గారవించును సదా. రాము॥

౨

యమకింకరుల జంకించెదము-పూని
యమునైన ధిక్కరించెదము
అమరేంద్రవిభవము-అది యెంతమాత్రము
కమలజునైన లక్ష్యముసేయకున్నాము రాము॥

౩

గ్రహగతులకు వెఱవఁబోము-మాకు
గలదు దైవానుగ్రహము
ఇహపరములకు మాకిఁక నెవ్వ రడ్డము
మహా రామ బ్రహ్మమంత్రము పూనియున్నాము. రాము॥

౪

త్రిభువన దేవదేవుండు రామ
శృంగాల వైనరాయుండు
శుభదాయియై చాల-విభవముగాఁ బ్రోచి
ప్రభుఁడై రక్షించును రామదాసులనెల్ల. రాము॥

వ. కావున నిట్టి ప్రభావము గల రామనామంబును సర్వకాల సర్వావస్థలయందు దృఢంబగు భక్తిని గలిగి స్తుతి చేయు చుఁ బూజింపుచుఁ గీర్తింపుచు నర్తింపుచు నుండు దినంబె సుదినం బని యూభగుల కేళిఁగింపుచు భక్తి పరవశులై యానందనృత్యంబు సలుపుచుఁ గీర్తన చేయు చున్నారు.

రాగము - సావేరి - ఆదితాళము.

దినమే సుదినము-సీతారామ
స్మరణమే పావనము

౧

ప్రీతినైనఁ బ్రాణ-భీతినైనఁ గలిమి
చేతనైన మి-మ్మెతీరు దలచిన. దినమే॥

౨

అర్థాపేక్షను దినము వ్యర్థము గాకుండ
సార్థకముగ మిమ్ము-ప్రార్థనచేసిన. దినమే॥

౩

నిరతము మొల్లఁగుబం-గరు పుష్పముల రఘు
వరుని పదమ్ముల న-మరఁ బూజించిన. దినమే॥

౪

మృదంగతాళము తం-బుర శ్రుతి గూర్చి
మృదురాగముల గీత-ములు పాడిన విన్న. దినమే॥

౫

ఘనమైన భక్తిచేఁ బెనఁగొని యేవేళ
మనమున శ్రీరా-ముని జింతించిన. దినమే॥

౬

భక్తులతో నను-రక్తిని గూడుక
భక్తిమీఱఁగ భక్త-వత్సలుఁ బొగడిన. దినమే॥

౭

దీనశరణ్య మ-హానుభావ యో
గానలోల నన్నుఁ-గరుణింపుమని కొల్చు. దినమే॥

౮

వాసిగ శ్రీహరి-దాసులఁ గూడుక
వేయుచు గంతులు వాసుదేవుని బాడు. దినమే॥

౯

అక్కఱతోడ భద్రాచలమున నున్న
చక్కని సీతారాములఁ జూచిన. దిన మే॥

వ. ఇవ్విధంబుగ శ్రీరాముని స్తుతించుచున్నట్టి దిన మే సుదినం బని రాజభటుల కెఱుక సేయుచు నుండం గొన్నిదినంబులకు గోపన్నకు గర్భశూల కాన్పించినం దదీయశ్రమంబు నోర్వ నోపక రాముని దలంచి మొఱలిడుచున్నారు.

ఉ. రాముఁడ వందునో పరశురాము జయించినయట్టి జానకీ రాముఁడవందునో! ఖలునిరావణుఁద్రుంచిన మేటి తోయద శ్యాముఁడ వందునో? సకల శాస్త్రవసై వ్యవిరామ రామ! నే నేమని పిల్తునయ్య యఱలేటికిఁ దెల్పవె జానకీపతీ!

రాగము - యదుకులకాంభోజి - త్రిపుటతాళము.

పాహి మాం శ్రీరామా యంటే పలుకవై తివి-నీ
స్నేహ మెట్టిదని చెప్ప-నోహోహోహో-
హోహోహోహో

౧

ఇబ్బంది నొంది యాకరి-బొబ్బ వెట్టినంతలోనె
గొబ్బునఁ గాచితివని-జబ్బు సేయక
నిబ్బరముగా నే నెంతో-కబ్బమిచ్చి వేడుకొన్న
తబ్బిబ్బు చేసెదవు రామ-అబ్బబ్బబ్బబ్బబ్బబ్బ॥ పాహి॥

౨

సన్నుతించువారి నెల్ల-మున్ను దయతోఁ బ్రోచితివని
పన్నగశాయి నే విని విన్నవించితి

విన్నపము వినకయెంతో-కన్నడ సేసెదవు రాము
యెన్నఁటికి నమ్మరాదు-రన్నన్నన్నన్నన్నన్నన్న॥ సాహి॥

3

చయ్యన భద్రాచలనిలయ-స్వామివని నమ్మినేను
వెయ్యాఱు విధముల నుతి-చెయ్యసాగితి
ఇయ్యెడను రామదాసుని-కుయ్యాలించి ప్రోవకున్న-నీ
యొయ్యార మేమనవచ్చు-నయ్యయ్యయ్యయ్యయ్యయ్యయ్య
యొయ్య॥ సాహి॥

వ. ఈప్రకారంబున సర్వంబును రామార్పణంబనియును, రామ భక్తులగువారలకే విధంబున భయంబుఁ గలుగ నేరదనియుఁ దెల్పు రామదాసుగారివాక్యంబులాలకించియా భటులలోఁ గొందఱు దుర్ణయు 'లితనికి దైవసహాయం బెట్లు గలుగు? రాజద్రోహియగు నితనికి దైవకారుణ్యంబు గలుగ నేర దితని కిం దగినట్టి శిక్షలు సేయ నుపక్రమింత; మీాశ్వరుం డితని యందుఁ గృపగలవాఁడగు నేని తానె యితని బాధ మాన్పించుంగాక చూత'మని పట్టాకత్తులచే విసరుటకై రాజాజ్ఞను బొంది యా కృత్యంబు నుపక్రమించు సమయంబున రామదాసుగారే మనుచున్నారు.

ఉ॥ తాపము మాన్పి పాపముల దగ్ధము చేసి కృపారసంబు నీ
నాపయి గుప్పి గుప్పి తమనామము నాహృదయంబులోపలన్
బ్రాపుగ నిల్పి యావదలఁ బాపవెనీ చరణంబు లెప్పుడున్
బ్రాపని నమ్మియుంటి ననుఁ బాయకయుండవె జానకీపతీ!

రాగము - కాపీ ఆదితాళము.

చరణములే నమ్మితి-నీదివ్య-చరణములే నమ్మితి
వారిధిగట్టిన-వరభద్రాచల-వరదావరదావరదా నీదివ్య॥

౧

ఆదిశేష నన్నుఅమర సేయకు
మయ్యా అయ్యా అయ్యా నీ దివ్య॥ చరణ॥

౨

వనమున రాతిని వనితగఁ జేయు నీ
చరణము శరణము శరణము నీ దివ్య॥ చరణ॥

౩

పాదారవిందమే-యాధారమని వర
పడితిని పడితిని పడితిని నీ దివ్య॥ చరణ॥

౪

నైయ్యాయికవిధముల-కుయ్యాలించి వే రా
వయ్యా అయ్యా నీ దివ్య॥ చరణ॥

౫

బాగుగ నన్నేలు-భద్రాచలరామ
దాసుఁడ దాసుఁడ దాసుఁడ నీ దివ్య॥ చరణ॥

మఱియు నేమని కొనియాడుచున్నారు.

రాగము - ముఖారి - ఆదితాళము.

రామరామ నీవేగతిగద సం-రక్షణంబుసేయ
ఏమనందు హా దైవమ నీమన-సింత కఠిగదాయె॥ ॥రామ

౧

పుడమిలోన నావంటిదురాత్ముఁడు-పుట్టఁడింక నంటి
విడువఁబోకుమయ్యాయని నిన్నే-విన్నవించుకొంటి ॥రా॥

౨

ఎన్నివిధంబులఁ-బిలిచిన బలుకవు-ఏమదృష్టమందు
నెన్నరాని వైవస్వతు వేదన-కెట్లు తాళుకొందు ॥రామ॥

౩

న్యాయమటయ్యా! మ్రొక్కఁగ నామొఱ-నాలకించి రావు
శ్రీయుతముగ నిను నమ్మినవారికి శ్రీలొసంగినావు

౪

స్వామి నేను నీవాఁడను నాయెడ-చలముసేయకయ్యా
ప్రేమదీఱ నినుఁగని కొనియాడెద-మోముఁ జూపవయ్యా!

౫

నేమ మొప్ప భద్రాచలమందిర-నిను నమ్మఁగ లేదా
ప్రేమఁ జూచినీబంటగు శ్రీరామ-దాసు నేలరాదా॥ ॥రామ॥

వ. ఈ ప్రకారంబున స్తుతించిన నా భటులు వేసిన విసరు కత్తులచే నతండు బాధలం బొరయక మఱియును 'రామా! దయయుంచి ప్రోవు' మనుచున్నాఁడు.

క. తటమట మేటికిఁ జేసెదు
కటకట! పరమేశ మున్ను ఘంటాకర్ణుక్
ఎటువలెఁ బుణ్యానిఁ జేసితి
వటువలె ననుఁ బ్రోవరావె యంబుజనాభా!

రాగము-మధ్యమావతి-ఆటతాళము

రామా నను బ్రోవఁగరాదా-ననుఁగన్న సీతా
భామామణికైన జాలిలేదా-నామీఁద నీకు-
ప్రేమ లేకుండుట మర్యాదా-రక్షించే భార-
మేమైనా మీకు లేదా-భద్రాచల
ధామా సుంతైన నెనరు-తలఁపున నిలుచుట కాదా॥ రా॥

౧

నీలోన జగము లుండుఁగాక-జగములలో-
లీలతో నీవుందుగాక-యీ జాలిచేత-
నేలాగు తాళుదు నెందాఁక నన్నుఁ బ్రోవలేక
యీలాగున నుండుట పరాకా-యెంతో లేదిక॥ రామా॥

౨

నానాఁటికెంతో సులభమున-నీనను పెన్ని
ధానము దొరకెను మాకు శానా-ఎటులైన నిన్ను
మానా (?) లోకన్ను నానా-పరదైవాలకు మ్రొక్కెదనా॥
జరుగక వచ్చినానా-నీనామ జను గానా? రామా॥

౩

ఈ సమయమున రామదాస-పోషక చిద్వి
లాసా భద్రాచలవాస-తెలిసి కృపఁ
జేసి రక్షింపఁ బ్రకాశా సుగవర్ణనివాసా
గాసి మాన్పు శ్రీవాస-కావకుండుటిది న్యాసా ॥రామా॥

. పిలిచిన బల్కవేమి నను బ్రేమను గన్నులఁ జూడవేమి? నే
దలఁచిన తప్పులన్ని మఱి తప్పక చూపెదవేమి యయ్యయో

పలుమఱు నీవె దిక్కనుచుఁ బట్టితి నీపదపద్మయుగ్మముఁ
బలుచఁదనంబుఁ జేసి నను బాములఁ బెట్టకు జానకీపతీ!

వ. కావున నో సీతాపతీ! నన్ను రక్షింపకపోవుటకు గారణ
మే మను చున్నారు —

రాగము సురట – ఆటతాళము

స్వామీ నన్ను రక్షింప వేమి–సీతారామ
స్వామీ నన్ను రక్షింప వేమి॥ స్వామీ॥

౧

మఱవక నిన్నే నమ్మియుంటి–నీదివ్యనామ–
స్మరణ మెప్పుడు చేయుచుంటి–సత్కృప నిహ–
పరములిచ్చువాఁడని యుంటి ఎందునైన మీ–
సరివేల్పు లేఁడని–మఱి మఱి చాటుచుంటి॥ స్వామీ॥

౨

జాతి నాతిగఁ జేసినావు–అజామిళుని ని–
ర్హేతుకకృపఁ బ్రోచినావు–ప్రహ్లాదుని–ప్ర
ఖ్యాతిగను రక్షించినావు–ద్రౌపది–దయ
చేత చీరలొసఁగినావు–నామీఁద నేమి
హేతువో గాని దయసుంతైన రానీవు॥ ॥స్వామీ॥

౩

లీలావిభూతిజన్మముల–నెత్తుచుండెడి–
మేలు నీసాటి–నాకు చాలు–ఎంతని బతి
మాలుకొందు నను నీపాలు–చేయు టేపది

వేలుభాగ్యములు దోషాలు-చూడక నన్ను
నేలుకొను టే నాకు-మేలు సంతోషము॥ స్వామీ॥

౪

సకలలోకములు నీలోను-లోకములఁ బా-
యక నీవు సంతోషముతోను-ఉన్నాఁడవనుచు-
ప్రకటించి శ్రుతులు చాటఁగాను-కర్ణములారా మోద
కరముతోడనె విన్నాను-ఇట్టివాఁడవు-
ఇఁక నీవు ప్రోవకున్న-నెవరు ప్రోతురు నన్ను॥ స్వామీ॥

౫

దాసమానసపద్మభృంగా-సంతతసద్వి
లాస పక్షిరాజతురంగా-శ్రీసీతామనో
ల్లాస యింద్రనీలశుభాంగా శ్రీభద్రాచల
వాసా సత్కరుణాంతరంగా-ఏవేళ రామ
దాసప్రసన్నమైన కరుణాసాగర రామా॥ స్వామీ॥

వ. ఇవ్విధంబునం బేర్కొని, మఱియు 'నేఁ జేసిన నేరము లేమి స్వామీ!' యని వేఁడుచున్నారు.

రాగము - సావేరి - చాపుతాళము

సీతారామస్వామీ - నేఁ - జేసిన నేరములేమీ?
ఖ్యాతిగ నీ పద-కంజయుగము నే
ప్రీతిగఁదలఁపక భేద మెంచితినో ?

౧

రంగుగ నా పదివేళ్ళకు రత్నపు
టుంగరములు ని న్నడిగితినా?

సంగతి బంగరు సేలువ పాగా
లంగీల్ నడికట్లడిగితినా?
చెంగటిభూసురపుంగవు లెన్నఁగ
చెవులకు చౌకట్లడిగితినా?
ముంగరగొలుసులు ముత్యపుసరములు
నంగనలకు నిన్నడిగితినా? సీతా॥

2

ప్రేమతో నవరత్నంబులు దాఁపిన
హేమకిరీటం బడిగితినా?
కోమలమగు నీమెడలో పుష్పపు
దామము లిమ్మని యడిగితినా?
మోమోటం బిడకుండఁగ నీదగు
మురుగులు గొలుసులు నడిగితినా?
క్షమ లేక్షణ మిము సేవించుటకై
ఘనముగ రమ్మని పిలిచితిఁ గాని॥ సీతా॥

3

తలచుగ నీ పదముల నమరిన సరి
గజ్జెల నినునే నడిగితినా?
కరుణారస ముప్పొంగఁగ గజతురగ
గమ్ము లిమ్మని నే నడిగితినా?
పరమాత్మకా నీ బంగరుసేలువ
పైఁ గప్పఁగ నే నడిగితినా?
స్మరసుందర సురవర సంరక్షణ
ధన మిమ్మని ని న్నడిగితినా? సీతా॥

౪

ప్రశస్తభద్రాద్రీశుఁడ వని నిను
  ప్రభుత్వ మిమ్మని యడిగితినా?
దశరథసుత నీచేత ధరించిన
  దానకంకణం బడిగితినా?
విశదముగా నీ మేలిమి మొలనూల్
  వేడుకతో ని న్నడిగితినా
ఏనును భూమిని కుచ్చెల నేలకు
  నెక్కనగా ని న్నడిగితినా? సీతా॥

వ. 'ఇత్తఱి నను౦ గరుణించి కాపాడన య్యా పట్టాభిరామ స్వామీ!' యని యనుచున్నారు.

రాగము - సౌరాష్ట్రము - ఆదితాళము.

కరుణించు దైవలలామా—అహో—
పరమపావననామ పట్టాభిరామా॥ కరు॥

౧

అన్నవస్త్రము లిత్తు మనుచు—వారి
లన్నారు మనచెద మనుచు—ఆయు
రన్నం ప్రయచ్ఛతి యనుచు—నూర
కున్నాను నేనె మా కున్నా వనుచు॥ కరు॥

౨

మఱి యింతకాలముదనుక—నిన్ను
మఱచితి నని తప్పుగొనక—నన్ను

దరి జేర్చుమింత లేదనక—మీద
శరణాగతత్రాణ బిరుదుండిగనుక॥ కరు॥

3

పరులను గొలుచుట కన్న—భద్ర
గిరిరాఘవుల వేడుకొన్న—నిహ
పరములు గలవని నిన్ను
దరహాసముఖ రామ నాసప్రసన్నా॥ కరు॥

వ. ఓ భద్రాద్రినిలయా! మీరే దైవమని యింతకాలమువఱకు నోర్చితిని. నన్నుం గాపాడక యుపేక్షించుటకుం గారణముం జెప్పుమని కీర్తన సేయుచున్నారు.

రాగము—పంతువరాళి—ఆటతాళము.

దైవమ వని మీర లేక—యింత
తాళితిఁగాక పరాకా
దేవుఁడ వవి నిన్ను—దీనత వేఁడితి
కావ లేని బిరుదు—కారణమేమయ్యా॥ ॥దైవ

౧

కొలువు నిల్పిననాఁటి హాయియా—నిన్ను
తలఁప వదేమి బడాయియా—నన్ను
నిలిపినజీత మీవోయి—నీకు
అలసీతాదేవి దురాయీ!
బెళుకుచు తిరిగెదవు—పన్నీట నిలుపుదు
అలచెద నీబంట—నౌరా నన్నేలుఁగవా॥ దైవ॥

౨

దొరవై సందుకు బైట చతురా—మూల
దూఱుక తలఁ జూపవేరా
సాద లున్నారని బెదరా
అబ్బురముగ మూల—డబ్బియ్యఁగ లేకను
బొబ్బరింపుచు నోటి—పెదవులు తడిపెదవు॥ ॥దైవ

౩

కలిగియు నీకింత లండా—మరి
గట్టుదునా యెదురెండా—బల్
చెలువమైనఁ పూలదండా—మెడఁ
జుట్టుదె రామ కోదండా
సరగున నొకరిని—దరిఁ జేర్చి సొమ్ముకు
గుటుఁ జూపకున్న నే—గుండె తత్తకమాన॥ ॥దైవ

వ. ఓ భద్రాద్రీశ్వరా! పెట్టుపోఁతలకై యాచింప లేదు గాని నోటిమాటలైన నాడరాదా! పలుకు బంగారమా స్వామీ యని చింతించుచున్నారు.

రాగము—ఆనందభైరవి. రూపక తాళము.

పలుకే బంగార మాయెనా—కోదండపాణి—
పలుకే బంగార మాయెనా?

౧

పలుకే బంగారమాయె—పిలిచిన పలుకవేమి
కలలో నీనామస్మరణ—మఱవఁ జక్కనితండ్రి॥ పలుకే॥

౨

ఇరవుగ నిసుకలోన-బొరలినయుడుతభక్తికిఁ
గరుణించి బ్రోచితివని-నెఱ నమ్మితిని నిన్నే తండ్రి॥ పలుకే॥

౩

ఖ్యాతిని నాతిగఁ జేసి-భూతలమునఁ బ్ర
ఖ్యాతి చెందితివని-ప్రీతితో నమ్మితి తండ్రీ॥ పలుకే॥

౪

ఎంత వేఁడిన నీకు-సుంతైన దయరాదు
పంతము సేయ నే-నెంతటివాఁడను య్యా॥ పలుకే॥

౫

శరణాగత త్రాణ-బిరుదాంకుఁడవు గావా
కరుణించు భద్రాచల-వర రామదాస పోష॥ పలుకే॥

వ. 'పలుకు బంగారం బైనను నీదయకు గూడఁ బ్రాముఁజేను గానా? జానకీమనోవల్లభా!' యని వేడుచున్నారు.

రాగము-పున్నాగవరాళి-ఆదితాళము.

ఏల దయరాదే-రామయ్య నీ-కేల దయరాదే!
శ్రీల మేలుకై పాలుపడితి నని
యేఁ యీదంభము చాలుఁజాలు నిఁక॥ ఏల॥

౧

బ్రహ్మగూర్చెఁగదే-అహో పర
బ్రహ్మ కావఁగదే
బ్రహ్మజనక-భవ-బ్రహ్మేంద్రాదులు
బ్రహ్మానందము-పాలైనారట! ఏల॥

౨

పాపములచేత-రామయ్యా-నే
నోపలేను గదే
శ్రీపభూప యే-ప్రాపులేక మీ
ప్రాపే కోరితి-గోపరూప యింక॥ ఏల॥

౩

తలఁపగాఁజాల-నానంద బాష్ప
జలము లూరెఁ గదే
నీలనీరదనిభ కోమలరూప భద్ర
శైలవాస రామదాసుని నేలఁగ॥ ఏల॥

వ. 'పలుకు బంగారంబైనను నీకు దయ రాకుండినను నన్ను రక్షింప నీవు తప్ప నన్యులు లేరు గావున 'దశరథరామా గోవిందా ముకుందా యని వచించెద నను రక్షింపుము లక్ష్మణాగ్రజా!' యని వేడుచున్నారు.

రాగము-కాపి-చాపుతాళము.

దశరథరామ గోవిందా-మమ్ము
దయజూడు పాహి ముకుందా! దశ॥

౧

దశముఖసంహార-ధరణిజపతి రామ
శశిధర పూజిత-శంఖచక్రధర దశ॥

౨

మీపాదములె గతి మాకు-మ
మ్మేలుకో స్వామీ పరాకు

మాపాలఁ గలిగిన-శ్రీపతి యేప్రొద్దు
కాపాడి రక్షింపు కనకాంబరధర దశ॥

3

నారాయణ వాసుదేవా-నిన్ను
నమ్మితి మహానుభావా
గరుడగమన హరి-గజరాజరక్షక
పరమపురుష భక్త-పాపసంహరణా దశ॥

ధరను తారకనామమంత్రం-రామ
దాసుల కెల్ల స్వతంత్రం
ఇరవుగ గృపనేలు-మిపుడు భద్రాద్రిని
స్థిరముగ నెలకొన్న సీతామనోహర దశరథ॥

వ. అని మఱియును 'ఓ భద్రాద్రినిలయా ప్రణతార్తిభంజనం!
పరమపురుషా! హరీ' యని సంబోధనరూపముగ కీర్తనము
చేయుచున్నారు.

రాగము - అహిరి - ఆదితాళము.

రామ హో సీతారామ హో॥ రామ॥

౧

రామ హో నే శరణన్న-నా మొఱాలకించి కానవు
కరుణలేదుగదర నాదు-కర్మమేమొ తెలియదాయె॥ రా॥

౾

మ్రొక్కి-నిన్ను వేడఁగా నా-దిక్కుఁజూడ వేమి సేతు
చక్కనయ్యా! న్యాయం-దెక్కడిదీవైరముపుట్టె॥ రామ॥

౩

ఎట్టకేలకైన నిన్ను-గట్టిగానమ్మితి నేను
పెట్టుపోఁత లడుగలేదు ఎట్టిమాటాడంగదరా॥ రామ॥

౪

నన్ను సంరక్షించుటకు నెన్నరాని బరువదేమి
మన్ననఁ జేసి నేఁడు నాదుకన్నుల కెదురై నసించు ॥రామ॥

౫

దినము దినము నీచుట్టు దీనుఁడై నే దిరుగఁగాను
కనికర మింతైన లేక కఠినమీలాగాయెఁ గదరా॥ రామ॥

౬

నా రెనా రెకు నిన్ను వేఁడి భారకుఁడ వనుచు నమ్మి
కోరి పిలిచినాను నిన్నుఁ దేటిచూడ వేమిసేతు॥ రామ॥

౭

చాల నమ్మినాను నాథ స్వామి భద్రశైలవాస
యేలుకొనుము రామదాసు నెప్పుడును నేమఱక॥ రామ॥

వ. ఇన్నిదినంబులుగ నీ బందిఖానాయందు దిడుమలఁ బడుచు నిను వేఁడుచు నాడుచుఁ బాడుకొని యుండ నొకదినంబు ననైన 'నీగతి యిటు లాయెఁగా' యని నీభక్తుఁడనైన నుం జూచి యాదరింపవైతి విఁకనైనఁ బ్రత్యక్షంబై పలుకరాదా యని యనుచున్నారు.

కాంభోజి_ఆదితాళము.

ఇక్ష్వాకుకులతిలక యింకనైనఁబలుకవె రామచంద్రా-నన్ను
రక్షింపు మింక నోరఘుకులతిలక-(శ్రీ) రామచంద్రా॥

౧

చుట్టు ప్రాకారములు సొంపుతో గట్టిస్తి—రామచంద్రా – ఆ
ప్రాకారానికిఁ బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥

౨

గోపురమంటపాల్ కుదురుగ గట్టిస్తి—రామచంద్రా—నన్నుఁ
గ్రొత్తగఁజూడక యిత్తఱిఁబ్రోవుము—రామచంద్రా॥ ఇ॥

౩

భరతునకుఁ జేయిస్తి పచ్చలపతకము రామచంద్రా॥
పతకానికిఁబట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

౪

శత్రుఘ్నునకు నేను జేయిస్తి మొలత్రాడు రామచంద్రా
మొలత్రాటికిఁబట్టె మొహరీలు పదివేలు రామచంద్రా॥ ఇ॥

౫

లక్ష్మణునకు వేస్తి ముత్యాలపతకము రామచంద్రా—ఆ
పతకానికిఁ బట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

౬

సీతకుఁ జేయిస్తి చింతాకుపతకము రామచంద్రా ఆ
పతకానికిఁబట్టె పదివేలవరహాలు రామచంద్రా॥ ఇ॥

౭

వాహనములు మీకు వరుసతోఁ జేయిస్తిరామచంద్రా—జగ
న్మోహన సంకెళ్లు వేసిరి కాళ్లకు రామచంద్రా॥ ఇ॥

౮

కలికితురాయి నీకు పొలుపుగ జేయిస్తి రామచంద్రా
కులుకుచుఁ దిరిగెద—వెవరబ్బ సొమ్మని రామచంద్రా॥ ఇ॥

౯

మీతండ్రి దశరథ మహారాజు పెట్టెనా రామచంద్రా లేక-
మీమామ జనకమహారాజు పంపెనా రామచంద్రా॥ ఇ॥

౧౦

అబ్బ తిట్టితినని యాయాసపడవద్దు రామచంద్రా ఈ-
దెబ్బలకోర్వక అబ్బ తిట్టితి నయ్య రామచంద్రా॥ ఇ॥

౧౧

ఏటికిఁజల్లిన నీళ్లాయె నాబ్రతుకు రామచంద్రా-నేను
అధమునికంటెను అన్యాయమైతిని రామచంద్రా॥ ఇ॥

౧౨

సర్కారుపైకము తృణముగ నెంచుమీ రామచంద్రా ఈ
దెన్పురమునఁ గాచి యప్పుదీర్చుమయ్య రామచంద్రా॥ ఇ॥

౧౩

కౌసల్యాపుత్రక దశరథతనయ శ్రీరామచంద్రా-కావు
క్షేమమున భద్రాద్రిలో నెలకొన్న-శ్రీరామచంద్రా॥ ఇ॥

౧౪

భక్తులగాదటని బగిపాలించెడి రామచంద్రా-నీవు
క్షేమముగ శ్రీరామదాసుని నేలుము-రామ॥ ఇక్ష్వాకు॥

వ. ఓ భద్రాద్రివాసా! నామీఁద నీకు దయరానికారణం
బులు చెప్పుమని వేఁడుచున్నారు.

రాగము-ఆనందభైరవి-ఆదితాళము.

ఏమిటికి దయరాదు-శ్రీరాములు! నన్ను
ఏమిటికి రక్షింపవు-శ్రీరాములు

పరులను నే వేఁడబోను-శ్రీరాములు-నీకే
కరములు చాచి యున్నాను-శ్రీరాములు ఏమి॥

౧

పండ్రెండేండ్లాయె నేను-శ్రీరాములు-బంది
ఖానాలోనే యున్నాను-శ్రీరాములు
అర్థము తెమ్మనుచు నన్ను-శ్రీరాములు-ఇప్పు
డరికట్టఁదలచున్నారు-శ్రీరాములు ఏమి॥

౨

తానిషగారి జవానులు-శ్రీరాములు-నన్ను
తహసీలుచేయుచున్నారు-శ్రీ రాములు
ముచ్చటైన ఆడవేమి శ్రీరాములు-నీవు
ఇచ్చే యర్థము లియ్యవేమి-శ్రీరాములు ఏమి॥

౩

నీచేతఁగాకున్న నింక-శ్రీరాములు-మా
తల్లిసీతమ్మ లేదా-శ్రీరాములు
మాతల్లి సీతమ్మకైనా-శ్రీరాములు-నేను
మనవి చెప్పుకొందునయ్యా శ్రీరాములు ఏమి॥

౪

ఆసించి యుండిన దాసుని-శ్రీరాములు-నీకు
పోషించు భారము లేదా-శ్రీరాములు
నిన్నే నమ్మినాఁడనయ్య శ్రీరాములు-నేను
గట్టిగాను నెమ్మదిలో-శ్రీరాములు ఏమి॥

౫

ఇల్లు వెడలి రావ దేమీ-శ్రీరాములు-మీకు
విడిది భద్రాచల మాయెనా-శ్రీరాములు
వాసిగ భద్రాద్రి వెలసిన-శ్రీరాములు-రామ
దాసుని రక్షింపరావా-శ్రీరాములు ఏమి॥

ఇట్లు దృఢప్రజ్ఞాంగులైన రామదాసుగారు శ్రీరాములం గూర్చి ఇంకను నిట్లని దూఱుచున్నారు.

రాగము - మధ్యమావతి - చాపుతాళము.

నిన్నా బోనిచ్చెదనా-సీతారామ నిన్ను॥

౧

నిన్ను బోనిచ్చెదనా?-నన్ను రక్షింపక
యెన్నివిధముల నా కన్నులాన రామ నిన్ను॥

౨

కట్టుచేసి నిన్నరికట్టుదు నింక-
దిక్కు-గలిగితే మొఱ-బెట్టుకోర రామ నిన్ను॥

౩

గట్టిగ నీపాద-కమలములెప్పుడు
బట్టి నామదిలో-గట్టివేయుదు రామ నిన్ను॥

౪

బడిబడి మీవెంట-బడి తిరుగఁగ నెంతో
జడియక నీ వెందు-జరిగెదవుర రామ॥ నిన్ను॥

౫

తడయక సీతల్లి-దండ్రు ల్వచ్చినఁగాని
విడిచిపెట్టని నీ కొడుకనురా రామ॥ నిన్ను॥

౬

మూఁవాఁడని మొగి మాటము లేకుండ
సేవఁజేసి రవ్వ-చేయుదురా రామ నన్ను॥

౭

నీవు భద్రాచల నిలయుఁడవై నన్నుఁ
గావవయ్య రామదాసవిలాస నన్ను॥

వ. నాకు మోక్ష మియ్యక నీ వొక యడుగునైన దాఁటఁ గూడ దన్నారు.

రాగము - మధ్యమావతి - ఆదితాళము.

బిడియమేలనిఁక మోక్షమిచ్చి నీ వడుగుదాఁటిపోరా
తడవాయెను నే నోర్వలేను దొర-తనముదాచుకోరా బిడి॥

౧

మురియుచు నిదురను జెప్పినట్టు విన-ముచికుందుఁడఁగాను
అరుదుమీఱ తల నెగుర వేయ నే-హనుమంతుఁడఁగాను
సరగున మెచ్చులమాటలు విన నే జాంబవంతుఁడనుగాను
బిఱబిఱ మీవలలోఁ పలఁబడ నే విభీషణుఁడఁగాను బిడి॥

౨

మాయచేత వంచింపఁబడఁగ నే-మాపేంశుడఁగాను
న్యాయములేకయె యిటునటుఁదిరుగను-నారదుండఁగాను
ఆయము చెడి హరి నరుఁడని కొలువను నర్జునుండఁగాను
దాయాదుండని మదిలో మురియను-దశరథుడనుగాను బి॥

౩

గరిమతోడ మా సీతను జూచి-కాచితి నిందాకా
పరఁగ భద్రగిరి శిఖరనివాసా-పరబలసంహారకా!

నరహరి నను రక్షింపుము వేగమె-నారాయణయో పా
మఱచి నిదురలోనైనను మీపద-సరసిజములుమరవ బిడి॥
ఓ భద్రాద్రినిలయా! నా కభయం బొసంగక నిన్నడుగు
దాఁటనియ్య ననుచున్నారు.

రాగము - వరాళి - చాపుతాళము.

అడుగుదాఁటి కదలనియ్యను-నా
కభయ మియ్యక నిన్నువిడువను

౧

గడియగడియకు తిరిగి తిరిగి
యడిగితిని వేసరిల వచ్చెను
గడువు దప్పిననేను నీఁకబహు
మడుకుతనములు సేయుదును విను అడుగు॥

౨

కుదురుగఁగూర్చుండ నియ్యను-నీకుఁ
గోపము వచ్చిన భయపడను
ఇది మదినెఱిఁగియు నింకనీమొగ
మోటమేమియు లేదు దగ నా
హృదయకమలమునందు నీ మృదు
పదములను బంధించివేయుదు అడుగు॥

౩

రేపు మా పని జరిపినను నే
నాపు చేసెడువాఁడఁగాను

ప్రాపు నీవని నమ్మి కొలిచినఁ
బాపముల నెడఁబాపి దయతో
తేప తేపకె నీదు మోమిటు
చూపకుండిన నోర్వఁజుమ్మీ! అదుగు॥

౪

పతితపావనబిరుదు లేదా—నన్ను—
బరిపాలన సేయరాదా ?
ప్రతిదినంబును దేవతలు భూ
పతివటంచును వేఁడినను నీ
హితవుజనములు వచ్చి నన్ను
వేఁడికొనినను విడువ నిన్ను॥ అదుగు॥

౫

రాక్షసాంతక సీతారమణా—సార
సాక్ష సద్గుణభక్తాభరణా
ఈ క్షణంబున దీనజనుఁడని
మోక్ష మియ్యక యుంటివై నను
సాక్షిఁబెట్టి నేఁడు వేరొక
దీక్ష చే సాధింతు నిన్ను॥ అదుగు॥

౬

భూరిభద్రాచలసాసా—రామ—
భుజగశయన భక్తపోషా
కూరిమిగ నిను విడిచి పెట్టిన
ధరణిలో భద్రాద్రిరాఘవ

రామదాసుఁడనెడి నామము
మాఱుపేరునఁ బిలువు నన్ను॥ అదుగు॥

౫. అని యివ్విధంబునఁ బుడమిపట్టిమగనిం బ్రార్థించి వేసరి 'యో రామా! నాకొదవదీర్చుటకు సమర్థత లేదయ్యెనేని జగదంబ యగు సీతామహాదేవికైనఁ జెప్పి, నాసామాన్యజనకృతబాధాపీడితుండనై భవద్దాస్యంబుగోరి యుండెడి నన్ను బాధావిరహితునిఁగాఁ జేయింపరాదా? దాసజనసంరక్షణము సేయుట నీకు మేర గాదా? స్వామీ!' యని గోపన్నగారు మొఱఁబెట్టుకొనుచున్నారు.

రాగము–ఆనందభైరవి–రూపకతాళము

రామా నీచే నేమి కాదుగా–సీతా
భామకైన జెప్పరాదుగా

౧

సామాన్యులు నన్ను సకలబాధలుపెట్ట
నా మొఱాలకించి–మోమైనఁ జూపవు॥ రామా॥

౨

శరచాపములశక్తి దప్పెనా–నీ–
శౌర్యము జలధిలోఁ జొచ్చెనా
కరుణమాలిపైకము దెమ్మని భక్త
వరుల బాధింప నీ ధైర్యమెక్కడఁబోయె॥ రా॥

౩

శంఖచక్రాల్పట్టినందుకా–దాస–
జనుల రక్షింపవ దెందుకు?

పంకజాక్ష భక్తపరిపాలన లేని
పొంకములే కాని బింకము లేదయ్యా॥ రా॥

౪

తల్లి దండ్రి వనుకొంటినీ—నా—
యుల్లములో నమ్మియుంటినీ!
కల్లరిజనములు కారుబారులు సేయఁ
జల్లని కృప నాపైఁ జల్లవైతివిపుడు॥ రా॥

౫

ఇంటివేలు పనుకొంటినీ—నీ—
కంటె దైవములే దంటినీ
ఒంటిగా పైకము నొప్పించుమని యంఁటీ
వెంటనంటి నాజంట రావైతివి॥ రామా॥

వ. ఇట్లనేకప్రకారంబుల రాముని దూఱి గడువఁదరంబుగాని దీర్ఘకాలశిక్షకు వగచి వగచి.

ద్విపద.

అని యిట్లు రామదా సారాటమునను
తనమది విసిగి యిట్లని తలపోసె
రామచంద్రుని నమ్మి రవ్వపాలైతి
భూమిజపదపద్మములకు మ్రొక్కుకొలిడి
నాపాటు లెక్కించి నయముగా నన్ను
గాపాడఁదలచును గన్నతల్లికిని
బుత్రులపై బాళి పోనిగా హెచ్చు
గాత్రము ల్వాడినఁ గడుఁగుందుచుండు

కావున మాయమ్మ కల్పకవల్లి
సేవింప రక్షించు సీతమ్మతల్లి
యని యెంచి సీతామహాదేవి నపుడు
తనదుహృత్పద్మమం దనువొంద నిల్పి
యో మహామహరాణి యో మధువాణి
యో మంజుభాషిణి ! యోహో పురాణి
యో జగత్కారిణి యో రమారమణి
యో జగన్మోహిని యో జగజ్జనని
మక్కువ మీ నో మాత నన్ జూడు
మ్రొక్కెద నని యిట్లు మొఱలిడఁదొడఁగ.
ప్రేమతోడుత రాముల నేర్మిఁ దలఁచి
విసివి వేసారి మనమున వెతలఁ జెంది
జానకీదేవిపదముల సాఁగి మ్రొక్కి
గ్రుత మొనర్పంగ దొడఁగె నా సుజనహితుఁడు.

రాగము – అసావేరి – చాపుతాళము.

రామచంద్రులు నాపై –చలము చేసినారు
సీతమ్మ చెప్పవమ్మా !

౧

కటకటా ! వినఁ డేమి సేయుదు:
గటనచిత్తునిమనసు కరఁగదు
కర్మములు నెటులుండునోకద !
ధర్మమే నీకుండు నమ్మా॥ రా॥

౨

దినదినము మీచుట్టు దీనతతోఁ దిరుగ
దిక్కెవ్వరింక మాకోయమ్మా
దీనపోషకుఁ డనుచు వేఁడితి
దిక్కులన్నియుఁ బ్రకట మాయెను
ఒక్కమాటైనను వినఁడు
ఎక్కువేమని తలఁతు నమ్మ రా॥

౩

కౌసల్యాతనయుడు-కపటముచేశాఁడు
కారణ మిటులుండెను
కన్నడచేసెదవా-నీకన్నులకు వైభవంబ
విన్నవింపఁగదవమ్మ నీ-కన్నదిక్కెవ్వరోయమ్మ రా॥

౪

దశరథాత్మజుఁ డెంతో-దయశాలి యనుకొంటి
ధర్మహీనుడఁటే యమ్మా-
దాసజనులకు దారి యితఁడఁట-వాసిగ భద్రగిరీశు
రామదాసుని నేలినాఁడట-రవికులాంబుధి సోముఁడితఁడట॥

వ. అని మఱియు నే మనుచున్నారు.

రాగము - శహానా - చాపుతాళము.

జనకతనయ! నాదు మనవిగైకొని జగ
జ్జనకునితోఁ దెల్పవేఁ-శ్రీజననీ జనక॥

౧

పనిఁబూని ననుఁ బెట్టేబాధ లన్నింటిని
పాటించి మహి వెస్సగా-ఓజననీ జనక॥

౨

పన్నెండేండ్లనుండి-పగలు రేయి నా
పన్నుఁడనై మిమ్ముల-ఓ! జననీ
ఎన్నెన్నో విధముల-సన్నుతించినఁగాని
కన్నులఁజూడఁడాయె-ఓజననీ జనక॥

౩

కన్నీరు లేకుం-డ-నున్నతీరు నా
కెన్నఁడు లేదుగదా ఓజననీ
కన్నతండ్రులింత-కరుణమాలి భువిని
ఉన్నవారలు గలరా-ఓ జననీ జనక॥

౪

అజుని హరుని ప్రేమ-నాశ్రయించిన న
న్నాదరింపక పోదురా-ఓ జననీ!
గజరాజు మకరిచే గాసిఁజెంది వేఁడఁ
గాచి రక్షింపలేదా-ఓ జననీ జనక॥

౫

నిజముగ మీపాద-భజన చేసినవాని
నిర్దయఁజూచినారు-ఓ జననీ!
సుజనాళిని ము-న్నటువలెఁ బ్రోచిరో
నిజము గాదని తోఁచెను-ఓ జననీ జనక॥

౬

అసిపత్రములఁ బూని-యుగ్రులై నొసలిపై
విసరుచుందు రెప్పుడు-ఓ జననీ!
మిసమిస మను కోఱ-మీసము ల్దువ్వుచు
కసిదీఱ నన్నడిసి-గాసించుచున్నారు జనక॥

౭

అశనిపాతముల న-న్నలసటనొందఁగ
విసరివిసరి కొట్టఁగా-ఓ జననీ
వశము గాదు నిమిష-మైన నోర్వఁజాల
జలజాక్షి ! దిక్కె-వ్వరే ! ఓ జననీ ! జనక॥

౮

గడియ గడియకు నన్ను-గదిసి దూతలవలెఁ
గడుభీతి నొందింపఁగా-ఓ జననీ !
ఎడతెగని యాపద-యేప్రొద్దుగలిగె నే
నెవరితో విన్నవింతు ఓ జననీ ! జనక॥

౯

తడవేల పైకము-తెమ్మని తహసీలు
తాసీష సేయింపఁగా-ఓ జననీ
ఇడుములఁ బడలేను-ఉర్విపైఁ బ్రాణములు
విడిచి మిమ్ముఁజేరెద-ఓ జననీ॥ జనక॥

౧౦

అదిగో వచ్చెదరని-యిదిగో వచ్చెదరని
యెదురుచూచుచు నుంటిని-ఓ జననీ !
ఒదిగి చిన్నవోయి-బందిఖానలో నే
నొంటరిగా నుంటిఁగదా! ఓ జననీ ! జనక॥

౧౧

సుదతిరో తెల్లవాటిన-వెనుక నన్నింక
బ్రతుక నియ్యరు భటులు-ఓ జననీ-
అతిభీతి నొంది నే-నార్జించితిని విష
మాలస్యమిఁకఁ జేయకు-ఓ జననీ॥ జనక॥

౧౨

పరమపురుషుఁ డింత-యఱమఱ చేసిన౯
బరుల నెవ్వరి వేఁడుదు-ఓ జననీ
సరసిజోదరునకు-సమ్మతి గాకున్న
సత్కీర్తి దక్కునఁటే-ఓ జననీ॥ జనక॥

౧౩

మఱిమఱి మమ్మెపుడు-మందలించిన
మనసు నీకై పోగా-ఓజననీ-
సిరి! నాయిష్టము-చెల్లె నేఁటివరకు
వెఱపులన్నియుఁ దీరెఁగా-ఓ జననీ॥ జనక॥

౧౪

అతివరో! యన్నదమ్ముల నిటు పంపుమీ
యర్థముతోఁగూడను ఓ జననీ!
గతి వేరేలేదు స-ద్గతి నొందించుటకుఁ
బతితపావనుఁడు దప్ప-ఓ జననీ! జనక॥

౧౫

ఇతర మెఱుఁగక మీరే-గతియని నమ్మక
ఇదిపఱ కున్నాఁడను-ఓ జననీ
సతతము భద్రాచల-రామదాసుని
సంతరింప సమయము ఓ జననీ! జనక॥

వ. మఱియు నింక నేమని కొనియాడుచున్నారు.

రాగము - కళ్యాణి - ఆదితాళము.

నను బ్రోవుమని చెప్పవే-సీతమ్మతల్లి!
నను౹బ్రోవుమని చెప్పవే

౧

నను బ్రోవుమని చెప్పు నారీశిరోమణి-
జనకునికూఁతురా! జననీ జానకమ్మ। నను॥

౨

ప్రక్కను జేరుక-చెక్కిలి నొక్కుచుఁ
జక్కఁగ మరుకేళి-సొక్కియుండెడివేళ॥ నను॥

౩

లోకాంతరంగుఁడు-శ్రీకాంత నిను గూడి
యేకాంతమున నేక-శయ్యనున్న వేళ॥ నను॥

౪

అద్రిజావినుతుఁడు-భద్రగిరీశుఁడు
నిద్ర మేల్కొను వేళ-నెలఁతరో బోధించి॥ నను॥

తోహరా.

అని పలుమాఱిటు ప్రార్థన సేయఁగ నాలకించి సీతమ్మ.
తనపతిసన్నిధి నిల్చి వేఁడుకొనె దాసుని మొఱ వినిలెమ్మ.
తనయునిఁ గాపాడుటకీ విప్పుడు తడవు లేక యేతెమ్మ
చని రయమున భక్తునిఁ గాచియు దాశరథాగతుఁ జేకొమ్మ
మును ప్రహ్లాదు విభీషణు గరివరు మొఱవిని కావఁగ లేదా
అనుదినమును నిను వేఁడెడి గోపన నాదరింపఁ గృపరాదా!
—ఇది వినరయ్యా॥

ద్విపద.

అని యిట్లు రామదా సడలుకొనంగ
విని జానకీదేవి విలసిల్లు కృపను

శ్రీమించు నవరత్న సింహాసనమున
సౌమిత్రి భరతుడు శత్రుఘ్నుఁ డధిక
వినయంబుతోఁ గొల్వ విబుధులు మెచ్చ
మునివరుల్గొనియాడ మోదంబుతోడ
నింకోలగంబున నివసించి యున్న
చండాంశుతేజుని సత్యసంకల్పు
శ్రీరామచంద్రు నీక్షించి సేవించి
చారు శృంగారవాత్సల్యలావణ్య
(?) యౌవనలక్షణ యిందీవరాక్షి
యివ్వనజాప్తకులేంద్రుతో ననియె.

రాగము - బేగడ - ఆదితాళము.

అని యిట్లు రామదాసుడలుకొనఁగ సీత
విని పతికడకేఁగెను
పనిఁబూని భక్తవత్సల! రామచంద్ర! నా
మనవిచేకొమ్మనెను॥ అని॥

౧

వినవయ్య నీకునే విన్నవింతునొక్క
ఘనకార్య మీవేళను
అనఘ యెల్లరాజ్యము కొనియాడఁ బా
వనముగ వేనోళ్ళను॥

౨

దాసపోషణబిరుదాంక సజ్జనులను
గాసి నొందఁజేతురా

యేసీమనైన ది-నేశవంశజు లిట్లు
మోసము సేయుదురా ?
౩
కరి మొఱలిడ నా,డు-దురుసుగ నేఁగి మ
కరిఁ ద్రుంచి కరిఁగావవా ?
పరమపావన రామ-చెఱసాలనున్న భూ
సురు నేల రక్షింపవో ।
౪
అతిపాపి యైన-యజామిళు నేలితి
వతఁ డేమి నీచుట్టమా ?
పతితపావన భ-ద్రాద్రినిలయ రామ
పాలింప విది దిట్టమా ?
౫
భద్రగిరీశుఁడు-భక్తులపాలిటి
పారిజాతం బనుచును
భద్రాత్ముఁడై యున్న-వాఁడు రామదాసు
పాలించెద వనుచును. అని॥

ఆ. అనుచుఁ దృప్తి సనక యా జగన్నాయకు
దేవి మఱల దేవదేవు మోము
నందుఁ జూడ్కి నిల్పి యారాటమునఁ దన
భావ మెల్లఁ దెలియఁబడఁగ ననియె.

రాగము - ఆహిరి - చాపుతాళము.

వేరే యోచన లేటికీ-ముమ్మాటికి ?
వేరే యోచన లేటికి-ఓ రామ॥ వేరే॥

౧

ఆపదుద్ధారకుఁ డనుమాట నిజమైన
నీప్రౌఢి సీతని బ్రోచుటయే సాక్షి॥ ॥వేరే॥

౨

ధ్రువ ప్రహ్లాదాగుల ధ్రువముగ నేలినది
ధ్రువమైన సీతని దాక్షిణ్యఁజూచుటె సాక్షి॥ వేరే॥

౩

దీనజనపాలకుఁ డనుమాట నిజమైన
మానక యీతని మన్నించుటే సాక్షి॥ వేరే॥

౪

ఆర్తపరాయణ బిరుదుఁ గోరిన-వీని
యార్తి పోఁద్రోలి నీ వాదరించుటె సాక్షి॥ వేరే॥

౫

శరణన్న జనుల నా క్షణమునఁ బ్రోచెడి
బిరుదులున్న సితని నేగఁ గాచుటె సాక్షి॥ వేరే॥

౬

ఘనమైన భద్రన-గమందునఁ గలవేని
రామదాసుని నేలి రక్షించుటే సాక్షి॥ వేరే॥

రాగము - యదుకులకాంభోజి - ఏకతాళము.

పాచ్చా యనే మ్లేచ్ఛుడు ప్రాణనాథా-తుచ్ఛ
తుచ్ఛవాక్యము లాడెనయ్యా ప్రాణనాథా॥ నామ॥

౨

లక్షపైకము దెమ్మనుచు ప్రాణనాథా-ఎంతో
శిక్ష చేయుచున్నాడయ్య ప్రాణనాథా॥ నామ॥

౩

శరణన్న రక్షింతు నని ప్రాణనాథా-నీవు
శరణాగతబిరుదు వహిస్తివి ప్రాణనాథా॥ నామ॥

౪

తురకపైకము చెల్లింపుడు ప్రాణనాథా-ఎంతో
త్వరితముగాను నేగిరంరండు ప్రాణనాథా॥ నామ॥

తోహరా

అన విని రాముం డతిహర్షంబున ననె జనకాత్మజతో ఔరా
గోని తెత్తుముగోపన్న నిపుడుగోల్కొండకు జనిమాతో ఔరా
—ఇది వినరయ్యా

తే. అనుచుఁ బ్రియురాలి నర్మిలి నాదరించి
తమ్ముఁ గనుఁగొని రమ్మని పోద మ్మటంచు
లక్ష్మణునితోడ రాముఁ డాహ్లాద మొప్ప
వేసముల సేవకులరీతి వేసి రిట్లు.

వ. అని యిట్లు సీతామహాదేవి బోధించిన భక్తపరాధీనుండగు భరతాగ్రజుండు దీనత్వంబున వనరుచున్న గోపన్నగారిని చెఱసాలకు వెలివఱచు నుపాయం బెయ్యది యని సౌమిత్రితోడ నాలోచించి తానీషాకు పైకము చెల్లించుటయే

మంచిదని నిశ్చయించి యన్నయును దమ్ముఁడును సేవక వేషధారులయి తరలి రెటువలెననిన.

రాగము - మధ్యమావతి - రూపక తాళము.

జట్టీలాగూలు దొడిగిరీ రామలక్ష్మణులు
పట్టూ ధట్టీబు గట్టిరీ

౧

అట్టె రామదాసునిచే-పట్టి రక్షింతుమని
గట్టిగాను దశరథు పట్టులు రామలక్ష్మణులు॥ జట్టి॥

౨

జల్తారుపాగాలు చుట్టిరీ-రాణించు
సరిగ శాల్వాలు పైని గప్పిరీ
లలితమగు తెల్ల నం-గీలు దొడిగి వేగముగా
చెలువ మమర కస్తూరి తిలకము దిద్ది బాగా॥ జట్టి॥

౩

విల్లూ నంబులు పట్టిరీ-నడుమున బాఁకు
బిల్లాలొడ్డాణముఁ బెట్టిరీ
బల్లిదులై ధన-మెల్ల నుల్లమలర భూ
వల్లభునకు నిపుడు-చెల్లింతుమని వేగ॥ జట్టి॥

౪

ధనము రవాణా చేసిరీ-వేగమె బహు సా
ధను లగుచు వెడలి వచ్చిరీ
ఒనరగఁ గన్నులు-మూసి తెఱచునంతలోన
ఘనుఁడు తానీషా యంతఃపురముఁ జొచ్చి వచ్చిరి॥ జట్టి॥

వ. ఇవ్విధంబున రామలక్ష్మణులు సేవకవేషధారులై హైదరబాదులో తానీషాయంతఃపురముఁ జొచ్చి వచ్చుచుండ చెఱసాలయందు రామదాసుగారేమి సేయుచున్నారనిన.

ఆ. రామవిభుఁడు నేఁటి రాత్రి ప్రోవకయున్న
విషము గ్రోలి ప్రాణ విరతి విడుతు
ననుచు నిశ్చయించి యధికనిశ్చింతుఁడై
విషము గిన్నె మనిచి విబుధవరుఁడు.

ఆ. బడలి నిద్రఁ జెంది పడియున్న, నత్తఱిఁ
పతియు నిద్రఁ జెందె సతిని గూడి;
స్వప్న మంది లేచి పఱగునఁ బతి తన
పత్నితోడ నొనరఁ బలికె నిట్లు.

రాగము — మోహాన ఆదితాళము.

కలికి యీ కల సొంగము—గను వినవే-ఓ కలికి
పలుకఁగ నీతో మై—పులక లొదవెడినే కలికి॥

౧

అప్పు కలుగువాఁడై—యవని రామదాసుఁడు
ఇప్పు డతనికై నేఁడు-ఇద్దరు గూడి జోడు
కప్పము పుచ్చుకొనుఁడు- తెప్పున మము బంపుడు
తప్పక యొసగుఁడు మీరు—తడవు లేక రసీదనుడు॥ కలికి॥

౨

రామలక్ష్మణులఁట—వారర్క—వంశజులఁట
రామదాసుపైక మఁట—రసీదందబంపెనఁట
రాములవారు చెల్లించఁట—రసీదందిపోయిరఁట॥ కలికి॥



శ్రీరామలక్ష్మణులు రామదాసు చెల్లించవలసిన పైకమును అంతఃపురమున తానీషాకిచ్చి, రసీదు నడుగుట.

3

ఏమి కారణమొ యెఱుగను-ఈ కల
యేమని చెప్పుదు నెలనాగ యీ వింత
యీ మహిమలు అ రాములవి గాఁబోలు
జాము ప్రొద్దున్నది-జయమొ అపజయమొ॥ కలికి॥

వ. ఇవ్విధంబునఁ దన స్వప్నవృత్తాంతంబు తానీషా తన భార్యతోఁ జెప్పుచుండు నమయంబున సేవక వేషధారులయిన రామలక్ష్మణులు తానీషాయంతఃపురములోని కరిగి భార్యతోఁ గూడి నిద్రించు శృంగార భవనకవాటంబు కరంబులచే మీటి యిట్లని యనుచున్నారు.

రాగము - గౌళీపంతు - ఏక తాళము.

తలుపు తియ్యవయ్యా తానీషా-నీ
కియ్యెడ పైకము-నియ్యవచ్చితి మయ్యా

౧

ఫాలనేత్రుని తుమ్మి-పూలఁ బూజించిన
మేలుదొరవు నీవు - మేలుకోవయ్యా తలు॥

౨

నీలకంఠుని మల్లె-పూల నర్చించిన
మేలుదొరవు నీవు-మేలుకోవయ్యా తలు॥

3

దీనుఁడైన రామ-దాసునిపై ని న
నూనముగమ కృప-నూని వేగమున తలుపు॥

ద్విపద

రామలక్ష్మణు లంత రయ మొప్పఁగాను
నేమంబు మీఱ బల్ నేర్పుతో నచటి
పారాలు పండ్రెండు పటుగతి దాఁటి
దారయుఁ దానును తానీష యున్న
బంగారు శృంగముల్ రంగగు మహాలు
సింగము ల్పొదలలో శీఘ్రింబ చొచ్చి
నటువలెఁ జొచ్చి యచ్చట నిల్వఁగాను
తటుకున తానీష తలు పట్టి తెఱచి
భార్యను నియమించి భద్రమై యుండఁ
గార్యదక్షులను గ్రమ మొప్పఁ గాంచి
రామలక్ష్మణు లని లక్షింప లేక
కామమోహితుఁడయి కళవళ మొంది
యీ యర్ధరాత్రిలో నీ మేడలోని
కే యుపాయంబున నేతెంచిరో కో—!
వీర లెవ్వరో యంచు ధీరుం డతండు
వారి చక్కఁదనంబు వర్ణించె నిట్లు.

సీసమాలిక

వసుధలో జనుల కీ పసగల సౌందర్య
మీ విలాసంబు నే నెందుఁ గానఁ
గోటిసూర్యులకాంతి గొల్లఁబెట్టఁగలట్టి
తేజంబు గల యట్టి దేహములును

పూర్ణచంద్రుని బోలి పొలుపొందు ముఖములు
సారసంబులసౌరు జవురు కన్ను
లల కనుంగవలపై లలి మించు కస్తూరి
బొట్లును పట్టుదుప్పట్లు పైని
రత్నకుండలకాంతి రంగైన చెక్కిళ్లు
కంబుకంఠంబులు కరము మెఱయ
వైజయంతీమాల వక్షస్థలిని గ్రాలఁ
గరములఁ గుఱుచవిండ్లొఱపుఁ జూప
బంగారుచెఱఁగుల బాగొప్పు ధట్టీలు
సింహమధ్యములపైఁ జిందులాడ
ధట్టీల బాఁకులు తళతళ మెఱయంగ
శాతశరంబులు చేతఁ బట్టి
వచ్చి యీ మహలులోఁ జొచ్చి రీ ధీరు; లీ
వీరులఁ జూడఁగా వెఱగు పొడమె;

తే. భీకరులు వీర లెవ్వరో నా కెఱుంగ
రాకయున్న దటంచును రాజు తలఁచి
నేల నూడంగ వరహాలు నిండియున్న
కారణంబున వారల కనియె నిట్లు.

రాగము - మధ్యమావతి - ఆదితాళము.

ఏదేశము నుండి యెవ్వరు పంపిరి
యెందుకై వచ్చితిరి
ఖేద మొందక యతి-భీతి నొందక మాకు
ఖ్యాతిగఁజెప్పిన కాచేము మి మ్మిపుడు ఏదే॥

౧

అజునికైన కాదు అలవి- ఇచటికి రాఁగా
అర్ధరాత్రమందున
గజసింహములనైన-ఖండించు భటులెందరో
కావలియుండఁగ-గడచి వచ్చినారెట్లు? ఏ దే॥

౨

అర్థమంతయుఁ జూడ-నెచ్చిన గ్రామమేను
ఈ భారి మోటు లెట్లు?
భద్రేభములకైన-బరువైనట్టి ధనము
యర్థము మీరెచట-సార్జించి తెస్తిరి? ఏ దే॥

౩

మీ రూపు మీ సొగసు-మీ చక్కఁదనము గన్న
లేరు ఈ నగరమందున
మారు వేషములను-మాయ సేయు ప్రజలెవరో
బన్నినారని తోఁచెను ఏ దే॥

౪

ఇంత రాతిరి వేళ-నీ యర్థ మిప్పుడు
ఎంతని పరికింప
రంతు సేయక రే-పంత చెల్లింపుఁడు
అంతదనుక ఖైదునందు-నుంచెద మిమ్ము ఏ దే॥

వ. ఇట్లు లడిగిన తానీషాకు రామభటులు పలుకుచున్నారు.

రాగము - మోహన - ఆదితాళము.

భద్రాద్రిపురమున మేము-బహు
దినములనుండి కాఁపురము

అద్రిజాధిపబ్రహ్మేంద్రాదులకెల్లను
భద్రము లొసఁగెడి-భవ్యనిధానము భద్రా॥

౧

ఇనవంశజుల మే మిద్దఱము-చాల
దినములనుండి యున్నాము
అనిశము రామదాసు-నాజ్ఞ చొప్పున మేము
పనులు సేయుచు నింట-బాగుగ నుండుము భద్రా॥

౨

ఖయిదు జేసిన వార్త దెలిసి-యిల్లు
బయలు దేఱి యిమ్ముఁ గలసి
పైకము చెల్లించి-భక్తునియాపదఁ
బాసి కొంపోవుడి-సవికై వచ్చినాము భద్రా॥

౩

భక్తుఁడైన రామదాసు-నెంతో
నక్త చేస్తిరి మంచి మేలు
ముక్తినిదానమౌ-యుక్తి దెలియక యూ
నక్తి నర్థాపేక్షఁ-జాల యిటు నస్తిరి భద్రా॥

౪

మించిన కార్యమేమాయె-నెంతో
వంచన చేయుట లాయె
నంచులన్ని మీరే-యెంచి రసీదు వ్రా
యించి సెలవు నిప్పించండి వేగమె భద్రా॥

౫

రామదాసు నిట రప్పించూ అతి
ప్రేమతో మా కప్పగించూ
స్వామియా భద్రాద్రి-సదయునిఁ గనుఁగొన
రామదాసుని గూడి-రయమునఁ బోవలె॥ భద్రా॥

వ. అని చెప్పిన విని తానీషా అతఁడు చెల్లించవలసిన పైకము చెల్లింపలేదు కనుక చెఱసాలనుండి విడిపింప మనఁగా శ్రీరాము లే మనుచున్నారు.

రాగము - వరాళి - రూపకతాళము

ఇదిగోనండి పైకము చూడండి

౧

దివిటీలూ వేయించండి-తివాసులు పఱిపించండి
రవాణకనము కన్నులఁ జూచి-రసీదు మాకు వ్రాసివ్వండీ॥ ఇది॥

౨

పంౘ్రెండేండ్లాయె మీరు-బందిఖానాలోన నుంచి
పాపమనక రామదాసుని-బాధింపుచున్నారు చాల॥ ఇది॥

౩

పాలనలేని దొరతన మఁట-పాలించారు మీరిచ్చుట
చెల్లీ చెల్లములుంటే ప్రొద్దున-చెల్లఁగట్టిపొయ్యేముగాని ॥ ఇది॥

౪

రామదాసునితలిదండ్రులు-రయమునతనయునిగనుగొని తెమ్మన
క్షేమమరసిపోవఁగవ స్తిమి-క్షణమాలస్యముసేయఁజాలము॥

వ. అనిన తానీషా, మీరు ఎవరి జవారలు, ఎక్కడనుండుట యని వారి వృత్తాంతమును విచారింపుచున్నారు.

[తానీషా రామలక్ష్మణుల సంవాదము]

రాగము—నాదనామక్రియ—ఏకతాళము.

౧

తా. ఏ దేశమున నుండువారూ—మీరు
ఎందుండి యిట వచ్చినారూ?
రా. తొలుత గోదావరియందూ—మా
స్థలము భద్రాచలమందూ

౨

తా. ఎవరి జవానులు మీరూ—మి
మ్మెవరు పంపఁగ వచ్చినారు?
రా. దాస జవానులు మేమూ—రామ
దాసు పంపఁగ వచ్చినాము

౩

తా. ఏమి కులమువారు మీరూ—మీ
రిద్దరు నే వరుస వారూ?
రా. ఇనవంశమునఁ బుట్టినామూ—మే
మిద్దఱ మన్నదమ్ములము

౪

తా. ఏమి నామము గలవారూ—మీ
రేమి నీమము గలవారు?
రా. రామోజి లక్ష్మోజి నామం—మేము
రామానుజమతమువారం

౫

తా. ఎన్ని దినములనుండి మీరు-వారి
సన్నిధి కొలువై యున్నారు ?

రా. తాతముత్తాతలు నేము-మూఁడు
తరములనుండి యున్నాము

౬

తా. ఏమి జీతము నిచ్చెదరూ-మీ
కేమి జీవన మిచ్చెదరు ?

రా. సమ్మతి లేక జీతాలు-ప్ర
సాదానికే కుదిరినాము

౭

తా. ఎందుకు పంపించినారూ-మీ
రేమి పనిగ వచ్చినారు ?

రా. సర్కార్కి పయికం-మా
చేతఁ బంపఁగ వచ్చినాము

౮

తా. అర్థమంతయుఁ దెచ్చినారా-లేక
వ్యర్థముగా వచ్చినారా ?

రా. వ్యర్థులము మేము కాము-మీ
యర్థ మంతయుఁ దెచ్చినాము

౯

తా. బైరోజీ బైరోజీ మీరూ-మీ
బాటలు చూడఁగ వేరు

రా. బైరోవారముగాము మేమూ-మీ
ఖేటికి నిట వచ్చినాము

౧౦

తా. లక్షలాఋను దెచ్చినారా-యింకా
శిక్షలో నుండు మన్నారా!
రా. లక్షలాఋను నియ్యఁగలమూ-పది
లక్షలు మేమియ్యగలమూ

౧౧

తా. వంసిన పయికము తెండీ-మా
పయిసీ తమాంషా చూడండీ
రా. పదివేలు తెచ్చినామండీ-యా
పయిని మాచేత లేదండీ

౧౨

తా. మగుదూర్మాటలు మీరూ-నాతో
మందలించుచు నున్నవారు
రా. నుగురూర్వారితో మేము-మరి
మాట్లాడువారము కాము

౧౩

తా. ధనము మాచేతికియ్యండీ-యా
వెనుక ఖైదులోకి పోండీ
రా. ఖైదులోకి మేము పోమూ-మీ
ఖజాన పయిక మిచ్చేము

౧౪

తా. చెల్లింతురా ద్రవ్యమంతా-ర
శీదుల నడుగుట వింతా!
ఉంగరంబు విడెమందూ-ను
పొంగుచు దొర దట్టియందు॥
మొహరు జేసినంతలోన-జగ
న్మోహనాంగులు సంతోషమున.

వ. ఇవ్విధంబునఁ బయికము చెల్లించి నిలుచున్న రామలక్ష్మ
ణులం జూచి తానీషా వారు తెచ్చిన పయికమును జూచి
యాశ్చర్యంబు నొంది యేమి తలంచుచున్నాఁ డనిన.

రాగము-శంకరాభరణము-రూపక తాళము.

ధనము: జూచినంత తబ్బిబ్బులాయెను తానీషాకును
కనువిచ్చి గర్జింప కక్కసమాయె శ్రీరామునకును॥

౧

ఆసనమిప్పించ యోచనపుట్టెను తానీషాకు-అతని
మోసపుచ్చి పోవ యోచనపుట్టె శ్రీరామునకు॥

౨

పన్నీరుగంధము పూయ మనసుపుట్టె తానీషాకు- ఇంత
సున్నమైన తీయ మనసుపుట్టకపోయె రామునకు॥

౩

పసిఁడిశాలువు గప్ప విశదముగాఁదోఁచె-తానీషాకు
ముసిముసి నగవుల మాటలాడఁ దోఁచె-రామునకు॥

౪

పతితపావనులని మతిలోనె తోచెను-తానీషాకు
మితిలేని పుణ్యాత్ముఁడితఁడని తోచె-శ్రీరామునకు॥

౫

రంగుగ నీకనైన రసీదు నిమ్మనె-తానీషాంశో
పొంగుచు నిమిషాన రసీదు వ్రాసిచ్చె-రామునకు॥

౬

రాతిరె రసీదు రాముఁడియ్యఁదలచె-దాసునకు
ఖ్యాతిగాను భద్రగిరి స్థిరమాయె-శ్రీరామునకు॥

తోహరం

రామచంద్రుఁ డార్లక్షులవరహాల్ రయమున నెంచకయిచ్చె
ప్రేమ మీఱ దానీష సలామని-పెంపుగ వెడలియువచ్చె
—ఇది వినరయ్యా

వ. ఇవ్విధంబునభక్తార్తిభంజనుండగుశ్రీరాముండుతమ్మునితో డం గూడి తానీషా యంతఃపురంబునఁ బైకము చెల్లించి రసీదంది రామదాసునకా రసీదునిచ్చుటకై తానీషాచందం బున రూపముదాల్చి చెఱసాలకు రా నుద్యోగించు సమ యంబున రామదాసు మేల్కని జాముప్రొద్దుండుటఁ గని యిదివఱ కద్దేవుండు తనకు సాక్షాత్కరించి రక్షింపక పోయెనని నిష్ఠురవాక్యంబుగా 'నద్రిజయుం బ్రహ్మాదుండు ను నిట్టి నిర్దయాత్ముండగు నీనామస్మరణం బొనర్చి యెవ్వి ధంబునం గృతార్థులైరో రామా' యని మొఱలిడు చున్నారు.

రాగము-కల్యాణి-రూపకతాళము.

ఆదరణ లేని నీ నామమంత్రజప
మద్రి జేమని చేసెరా రామా
అదె నీకు నామీఁద-ముద మొప్ప దయయున్న
నది దెలిసి మాట్లాడరా రామా   అద్రి॥

౧

పరమద్రోహివి నిన్ను-పతితపావనుఁడని
ప్రహ్లాదుఁ డెటు దలచెను ?
పరమపావని సీత-నడవికంపిన పాప
కర్మునకు దయ వచ్చునా ?   ఆద॥

౨

పరబ్రహ్మ మని-పరమేష్ఠి యే రీతిఁ
బ్రస్తుతి చేసెనురా ?
పరసతనక యిలను-భంగపఱచినవాని
వరలక్ష్మి యెటు మెచ్చెరా? రామా॥   ఆద॥

౩

ఎన్నఁగా శబరియెం-గిలి భక్షణముచేసి
నట్టి వ్యభిచారి వీవు
నిన్ను నమ్మఁగ రాదు-నిను దైవమనరాదు
నిజమూ నామాటలు రామా॥   ఆద॥

౪

ఆదరణలేని నీ-నామమంత్రంబనుచు
నాడితి నిను దూఱితి

ముద్దుమాటలు గాని-మూర్ఖవాదము గాదు
మురహరా నను గావరా॥ ఆద॥
ముద్దు మో మిటుచూపి-ముద మొప్ప రక్షించు
భద్రాద్రి పరిపాలకా!
వద్దురా కృప నేలు-రామదాసునిమీఁద
వైరమా? చలమ రామా! ఆద॥

మ. అతికాంతిన్వ్యఁడ వీవు; నిక్కముగ నత్యాపన్నుఁడన్నేను;నీ
మతిలోనించుక జాలి పుట్టదిఁక నేమాడ్కి న్వేని జింతింతు? నే
గతియేత్రోవ జరింతునన్య మెఱుగం-గాంక్షించి నీప్రాపుచా
చ్చితి; నీచిత్త మదెట్లు వచ్చిన సరే-శ్రీభావనారాయణా!

వ. నీ వెట్టివాఁడవైనను నాకు నీకంటె నన్యులు లేరు గాన నీవె
నైన నా యెదుట సాక్షాత్కరించి ముచ్చట లాడవయ్యా
స్వామీ! యని యనుచున్నారు.

రాగము-నాదనామక్రియ-రూపక తాళము.

ముచ్చటైన నాడ వేమిరా-కోదండపాణి-
ముచ్చటైన నాడ వేమిరా?

౧

ముచ్చటైవ నాడ వేమి-ముదముతో మీ పాదములు
మఱువక యెల్లప్పుడునా-మదిని విడువక తలఁతు నేను॥ ము॥

౨

ఎందాక నే వేఁడుకొందు-ఏమి సేతీ వేళయందు
చెంత జేరితిని; నన్ను-చేపట్టుము మ్రొక్కెదను॥ ము॥

౩

పండ్రెండేండ్లాయె నేను-బందిఖానాలోనే యుండి
నల్లులచేత దోమలచేత-నలుగుచున్న దీదేహము ము॥

౪

చైత్రవైశాఖము లిపుడు-చెప్పతరముగాదె యెంతో
తహాస్సీలుసేయగ నాకు-జామీనైనా యెవ్వరు లేరు॥ ము॥

౫

తానీషగారు వచ్చి-తహాసీలు చేసెదరు
కాసులు పంపించి నన్ను-గరుణచే చెరవిడిపించు॥ ము॥

౬

నేనొక్కఁడన; మీకు-సుంత నాపై నెనరు లేదు
మాతల్లి సీతమ్మకైన-మనవిచెప్ప కేటుపోతివో॥ ము॥

౭

ఒంటరిగా నున్నా; నింటి-దగ్గర నెవ్వరు లేరు
జంటతో సీతాలక్ష్మణుల-వెంటనే కూడుక వచ్చి॥ ము॥

౮

వేసాఱు శ్రీభద్రాచల-రామస్వామి! నీ విప్పుడు
రామదాసుని చేపట్టి-రక్షింపకున్నావు తండ్రి॥ ము॥

శా. ఏరా జాలమునేయఁగాఁ దలఁచినావే మోతలం పైనఁగా
నీరా దీనుల నేఁచ నీకు సరిగానే తోఁ, చెఁ గాబోలు; నె
న్నోరూపంబులు సేయు నీమహిమ-లేనుర్విగా నున్న ని
న్నారా తాతయగారిముద్ర యెటులై నందప్పదన్నారురా
రారా నాకభయప్రదాన మిడరా-రామా మహీజాపతీ!

వ. రామదాసుగారు సీతానాథునిం గూర్చి 'నన్ను రక్షింపకున్న భవత్పితృమాతృకళత్రభ్రాతకులం దప్పినవాఁడ వగుదు' వని యానఁబెట్టుచున్నారు.

రాగము-పున్నాగరావళి-ఆదితాళము.

రక్షించు దీనుని-రామ రామ నీ-రమణితోడు-నన్ను
రక్షింపకున్నను మీతండ్రి దశ-రథ రాజుతోడు॥

౧

అరుదు మీఱఁగ విభీషణుని బ్రోచితి-వల్ల నాఁడు-అట్లు
కరుణింపకున్న మీతల్లి - కౌసల్యాదేవితోడు॥

౨

గిరిగొన్న ప్రేమ సుగ్రీవుని బ్రోచితి-వల్ల నాఁడు-అట్లు
సిరులియ్యకున్న మీ కుల-గురువులైన వసిష్ఠుతోడు॥

౩

అలికులవేణి యహల్యాశాపము పాపి-తల్ల నాఁడు-అట్లు
కలుషములన్నియు బాపకున్న ల-క్ష్మణునితోడు॥

౪

పాపాత్ముఁడైన యక్రూరునిఁ బ్రోచితి వల్ల నాఁడు-అట్లు
నెపములెంచక కృపఁజూడకున్న మీ-వింటితోడు॥

౫

వదలక నీమీఁద నేనాసలు పెట్టి-వలసె నేఁడు-భద్రా
చలరామదాసుని నేలకున్న నీపా-దములతోడు॥రక్షించు॥

క. కరినేలింది వాలిక్కి- ద్రౌపదికి గోకల్మెచ్చి యిచ్చింది ద
బ్బఱ కాకాసురునిం గటాక్షమునఁ జేపట్టిం దబద్ధంబహో!

శరణన్నట్టి బగవానితమ్మునికి రాజ్యంబిచ్చుట ల్లల్ల ! యీ
త్తఱి నన్నేలిన నిక్క-'మీకథ లనంతా! భావనారాయణా!

వ. అని యివ్విధంబునందూఱి లోకనాథుండగుసీతానాథుండు
రక్షింపకయున్న మిక్కిలి వగచి భక్తుండుగావున దన్నుం
దెలియక యజ్ఞానకృతంబున'స్వామీ! నినుదూఱితినాయప
రాధంబు సహించి రక్షింపుమని కీర్తింపుచున్నారు.

రాగము-కాంభోజి-అటతాళము.

ఆన పెట్టితినని ఆయాసపడవద్దు-రామచంద్రా-నా
పామరత్వముచేత-బతిమాలుకొనియెద రామచంద్రా॥

౧

తామసింపక నన్ను దయతోడఁ గృపఁజూడు-రామచంద్రా
తడయక మీతల్లి దండ్రి యానదీఱె-రామచంద్రా॥

౨

సేవకునిగఁ జేసి చేపట్టి రక్షించు-రామచంద్రా
చెలువుగ సీతాదేవి యానదీఱె-రామచంద్రా॥

౩

కోరిక దయచేసి కొదువలు దీర్పవే-రామచంద్రా
కొమరొప్ప మీ కులగురువులయాన దీఱె-రామచంద్రా॥

౪

నెనరుంచి నామీఁద నిరతము ప్రోవుము-రామచంద్రా
వినయముగా సౌమిత్రి-యానదీఱెనయ్య-రామచంద్రా॥

౫

వేడుకమీఱఁగ వేగ రక్షింపుమో-రామచంద్రా
జోడుగ భరతశత్రుఘ్నులయానదీఱె-రామచంద్రా॥

౬

జంటగ మీ వెంట-బంటుగ నేలుము-రామచంద్రా
తంటలేక మీ-వింటియాన దీటై-రామచంద్రా॥

౭

ఆదరింపుము నన్ను-అడియేఁ దాసుఁడ-రామచంద్రా
వాదేల రామదాసుని బ్రోవుమింక శ్రీ-రామచంద్రా॥

వ. ఇవ్విధంబున నానలుదీర్చి విసంబుగొని జీవంబువిడిచి హరిం జెందెద; నెన్నిదినంబులున్నను మరణంబునిత్యంబగుటం జేసి యీరీతి నేలకాలంబు గడపవలయున నిదృఢనిశ్చయుండయి శరీరపరిత్యాగంబునకు ముందుగా నాముని హృదయస్థునిం జేసి సమస్తోపచారంబులం బూజించెదంగాక యని మానస పూజానియమము సేయుచున్నారు.

రాగము - ధన్యాసి - ఆదితాళము

రామరామ శ్రీరామా రామా
రామా యనరాదా-మనసా
కామితఫలదుండగు శ్రీసీతా
కాంతుని గనరాదా-మనసా॥ రామ॥

౧

నలినభవామరపరివేష్టితు ధ్యా
నము సేయఁగరాదా-మనసా
బలుఁడౌ రాముని రారమ్మని యా
వాహన సేయరాదా-మనసా
సలలితముగ రఘువరునకు సింహా
సన మీయఁగరాదా-మనసా

వెలయఁగ పాద్యము శ్రీభద్రాచల
విభున కీయరాదా—మనసా రామ॥

౨

ఆదిత్యార్చితుఁడగు రామున కీ
వర్ఘ్యం బీయదారా—మనసా
వేదవేద్యునకు నాచమనంబును
వేగ నీయరాదా—మనసా
నాదసురూపున కర్థి మెయిని స్నా
న మొనర్పఁగరాదా—మనసా
పాదార్చిత భూవిభున కద్భుత
వస్త్రము లీరాదా—మనసా రామ॥

౩

భూతనయాధిపునకు నీ వుపవీ
తం బివ్వఁగరాదా—మనసా
ఖ్యాతిగ దశరథసుతునకు మేల్ శ్రీ
గంధం బీయరాదా—మనసా
కేతికిసుమములు జాజులు నర్పణ
చేసెద మనరాదా—మనసా
శ్రీతులసీదళములు గొని యాశ్రిత
పోషుని కీరాదా—మనసా రామ॥

౪

కపిలఘృతంబున ధూపదీపములు
గావింపఁగరాదా—మనసా

నృపసత్తమునకు దీపారాధన
నిపు డియ్యఁగరాదా—మనసా
తపసులపాలిటివానికి నైవే
ద్యముసేయఁగరాదా—మనసా
కృపణవినోధికి తాంబూలంబులు
నిపుడె యివ్వరాదా—మనసా రామ॥

౫

నృత్తగీతవాద్యమ్ములనాతని
తృప్తి సేయరాదా—మనసా
చిత్తజజనకుని మత్తత లేకను
హత్తియుండరాదా—మనసా
మెత్తనిశయ్యాయు మేలగుదిండ్లును
మెప్పుగ నీరాదా—మనసా
యెత్తటినైనను మఱువక శ్రీహరి
భక్తి సలుపరాదా—మనసా రామ॥

౬

రాముఁడు కొలువై యుండెడి వేళ ప
రాకు చెప్పరాదా—మనసా
రామునినామము నేమఱకెప్పుడు
నోమి తలఁపరాదా—మనసా
రామ రఘుగ్రామణి సీతాహృ
త్కామద యనరాదా—మనసా
శ్రీమద్భద్రాచలధామా—శ్రీ
రామా యనరాదా—మనసా॥ రామ॥

ఉ. శ్రీదము లాశ్రితావన విశేషవినోదము లాగమాంత స
మ్మోదము లబ్జజాద్యమర ముఖ్యమనఃకమలార్చనాంతరా
హ్లాదము లార్తరక్షణమహత్త్వ పటుత్వ సమస్త శిష్ట క
ష్టాదములౌ దలంపుమనసా హరిపాదములాశ్రయింపుమా!'

వ. ఇవ్విధంబున మానసనియమనంబును చేసి రామదాసుగారు మానసపూజ నిట్టులు సేయుచున్నారు.

రాగము - కాంభోజి - జంపెతాళము.

'సకలేంద్రియములార-జరుగ సమయము గాను
సద్దుసేయక యుండరే
ప్రకటముగ మాయింట-పండుగై జానకీ
పతిపూజసేయు వేళ-మీరు సక॥

౧

నిరతమును పదునాల్గు-భువనములు కుక్షిలో
నిర్వహించెడి స్వామిని
ఇరవుగను నా హృదయ-కమల కర్ణికమధ్య
మున భక్తినుంచికొనియు
శరణాగతత్రాణ-బిరుదుగలిగిన తండ్రి!
గరుణింపు మని వేడుచు
నరసింహదేవునకు-పంచామృతస్నాన
మొనరించు వేళ మీరు సక॥

౨

తళుకుతళుకున ముద్దు-గులుకుజిగి కుందనపు
నిలువుటంగియు దొడిగి వే

అలరు ఘుమఘుమఁ బరిమ-ళించు వనమాలికా
హారములు మెడను వేసి
లలితకౌస్తుభముఖ్య-దివ్యరత్నముల చో
క్క-పుతాళి మెడను వేసి
అలదయాపర విగ్ర-హునకు భుజకీర్తులును
హరికి సవరించు వేళ-మీరు సక॥

౩

పదియాఱువన్నె బంగరుశాలుదట్టి కట్టి
విదియచందురుని గేరు
నుదుటఁ గస్తురినామమును దిద్ది తామరస
సమమృదు పదములందు
కదిసి మువ్వాలు పాదసరము లందెలు ఘల్లు
మన పొంకముగను నుంచి
అదట నొడ్డాణమును మొలనూలు ఘంటలు
హరికి సవరించు వేళ మీరు సక॥

౪

కౌమోదకీశంఖ చక్రనందక శార్ఙ్గ
కార్ముకాంచిత కరముల
శ్రీమించు కనకంపు హురుమంజి ముత్యాల
చిలికికడియము లమరిచి
ప్రేమ చక్క-నివ్రేళ్ల ముద్దుటుంగరములను
ప్రియమొప్ప వీనులందు
మామనోహరునకు వజ్రముల మకరకుం
డలము లమరించు వేళ మీరు

౫

శిరమునను శతకోటి సూర్యులను మించు భా
సురకిరీటము ధరించి
హరిపాదకమలములకును మంచి స్వర్ణంపుఁ
బువ్వులను పూజచేసి
యురుధూపదీపనైవేద్యతాంబూలాది
సకలోపచార మొసఁగి
సరసభద్రాద్రీశునకు రామదాసుండు
సాష్టాంగ మొనరించువేళ మీరు' సక॥

వ. ఇవ్విధంబున దేహేంద్రియప్రపంచంబుల మఱచి తన్మయత్వంబున రామదాసుగారు మానసపూజ గావించుచుండఁ జెఱసాలకు వచ్చి శ్రీరామలక్ష్మణులు రామదాసునిఁ జూచుట యెటువలె ననఁగా.

రాగము - నాదనామక్రియ - చాపుతాళము.

రామదాసుని జూచిరీ రామలక్ష్మణులు రామ॥

౧

రామలక్ష్మణులు-రాజుకు రూకలు
తామే యొసఁగియు-దయతో వచ్చి

౨

పరమభక్తుని-చరణయుగ్మమున
బరువుగ వేసిన-యిఱుకుసంకెళ్లను
ఇరువదివ్రేళ్లను-బెరిగిన గోళ్లను
వెరవుగ నాతని-శిరము వెండ్రుకలు

మఱి జడలును బడి-కరమున సూత్రము
పొరలిన గాత్రము-సెఱలో డగ్గఱ
గరళముంచుకొని-హరిహరి యంచును
ఎఱుక లేక యే-ధరఁ బవళించిన॥ రామ॥

3

అన్నదమ్ములా-పన్నరక్షకులు
పన్నగానుగో-పన్నయున్నతీ
ర్లన్నియు మది గని-కన్నుల నీరిడి
అన్న లక్ష్మణా-తిన్నగ లోపల
విన్నసువునఁజని-గిన్నె విషంబును
మన్ననఁగలిపియుఁ-గన్ను మొఱఁగి రా
వన్నా యన యా-పన్నగాంశజుఁడు
గ్రన్ననఁ జేరఁగఁ-జెన్నలరుచు హరి॥ రామ॥

౪

గిరిని భమగు కరి-మురియుచు సరసికి
సరగునఁ జని జల-మరుదుగఁ ద్రావియు
తిరిగెడుతఱి మక-రిని గని చరణము
దురుసుగ నొడిసిన-కరికరి నొందుచు
కరి 'హరి హరి' యని-పరిపరి విధముల
మొఱలిడ విని కర-మరుదుగ సరగున
నరిగి మకరిశిరో-హరణమొనర్చియు
నఱమర లేక యె-కరి నేలిన హరి॥ రామ॥

౫

ధర సుగ్రీవుఁడు-మఱి వాలికి తా
వెఱచి వేగ తన-పురము విడిచి బలు
మఱుఁగుగా నతఁడు-తిరుగఁగా నపుడు
సరగున నాతని-వెఱవకు మని చని
హరిహయపుత్రునిఁ-బరిమార్చియు నా
హరిరాజ్యంబును-గరుణ నొసఁగి య
త్తఱిఁ గాచినటు-లుర గేశుండౌ
వర లక్ష్మణుఁడను హరి గోపాలుఁడు' ||రాము||

తోహరా.

గజపతిఁ బ్రోచిన ఘనుఁడౌ రఘుపతి-గరళపుగిన్నెను వేగ
నిజదాసునికది దెలియక ముందుగ-నిలపయి ద్రోసెను బాగ
రసీదు చేకొని తానిష చందము-రాముఁడు వేషముదాల్చెఁ
వశీకృతుండౌ గోపన యుండిన-బందిఖానకడ నిలిచెన్.
రామలక్ష్మణులు గోపనభక్తికి-రయమున మెచ్చిరి వేగ
ప్రేమను 'రామదాసా' యనుచును-పేరిడి పిలిచిరి బాగ.
'రామదాస! మీ బాకీపైకము-రానాయె నిది వినుము
ప్రేమతో నిచ్చెదనిపుడు రసీదును ప్రియముతోడఁ జేకొనుము'
ఇటు ప్రియవచనము చెప్పి రసీదును-నిచ్చె రామదాసునకు
బటుతరముగ నా రామలక్ష్మణులు-పయనమైరి నెలవునకు.
ఈతీరంతర్ధానము కాఁగా-నిట్లని గోపన యెంచెఁ
సీతేశుఁడు చేసిన కార్యంబని-చిత్తమందు ధ్యానించెఁ.
—ఇది వినరయ్యా

వ. ఇవ్విధంబున భక్తవత్సలుండగు శ్రీరామచంద్రుడు లక్ష్మణసహితుండయి నిజదాసుండగు గోపన్నయొక్క శ్రమము నివారణ మగుటకుం దగిన కృత్యంబు లొనర్చి యంతర్హితులయినమీఁద రామదాసుగా'రీయమానుషకృత్యంబు లొనర్చుటకు నీకంటె సమర్థులెవ్వరును లేరు. నీ మాయ యిట్టిదని తెలిసి వక్కాణించుటకు బ్రహ్మేంద్రాదులకుం దరంబుగాదు. నే నెంత వాఁడను. కాఁబట్టి నన్ను జడుండని విడనాడక కాపాడుము, సీతామనోనాయకా!' యని వినుతి సేయుచున్నారు.

రాగము - కళ్యాణి - అటదాళము.

ఏమయ్య రామ బ్ర-హ్మేంద్రాదులకునైన
నీమాయ దెలియ వశమా?
కామారివినుతగుణ-ధామ కువలయదళ
శ్యామా నను గన్నతండ్రీ రామా॥ ఏమ॥

౧

సుతుఁడనుచు దశరథుఁడు-హితుఁడనుచు సుగ్రీవుఁ
డతి బలుండనుచుఁ గవులు
క్షితినాథుడనుచు భూ-పతులు కొలిచిరిగాని
పతితపావనుఁడనుచు-మతిఁ దెలియ లేరయిరి॥ ఏమ॥

౨

చెలికాఁడనుచుఁ బాండ-వులు విరోధివటంచు
నల జరాసంధాదులు
కలవాఁడవని కుచేలుఁడు నెఱిగిరి గాని
జలజాక్షుఁడని నిన్ను-సేవింపలేరయిరి॥ ఏమ॥

3

నరుఁడవని నరులు తమ-దొరవనుచు యాదవులు
వరుఁడనుచు గోపసతులు
కరివరద భద్రాద్రి-పురనిలయ రామదాస
పరమాత్ముఁడని నిన్ను-భావింపలేరైరి॥ ఏమయ్యా॥

చ. హరునకు నవ్విభీషణున కద్రిజకుం దిరుమంత్రరాజమై
కరికి నహల్యకున్ ద్రుపద కన్యకు నార్తిహరించు చుట్టమై
పరఁగినయట్టి నీ పతిత-పావననామము నాదుజిహ్వపైఁ
దరముగ నుండఁ జేయఁగదె-దాశరథీ! కరుణాపయోనిధీ!

వ. ఇవ్విధంబున రామదాసుగారు శ్రీరాముని మహిమను వర్ణనంబు సేయుచుఁ దన్మయత్వంబున నుండునప్పుడు.

ద్విపద

అంతటఁ దానీష - యదరుచు లేచి
చింతగూరిన మది - సేదదేర్చుచును
బువ్వుబోణిని జూచి-'పొలఁతిరో వినుము
ఎవ్వరో వచ్చిన-దెఱుఁగలేనైతి;
నెఱిగి యుండితినేని-యిప్పుడే వారి
చరణాంబుజంబులు-సరగునఁ బట్టి
కరమర్థిఁ బూజించి-కరుణ వడయుదును;
పరమాత్ములని నేను భావింపనైతి!
మనుజులఁబోల రా-మహితాత్ము లరయ
లోకపాలకు లిట్లు లోలతగాను
వైకుంఠమందుండి వచ్చిరా నేఁడు

తాళుఁ డుంచననైతిఁ; దనరఁగా నిపుడు
వేళ గాదననైతి; వెంగలి నైతి;
వ్రాసి యిచ్చెద రసీ దో సాధులార!
వాసి మీఱఁగఁ దెలవాఱగా ననుచు
నననైతి నేఁ; జాల నపరాధి నైతి;
నను నేమనందు నో నలినయతాక్షి!'

వ. అని మఱియు నేమని యనుచున్నాఁడు.

రాగము - కన్నడ - ఏకతాళము.

కల నిజమాయెనే-ఓ కలికిరో వినవే॥ కలనిజ॥

౧

చూపున బాలు రే-సొగసైన రౌతులే
రేపున రారే యో-రాణి మహమ్మదులే కల॥

౨

నా మదిలోన-నరులనఁగా రే
ఈ మహిలో నే-నెఱుగనివారే కల॥

౩

పురుషులు చూడఁగ-పురాణ పురుషులే
మర్యాద లేదే-మహానుభావులే కల॥

౪

దాసజవానులే-జాతి కబీరులే
వాసవ వినుతులే-వారిజనేత్రులే కల॥

౫

భద్రాద్రివాసులే-భవ్యవిభాసులే
భద్రాత్మరామదాస-పాలిత విలాసులే కల॥

రాగము_ఆనందభైరవి_ఆదితాళము.

తెలియక నే మోసపోతిని-
దేవుం డని తెలియనైతిని తెలి॥

౧

నలినాక్షి వినవె కే వలమగు శ్రీభద్రా
చలధాము లయిన శ్రీరామలక్ష్మణుల ని
శ్చలముగ వివరింపనైతిని నిశి
వేళలో ద్వారమందున
తలుపు గొట్టుచుఁ బిల్వఁగా సామాం
న్యులని నే నెంచుకొంటిని॥ తెలి॥

౨

రక్షించుమని వేఁడనయితిని-ద్రవ్యా
పేక్ష గల్గినవాఁడ నైతిని
తత్క్షణమున వా రా-ర్లక్షుల వరహాల్ని
ర్లక్ష్యముగ నొసఁగిన సాక్షాత్కా-రులను
పక్షమున కరుణాకటాక్ష-వీక్షణాలంకార దానవ
శిక్ష సజ్జనపక్షభువన-రక్ష నను రక్షించు మని నే తెలి॥

3

కనకాసన మీయనైతిని-క
మ్మనిగంధముఁ బూయనైతిని
ధనముఁ జూచి మోహమున తబ్బిబ్బైతిని
మనమున నతఁడాది-దేవు డనుచు భక్తి
వినయపూర్వకముగఁ బొగడుచు-మనమున శ్రీపాదపద్మము
నెనరుమీఱఁగ పట్టుకొనిన-న్నేలుకొమ్మనియడుగనైతిని తె॥

౪

పసిఁడిసాలువుఁ గప్పనై తిని-మంచి
పన్నీరు నేఁ జల్కనై తిని
విశదముగా లంక-వేగమె కృపతోను
దశకంఠానుజునకు-మసలక నొసఁగియు
శశిముఖి సీతతో-భద్రాచలమున
వసియించి వేడుక-వసుధలోపల రామ
దాసుని బోసఁగ-నేలిన రామచంద్రుని. తెలి॥

తోహరా.

అని తనసతితో దహాతహాపొందుచు నపుడు తెల్లవాఱఁగను
గాని తెమ్మనె నా రామదాసుని గొలువున కతిరయముగను.
ఆ మాటలు విని యతిరయంబునను నక్కన మాదనగారు
రామదాసుని దగ్గఱఁబోయియు రయమున నిట్లన్నారు.
'ఇరవుగ నీకై రామలక్ష్మణులె యీ గోల్కొండకు వచ్చి
యాఱులక్షల పయికము సరిగా నఱలేకయె చెల్లించి.
రశీ దందుకొని వెళ్లిపోయిరఁట రాత్రివేళనే వారు
విశదముగా మిమ్మును దెమ్మనెను వేగమె తానిషగారు'
అనియిటు దెల్పుచుగాళ్ల గొలుసులను నతిరయమున దీయించి
కనకపుపల్లకిలో నిడి తెచ్చిర కడు సంభ్రమమున మించి.
కొలువులోనఁ దానీషా గొబ్బున గోపన్నను దాఁజూచె
నిలిచియె తన చెయ్యెత్తి సలామని నీవెధన్యుఁడని మెచ్చెన్.
—ఇది వినరయ్యా

౫. ఇట్లు కొలువుకూటంబునకు వచ్చిన గోపన్నగారికిఁ దగినమ
ర్యాదలు చేసి తాను సర్కారుపయికము చెల్లించినందుక

యి వారి కియ్యవలసిన రశీదు రాత్రికాలంబున రామదేవుని చేత నిచ్చి యుండియు విస్మృతి నొంది రశీదు తీసికొనుట కయి రామదాసుగారిని వేడుకొనుచున్నారు.

రాగము - సౌరాష్ట్రము - ఆదితాళము.

'రామదాసుగారూ రండీ
రశీ దందుకొండీ
ప్రేమ మీఱ శ్రీరామలక్ష్మణులు
తామే ధనమంతయు చెల్లించిరి రామ॥

౧

ఎంత పుణ్యమతివో యీశ్రమ-నెట్లు సహించితివో
ఇంతవాఁడవని-యెఱుగక చేసితి
వంతముంచకుము పరమదయాళో రామ॥

౨

తప్పు లెన్నఁబోకు-ఇఁక మీయప్పు దీఱె నూను
కుప్పఁబోసి ధన-మప్పగింపకయె
తెప్పపాటునను జెప్పక పోయిరి రామ॥

౩

కానసైతి మున్ను-ఇంతటి-ఘనుఁడవనుచు నిన్ను
మాను చలము కృప-మదిలో నిడి స
మ్మానముగా నను-మఱువక ప్రోవుము రామ॥

౪

తురకజాతి నయ్యు-నేను తుచ్ఛబుద్ధినైతి
నరహరి భక్తుఁడ-వని నినుదెలియక
పరిపరివిధముల-బాధలు పఱిచితి రామ॥



శ్రీరామ లక్ష్మణులు తానీషావేషధారులై బంది ఖానాలో నుండు గోపన్నకు రసీదు నిచ్చుట.

౫

రామదాసవనుచు-తెలియక రవ్వచేసినాఁడ
ప్రేమ భద్రగిరి-ధాము లైన శ్రీ
రామలక్ష్మణుల-కేమి కటాక్షమొ. రామ॥

తోహరా

రామదాస వని రంజన సేయక-రచ్చలఁ బెట్టితి నేను
నీమహిమను శ్రీరాములవారిని - నీక్షించితి నీదయను.
అనియిటుతానిష రామదాసుని-నతిశయముగ బ్రార్థింపన్
వినుధన్యుఁడనీవనుచు తానిషకువిహితము దాసుఁడుచెప్పెన్.
—ఇది వినరయ్యా

వ. అని యివ్విధంబునం బ్రార్థనపూర్వకంబుగా విన్నవించు
చున్న తానీషాను జూచి గోపన్నగా రిట్లనుచున్నారు.

—రామదాసు తానీషాల అభినందనము—

రాగము - నాదనామక్రియ - రూపక తాళము

౧

రా. 'ధన్యుఁడవు తానీషా నీవు-నన్ను
గన్నయ్య పదములు కనులఁగన్నావు॥
నిన్నటిరాత్రిరి వారు-వచ్చి
యెన్నిముచ్చటలాడి-యేమే మన్నారు
ఎన్నెన్ని వేఁడినవారు-నీవు
పుణ్యమూర్తివి గనుక-పొడసూపినారు॥

తా. ధన్యుఁడవు గోపన్న నీవు-మా
దాశరథికి నిజ-దాసుఁడై నావు
సామాన్యుఁ డని యెంచుకొంటి-నేను
పామరుఁడై మిమ్ము బాధింపుచుంటి ధన్యు॥

౨

రా. ఏమి పూజలు చేసినారు-మా
భద్రగిరి-ధాముల మీరు
ప్రేమతో సేవించినారు (శ్రీ)
రాములకృప గల్గి రంజిల్లుఁ డీరు
తా. పైకము దీసుకపొండి-మీ భద్రా
చలరామదాసులై పట్టమేలండి
అయిన దెల్ల వేఁడుకొండి-మీరు
అనుదినము రాముల నర్చించండి॥ ధన్యు॥

౩

రా. ఏటిమాటలు పలికెదరు-నా
కేటికి రాజ్య మీయిలలోనే మీరు
మేటిజన్మ మెత్తినారు-మీ
సాటివార లెవ యీ జగంబున లేరు
తా. భద్రాచలము నెప్పటికి రామ
భద్రున కిచ్చితి బాగుగ వినుమీ
ముద్రనిశానీల్ చేకొనుమీ-(శ్రీ)
భద్రాద్రివర రామదాసుఁడై మనుమీ॥' ధన్యు॥
వ. అనిన రామదాసుగా రేమనుచున్నారు.

రాగము - నాదనామక్రియ - ఆదితాళము.

'దరిసెనమాయెను-(శ్రీ)రాములవారి — దరి.

౧

దరిసెనమాయెను-ధన్యుఁడవైతివి
యురమునందు సిరి-మెఱయుచున్నవాని॥ — దరి॥

౨

విభుశంభులకు యోగి-ప్రభులకునైనను
అభిముఖుఁడై యాన-నముఁజూపనివాని॥ — దరి॥

౩

కండక్రొవ్వునఁ దనుఁ - గనని తల
చెండెదనని కోదండమెత్తినవాని॥ — దరి॥

౪

పరమభక్తుల కిల సిరులొసంగెదనని
కరమున దాన కం-కణము గట్టినవాని॥ — దరి॥

౫

స్థిరముగ భద్రా-చలరామదాసుని
సరసి ప్రోచెదనని-బిరుదు దాల్చినవాని.' — దరి॥

వ. అనిన విని తానీషా రామదాసుగారితో నేమనుచున్నాఁడు

తోహరా.

ఎంతో యిడుమలఁబెట్టితి నిఁక నన్నిక్షమింపుము నీ కృపను
వంతుగ రాములు తెచ్చినవరహాల్ వడిగను జేకొమ్మ నెను
భద్రాచలమును నిప్పుడునిచ్చెద బాగుగ మాన్యముగాను
ముద్రనిశానితో యిస్తాంచేకొను ముదముతో చెల్ జీ యనెను.

తానిష చెప్పినమాటలు విని యా తఱిరామదాసుఁడనెను
మానముతో మము విడిపించినదే మాకిది లక్షలు అనెను
ఇచ్చినమాన్యము వరహాలన్నియు నింపుగ రఘుపతికనెను
నిచ్చలు భక్తితో రాములమఱువకు నీవుధన్యుఁడనిచనెను.
—ఇది వినరయ్యా

వ. ఇట్లు తానీషాగారు రామదాసుగారి ననేక విధంబులం బ్రార్థించి రామలక్ష్మణులు తనకుఁ జెల్లించినయారు లక్షల వరహాలును విశేష వస్త్రాభరణంబు లొసంగినం బుచ్చుకొని పరివార జనంబులతో భద్రాచలంబునకుం బోవుచు రామకీర్తనంబు లెట్లు చేయుచున్నాఁ డనిన.

శా. శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనోనాయకా
గారుణ్యాభయదానహస్త వరదా కాకుత్స్థవంశోద్భవా
దారిద్ర్యాంధతమిస్రసంతాపహరణా తత్త్వాబ్ధిచంద్రోదయా
రారానామదిలోనివసించికృపతో రక్షింపరా మ్రొక్కెదన్

రాగము - నాదనామక్రియ - ఆదితాళము.

నిను నమ్మియున్నవాఁడరా—ఓరామా

౧

నిను నమ్మియున్నవాఁడ ననుఁ బరులవేఁడనీక
మన్ననచేసి పాలింపవే—ఓరామా॥ నిను॥

౨

గతిమాలి వ్రతముచెడు టేకాని యుండేమి సుఖము
వెతఁ బొందంగఁ జాలనే—ఓరామా॥ నిను॥

౩

మానము వీడి కసు—మాలపుపొట్టకొఱకై
మానవుల వెంబడింతునే—ఓ రామా॥ నిను॥

౪

సతతము రక్షించు చతురత నీ కున్నప్పుడు మదిఁ
జంచలింప నేటికే—ఓరామా॥ నిను॥

౫

సతతము శ్రీభద్రాద్రిరామదాస
పతివై నన్నాదరింపవే—ఓరామా॥ నిను॥

సీ. సకలభూతవ్రాత సంఘవిధ్వంసంబు
రామతారకమంత్రరాజ మరయ
సకల రక్షోవీర జాల నిర్మూలంబు
రామతారకమంత్రరాజ మరయ
సకల పురాణాది సన్నుతతత్త్వంబు
రామతారకమంత్రరాజ మరయ
సకలతీర్థామ్నాయ సారసంగ్రహవేది
రామతారకమంత్రరాజ మరయ

తే. సకల మునిజనచిత్తాబ్జ సారభృంగ
మైన శ్రీరామనామంబు ననుదినంబు
స్మరణ గావింపఁగల్గును సత్ఫలంబు
రామ! తారక! దశరథరాజతనయ!

వ. ఇవ్విధంబున రామదాసుగారు మార్గము పట్టి పోవుచుండఁ గొంతదూరంబునకు భద్రాచలంబుగోపురంబు దృగ్గోచరం బగుటయు సంతసంబున దాని నిట్లని వర్ణింపుచున్నారు.

రాగము - ఆనందభైరవి - ఆదితాళము.

'కలియుగవైకుంఠము-భద్రాచల
నిలయము సేవింతము॥
అలివేణులార! మీ-రానందముగ వేగ
విలసితమైనట్టి వేడుకఁజూడరె॥ కలి॥

౧

కాంచనసౌధములూ-వానికి-కెంపు
మించిన దూలములూ-వజ్రములు చె
క్కించిన స్తంభములూ-పగడములని భ్ర
మించగ ద్వారములూ
అంచయాన మతి-యెంచ లేనుగదె
మంచి పచ్చలు గూ-ర్పించిన వాకిండ్లు॥ కలి॥

౨

బంగారుగోపురములూ-కోనెలలు వె
లుంగు మాణిక్యములూ భేరీమృ
దంగాదినాదములూ-భాగవతుల సం
గీతపు కీర్తనలూ
రంగైన కల్యాణ-రత్నమంటపముల
శృంగార మేమని-చెలియా విన్నవింతు॥ కలి॥

౩

తీరైన పురవీధులూ-సొగసైన కో
నేరు సోపానములూ-సకలఫల
తరువు లుపవనములూ-అంచుల ఋషి
గంధర్వావాసములూ

సరసిజాక్షి! వినవె-సరిలేని గోదా
వరిస్నానమున సంపత్కరమై యొప్పినది కలి॥

౪

చక్కని స్త్రీపురుషులు పట్టణమందు
పిక్కటిల్లఁగ-వింతలు బ్రాహ్మణులు
మక్కువతోఁ జేసెడి పూజలు-వేదశాస్త్ర
తార్కిక వైష్ణవులు
గ్రక్కున వారిని కన్నులఁజూచిన
నెక్కువైన పుణ్య-మేమని తెల్పుదు కలి॥

౫

రామాత్ములాడఁగనూ-సీతను గూడి
హేమపీఠమునందునూ-పూర్ణ కళలు
మోమున వెలుగఁగనూ-పరివారములు
ప్రేమతోఁ గొలువఁగను
ప్రేమతో భద్రాద్రి-రామదాసుల నేలు
స్వామి శ్రీకోదండ-రాము నివాసము కలి॥

౨. ఇవ్విధంబున స్తుతియింపుచు మార్గమునుబట్టి పోవుచుండఁ గొందఱు చోరులీతండు హైదరాబాదు తానీషావద్దనుండి శ్రీరాముల కైంకర్యంబునకై విశేషద్రవ్యంబు గొనిపోవుచున్నవాఁడని యడ్డగించుతఱిఁ రామదాసుగారు చోరులు వచ్చినసడి యెఱింగి తంబుర చిటితాళంబుల ధరించి రాముఁడే దైవంబని నమ్మియున్నవాఁడుగాన నీ చోరులచే నాపద

రాకుండఁగ నను నీ స్థలంబునఁ జేర్పు' మని రామకీర్తనంబు నెటుల చేయుచున్నారనిన.

రాగము_ఆనంద భైరవి_ఆదితాళము.

'పాహి రామప్రభో_పాహి రామప్రభో
పాహి భద్రాద్రివై దేహి రామప్రభో॥ పాహి॥

౧

శ్రీమన్మహాగుణస్తోమాభిరామ మీ
నామకీర్తనలు వర్ణింతు రామప్రభో!
సుందరాకార మన్మందిరోద్ధార సీ
తేందిరా సంయుతానంద రామప్రభో॥ పాహి॥

౨

ఇందిరాహృదయారవిందాధిరూఢా
ఇందిరాకార సానంద రామప్రభో!
ఎందునేఁ జూడ మీ సుందరానందముల
కందునో కన్నులిం-పొంద రామప్రభో॥ పాహి॥

౩

పుణ్యాచారిత్రలావణ్యాతారుణ్యగాం
భీర్యదాక్షిణ్య శ్రీ రామచంద్రప్రభో!
కందర్పజనక నాయందు రంజిలి సదా
నందుండవై పూజలందు రామప్రభో॥ పాహి।

౪

విందుగాఁ జెవులకు న్విందుగా నీ కథల్
కందుగా మిమ్ము సొంపొంద రామప్రభో!

వందనము చేసి మును-లందఱును ఘనులైరి
విందమైనట్టి గోవింద రామప్రభో॥ పాహి॥

౫

బృందారకాదిప-ద్బృందార్చితపదార
విందసందర్శితానంద రామప్రభో!
తల్లివి నీవె మా తండ్రీవినీవె మా
దాతవునీవె మా భ్రాత రామప్రభో॥ పాహి॥

౬

పల్లవాధరలైన గొల్లభామలఁగూడి
యుల్లమలరఁగను రంజిల్లు రామప్రభో॥
మల్లరంగంబునం దెల్ల మల్లులఁ జీరి
యల్లకంసుని జంపు మల్లరామప్రభో! పాహి॥

౭

కొల్లలుగ నీమాయ నెల్లి విరియఁగఁజేయ
సల్లాపమునఁ గ్రీడ సల్పు రామప్రభో!
తమ్ముఁడు నీవు పార్శ్వమ్ములంజేరి వి
ల్లమ్ము లెక్కిడి నిల్చు టిమ్ము రామప్రభో॥ పాహి॥

౮

క్రమ్మఁగొని శాత్రవులు హుమ్మనుచు వచ్చెదరు
ఇమ్మైన బాణము ల్చిమ్ము రామప్రభో!
రమ్ము నాకిమ్ము యభయమ్ము నీపాదముల్
నమ్మినానయ్య శ్రీరామచంద్రప్రభో॥ పాహి॥

౯

కంటి మీశంఖము గంటి మీచక్రమున్
గంటి మీపాదము ల్గంటి రామప్రభో!

వింటి మీమహిమ నెన్నంటి తమ్ముఁడు నీవు
జంట రారయ్య నావెంట రామప్రభో॥ సాహి॥

౧౦

మేము మీవారమైనాము రక్షింపు మ
న్నాము జాగేల శ్రీరామచంద్రప్రభో!
నా మనోవీథిపైఁ బ్రేమతో నుండుమీ
భూమిజాసహిత జయ రామచంద్రప్రభో॥ సాహి॥

౧౧

మీమహత్త్వంబు విన్నట్టి మనసందుఁ బ్రే
మంబువేమఱుఁ బుట్టు స్వామి రామప్రభో!
ఏమిరా యన్న మీ కేమి నేరమ్ముచే
సేము గాకున్న దూషేమి రామప్రభో॥ సాహి॥

౧౨

శ్యామలం సుందరం-కోమలం జానకీ
కాముకం త్వాం భజే రామచంద్రప్రభో!
కామితార్థమ్ము లిచ్చే మహత్త్వమ్మును
నా మొఱాలించు నా స్వామి రామప్రభో॥ సాహి॥

౧౩

కామితప్రదుఁడవై ప్రేమతో రక్షించు
స్వామి సాకేతపురి రామచంద్రప్రభో!
అన్న రావన్న నీకన్న నా మీఁద నెవ
రున్న వారేరి నా యన్న రామప్రభో॥ సాహి॥

౧౪

నిన్నె కాకను వేఱు-యన్యులంగాన సఁ
గన్న తండ్రీవు మా యన్న రామప్రభో!

వెన్నదొంగిలి తిన్న చిన్న కృష్ణమ్మ ని
న్నెన్నఁగా వశమె రాజన్య రామప్రభో॥

౧౫

ఎన్నెన్నొ జన్మముల నెత్తఁగాఁజాల; నిఁక
నిన్నె నెమ్మదిని వర్ణింతు రామప్రభో!
ఎన్ని విధములనైన నిన్నె నమ్మినవాని
మన్నించి దయచేయుమన్న రామప్రభో॥ పాహి॥

౧౬

పన్నగాధిపశయన భావనాతీత సం
పన్న నామనవి వినవన్న రామప్రభో!
ఏటివాక్యంబు మీ సాటిదైవంబు ము
మ్మూటికిని భువి లేదు మేటి రామప్రభో॥ పాహి॥

౧౭

పాడుదును మిమ్ముఁ గొనియాడుదును మోదమున
వేఁడుదును నన్ను గాపాడు రామప్రభో!
వేఁడుకోఁగానె నీ జోడుకాఁడును నీవు
కూడి రారయ్య నాతోడ రామప్రభో॥ పాహి॥

౧౮

నేఁడు నాకోర్కు లీడేరఁగాఁ జేసి కా
పాడరా కరినేలుజాడ రామప్రభో!
మూఁడు మూర్తుల కాత్మ మూలమై చెన్నొంది
నాఁడవని శ్రుతుల విన్నాఁడ రామప్రభో॥ పాహి॥

౧౯

చూడుమీ భక్తులను గూడుమీ రిపుల గో
రాడు మీ విల్లె గోవింద రామప్రభో!

పుండరీకాక్ష మార్తాండవంశోద్భ వా
ఖండల స్తుత్య కోదండరామప్రభో॥ సాహి॥

౨౦

కుండలిశయన భూమండలోద్ధరణ పా
షండజనహరణ కోదండరామప్రభో !
నిండు దయతోడ నా యండఁ బాయక యు నీ
వుండి కాపాడు కోదండరామప్రభో॥ సాహి॥

౨౧

జాతకౌతూహలం సేతుకృత్వా రమా
పూత సీతాపతే! ధాత రామప్రభో !
పాతకులలో మొదటి పాతకుఁడ నావంటి
పాతకుని కాచు టే-ఖ్యాతి రామప్రభో॥ సాహి॥

౨౨

భూతనాథునివిల్లు ఖ్యాతిగా ఖండించి
సీతఁ గైకొన్న విఖ్యాత రామప్రభో !
పూతనాకల్మషోద్ధూతనా శత్రు సం
ఘాతనా సీతాసమేత రామప్రభో॥ సాహి॥

౨౩

జాతినీతులు లేక భూతలంబునఁ దిరుగు
ఘాతుకులఁ బరిమార్చు నేత రామప్రభో !
ఎప్పుడుఁ గంటికిఁ ఱెప్పవలెఁ గాచి స
న్నొప్పుగాఁ గావు మా యప్ప రామప్రభో॥

౨౪

ఏదయా నీదయా యో దయాంభోనిధీ !
యూద లేదయ్యె నామీఁద రామప్రభో !

మోదమున నీవు నన్నాదుకోవయ్య గో
దావరీతీర భద్రాద్రిరామ...॥ పాహి॥

౨౭

సీదుబాణంబులను నాదుశత్రుల బిట్టు
బాధింపకున్నా వదేమి రామ...!
ఆదిమధ్యాంతబహిరంతరాత్ముఁడ వనుచు
వాదింతు నే జగన్నాథ రామ...!

౨౮

చాలదే మీపదాబ్జాతములసాటి వదు
నాల్గు లోకంబులును గూడి రామ...!
ఏల యీలాగు జాగేలచేసెదవు మ
మ్మేలుకోవయ్య మాపాలి రామ...! పాహి॥

౨౯

పాలువెన్నయు ముచ్చిలించితంచు యశోద
కోలఁగట్టిన మాయ జాల రామ...!
కొల్లలుగ వేపల్లె పల్లవాధరలతో
వల్లిబిల్లిగను రంజిల్లు రామప్రభో! పాహి॥

౩౦

వాలి నొక్కమ్మునను గూలనేసిన శౌర్య
శాలియగా నిను దలఁతుఁ జాల రామప్రభో!
మేలోర్వలేక బలు జాలిఁ బడి తిరుగు దు
ర్జాలమును భేదింపు మయ్య రామప్రభో! పాహి॥

౩౧

సాలభంజకల నిర్మూలంబు చేయఁగాఁ
జాలితివి గోపాల బాల రామప్రభో!

తాళవృక్షము లొక్కకోల ధరఁగూలంగఁ
దూలనేసిన బాహుశాలి రామ...! పాహి॥

౩౦

శిలయైన యాయహల్య శ్రీపాదములు సోకి
నెలఁతయై మిమ్ము మదిఁ దలఁచె రామ...!
వినవయ్య మనవి గైకొనవయ్య తప్పులం
గనకయ్య సమ్మతి గ్గొనుచు రామ...!

౩౧

దానధర్మంబులుఁ దపజపంబులును నీ
నామకీర్తనకు సరి రావు రామ...!
మానావమానములు మరిచి నీవై యుండ
నీయెడను జింత మా కేల ? రామ...! పాహి॥

౩౨

జ్ఞానయోగాభ్యాసములను నుండెడివారి
కానందమయుఁడవైనావు రామ...!
భానువంశమునందు మానవాధిపుఁడవై
దానవునిఁ బరిమార్చినావు రామ...! పాహి॥

౩౩

అణురేణుపూర్ణ మా హృదివాస నామనవి
విను దేవదేవకీతనయ రామ...
మాన్యమై యాశ్రితవదాన్యమై సుజనస
మ్మాన్యమై వెలుఁగు మూర్ధన్య రామ...! పాహి॥

౩౪

నిత్యమై సత్యమై నిర్మలంబైన యా
దిత్యవంశోత్తంస మైనరామ...!

సేవ్యమై మీకథలు భావ్యమై సజ్జన
శ్రావ్యమై యుండునో దివ్య రామప్రభో! పాహి॥

౩౫

గట్టిగా నీవు నా పట్టుగా విహితమౌ
నట్టుగా మమ్ము చేపట్టు రామప్రభో!
దిట్ట యగు తాటకను గొట్టి వేగమె గాధి
పట్టియాగము గాచినట్టి రామప్రభో! పాహి॥

౩౬

చుట్టుకొని కాళింగుఁ డట్టహాసము సేయ
పట్టుకొని తలకెక్కినట్టి రామప్రభో!
సంతతము నన్ను రక్షింతు వని నమ్మి మి
మ్మెంతు నోజానకీకాంత రామప్రభో! పాహి॥

౩౭

పంతమున మీపాద చింతనము సేయ నా
వంతలన్నియు మాను టెంత రామప్రభో!
వింత గాదయ్య నే నింత నాఁ డాదిగా
పంతమున మిమ్ము భావింతు రామప్రభో! పాహి॥

౩౮

శాంతమూర్తివి రమాకాంతుండ వని చాల
సంతతంబును సన్నుతింతు రామప్రభో!
అక్షయంబైన నీ కుక్షిలో లోకముల
రక్షించితివి లక్ష్మివక్ష రామప్రభో! పాహి॥

౩౯

దంతివత్సల భక్త చింతామణివి విశ్వ
మంతయును నీవు రక్షింతు రామప్రభో!

పక్షివాహన శత్రువిక్షేపణా నన్ను
రక్షించు మోక్షప్రదాత రామప్రభో! పాహి॥

౪౦

రక్షింపు సజ్జనుల శిక్షింపు దుర్జనుల
వీక్షించి మముఁ గటాక్షింపు రామప్రభో!
రక్షకుఁ డవై జగద్రక్షణము సేయఁగా
రాక్షసుల శిక్షించినావు రామప్రభో! పాహి॥

౪౧

లక్ష్మీకటాక్షవీక్షణసుధావృష్టి మా
కక్షయంబుగఁ గటాక్షించు రామప్రభో!
రావయా యభయంబు లీవయా మా స్వామి
నీవ మా గతి దేవరాయ రామప్రభో! పాహి॥

౪౨

కావుకావుమటంచుఁ గాకాసురుడు రాఁగ
కాచి రక్షించినావయ్య రామప్రభో!
దేవదేవోత్తమా దేవేంద్రసన్నుతా
కావనే నన్ను శ్రీ రామచంద్రప్రభో! పాహి॥

౪౩

భావజజనక నా బాధలన్నియు మాన్పి
యే విధంబుననైన నేలు రామప్రభో!
శ్రీవైష్ణవులపాలి చింతామణివి చాల
సేవగైకొని కరుణసేయు రామప్రభో! పాహి॥

౪౪

భావమున మిము భక్తి సేవించు సుజనులకుఁ
గైవల్య మొసఁగు శ్రీ రామచంద్రప్రభో!

గోపాలబాలురను గూడి యావుల మేపి
యాపదుద్ధారకుఁడవైన రామప్రభో! పాహి॥

౪౫

నాపాలిశ్రీరామ భూపాలకా నన్ను
గాపాడవయ్య గోపాల రామప్రభో!
సారమై శౌర్యవిస్తారమా సుందరా
కార సద్భక్తమందార రామప్రభో! పాహి॥

౪౬

శరణాగతత్రాణ బిరుదాంకితంబైన
వరము నా కొసఁగు మేమఱక రామప్రభో!
శ్రీరామ నీనామ చింతనామృతపాన
సార మే నాదుమది గోరు రామప్రభో! పాహి॥

౪౭

చేరి మీ పాదపద్మారాధనము సేయఁ
గోరినానయ్య శ్రీరామచంద్రప్రభో!
ఘోరరాక్షసనగర హార విశ్వంభరా
భూరిగుణసాంద్రవిస్తార రామ...! పాహి॥

౪౮

మారీచమాయానివారశరసంధాన
నారుణేతనయావిహార రామ...!
పర వాసుదేవ యక్షయభక్తి మా కొసఁగి
యనిసి పోషింపఁగదవయ్య రామ...! పాహి॥

౪౯

పరధనంబుల పరవనిత నపేక్షించు
నగుల కబ్బునె మోక్ష మరయ రామ...!

కామాదిదుర్గుణస్తోమం బడంగ మీ
నామామృతమె దిక్కు స్వామి రామప్రభో! సాహి॥

౫౦

దుష్టులగు దానవుల నష్టంబుగాఁ జేయఁ
బుట్టితివి కౌసల్యపట్టి రామప్రభో!
కష్టపడినానయ్య పట్టాభిరామ నా
కిష్టసంపద లిచ్చి యేలు రామప్రభో! సాహి॥

౫౧

కేశవా యనిన భవపాశముల్బాలగు స
ర్వేశ కోటిశశిప్రకాశ రామప్రభో!
నారాయణా నీదు నామామృతంబు చేఁబుడు
పారణముసేయ దయసేయు రామప్రభో! సాహి॥

౫౨

మాధవా యనుచు సనకాద్యమునులు నిన్నుఁ గొల్తు
సాధుసజ్జనసదయాంభోధి రామప్రభో!
గోవింద గోవింద గోపాల కృష్ణ యని
గోపకులు గొనియాడు గోప రామప్రభో! సాహి॥

౫౩

విష్ణునా సర్వవర్ధిష్ణునా త త్ప్రభూ
యిష్ణునా నిర్మితం కృష్ణ రామప్రభో!
శ్రీధరా శ్రీకరా శ్రీనారసింహా గం
గాధరస్తోత్ర యానంద రామప్రభో! సాహి॥

౫౪

మత్స్యమై జలధిలోఁజొచ్చి సోమకుఁ ద్రుంచి
తెచ్చి వేదము లజున కిచ్చు రామ...!

కూర్మరూపమునొంది కొండ మూఁపునఁ దాల్చి
కూర్మితో నమృతంబుఁ గూర్చు రామప్రభో! పాహి॥

౫౫

వరాహరూపమున వసుధఁ గొమ్మున నెత్తి
సురల రక్షించు దాశరథి రామప్రభో!
శరణన్న ప్రహ్లాదుఁ గరుణించి రక్షింప
నరసింహమూర్తి వైనట్టి రామప్రభో! పాహి॥

౫౬

వామనత్వమున భూదాన మడిగియు బలిని
భూమిక్రింద నడంచి పొల్చు రామప్రభో!
పరశురాముఁడనంగ నరపాలకుల నెల్ల
నరసి పోరిగొన్న దాశరథి రామ...! పాహి॥

౫౭

శ్రీరామమూర్తివై యా రావణునితలల్
ధారుణిం బడఁ గూల్చినావు రామప్రభో!
హలధరుఁడవై ధరాస్థలిపాలకుల నెల్లఁ
బాలిపుచ్చి వెలుగు మా పాలి రామప్రభో! పాహి॥

౫౮

సిద్ధసన్మునిమనో బద్ధుండవై నీవు
బుద్ధుండవైతి ప్రబుద్ధ రామప్రభో!
కల్కిరూపముదాల్చి కలియుగంబున నీవు
వెలసితివి భద్రాద్రి నిలయ రామప్రభో! పాహి॥

౫౯

అవ్యయుడవైన నీ యవతారములఁ దలఁచి
దివ్యులైనారు మునులయ్య రామప్రభో!

శ్రీరామ నీనామ మే వేళ స్మరియింతు
స్వామి దయసేయు సంపదలు రామప్రభో! పాహి॥

౬౦

సర్పశేషశయాన యెప్పుడును నిను మఱవ
నొప్పుగాఁ బ్రోవు వరదప్ప రామప్రభో!
పట్టాభిరామ నిను బ్రభుఁడవని నమ్మితిని
కష్టపెట్టకను చేపట్టు రామప్రభో! పాహి॥

౬౧

పాహి శ్రీరామ నీపాదపద్మాశ్రయుఁడ
పాలింపుమీ భద్రశైల రామప్రభో!
పాహి రామప్రభో పాహి రామ...!
పాహిభద్రాద్రి వైదేహి రామప్రభో! పాహి॥

వ. ఇవ్విధంబున రాములంగూర్చి స్తుతింపుచుండ నా భక్తపరాధీనుండగు రాముండు దాసున కదృశ్యుండై ... ... రులం దఱుమఁగా వారు చనిరి. రామదాసుగా ... ... గ్రహంబని తలంచి 'నన్ను రక్షించినారు; ... ... వ్వరు స్వామీ!' యని స్తోత్రము సేయుచున్నారు.

రాగము—నాదనామక్రియ—ఏకతాళము.

'రాముఁడే గలఁడు నాపాలి శ్రీరాముఁడే గలఁడు
రాముఁడార్తివిరాముఁ డాహవ
భీముఁ డానందధాముఁడై న(శ్రీ)— రాము॥

౧

[illegible]ల్లని రూపు దాసులనేలు చల్లనిచూపు
ఉల్లమున రంజిల్లఁ గృపవెద
చల్లుచును విలసిల్లు సీతా—　　　　రాము॥

౨

తమ్ముఁడును దాను విల్లమ్ములు
దాల్చి దయతోను గ్రమ్మి యిరుపార్శ్వమ్ములను జేరి
నెమ్మి నీకు భయమ్ము లేదను—　　　　రాము॥

౩

[illegible] చిఱునవ్వు జిగి ముడివిడ జాఱు సిగపువ్వు
సొగసులుకు బంగారుతమ్ములను
గేరు పదమ్ముల దారి ననుజేరు—　　　　రాము॥

౪

[illegible]సేయకను రామదాసు
[illegible]యకను వెంట నంటి గేసు వేళను గృపతో
[illegible] చెప్పగాచుగతిఁ బ్రోచు　　　　రాము॥

[illegible] సేమని వేఁడుకొనుచున్నారు.

రాగము — సావేరి — ఆదితాళము.

ప్రత్యక్షముగా నను నీవేళ—బ్రతికించితివయ్యా
సత్యము సత్యము నీవేనా—దైవము సదయ రామచంద్రా॥

౧

ఝుమ్మను చీఁకటిలో వాన—ఝురఝుర గురియఁగను
ఇమ్మగు సొమ్ముల నిమ్మని కత్తిని—గ్రుమ్మఁదలఁపఁగాను
సొమ్మసిల్లుచును నాచిత్తమ్ము—సొలసి ఝల్లుమనఁగా
నమ్మఁదగిననా దైవము నీవని—నమ్మినందుకిపుడు॥ ప్రత్య॥

2

ఉబ్బలిలో దారి నెఱుఁగక త-బ్బిబ్బుగ నడువఁగను
అబ్బురముగ నాకు చోరులు-ముందుగ-నగపడి యొరదీయ
గొబ్బున వస్త్రముచే నాపైనిఁక-దెబ్బ వేయరాఁగా
అబ్బాయనక శ్రీరామాయని నే-అప్పుడు శరణంటి-ప్రత్య॥

3

అంత నహో వింతా-చోరుని-వంతు ఎంతో వింతా-
పంతము చెడియా-చోరులు పాఱిరి!-పరమ పురుష స్వామీ!
అంతట కడు వేగమున నేను-సుంత భయము లేకా
దంతిరక్షకా దాసపోషకా-దయగల నా స్వామీ! ప్రత్య॥

వ. ఇవ్విధంబునం బరమసంతోషభరితుండయి యానంద నృత్యంబు సలుపుచు భక్తిపరవశత్వంబున రాములం బొగడుచు భద్రాద్రియందుఁ బ్రవేశించి గౌతమీస్నానంబు గావించి యా గిరిశిఖరంబున వసించి జనుల కిష్టఫలంబుల నొసఁగునాస్ప సీతారాములం దలంచి యిట్లని యనుచున్నారు.

రాగము - కాంభోజి - ఆటతాళము.

'ఖమాలకాలమునకు శ్రీ-భద్రాచలేశునకు
పాదసేవకుఁడనైతీ!
అహాహా నాజన్మస-ఫలమాయె నేఁటికిని
అనుమానములు దీఱెనూ బహు॥
తల్లి గర్భమునందు-మలమూత్రముల మునిఁగి
ధరణిపై జన్మించితీ

కల్లలాడుచు పాప-కర్మముల కొడిగట్టి
కాపురుషులను జేరితీ-నీవేగతి బహు॥

౨

కోపుఁడను పాపుఁడను-గుణహీను డను నేను
క్రూరుఁడను కుత్సితుఁడను
రాపుసేయక నన్ను-రక్షింప దలఁచు శ్రీ
రామచంద్రుల భారము బహు॥

౩

అఖిలలోకంబులకు-నాధారమై యున్న
యాదిపురుషోత్తముండూ
సఖితోడఁ గూడిన-సమయమందునఁ జేరి
సన్నుతులు సేయఁగలిగె-కలిగె బహు॥

౪

రామదాసుని నేలు-మేలుకై శ్రీభద్రాద్రి
ధాముతై యుదయించిరీ
యేమి కొదవలు మనకు-నెఱుక గలుగఁగఁజేసె
నేహ్యాంబు లితర మెల్లా-కల్లా' బహు॥

వ. ఇవ్విధంబున సంతోషించుచు మఱియును నా రాముల
 చేమని కొనియాడుచున్నారనిన.

రాగము - కన్నడ - చాపుతాళము.

'హరిహరి రామ న-న్నఱమరఁజూడకు
నిరతము నీనామ-స్మరణ యేమఱను హరి॥

౧

దశరథనందన-దశముఖమర్దన
పశుపతిరంజన-పాపవిమోచన ॥హరి॥

౨

మణిమయభూషణ-మంజులభాషణ
రణజయభీషణ-రఘుకులపోషణ

౩

పతితపావన రామ-భద్రశైలధామ
సతతము శ్రీరామదాసుఁడనిన 'నేలు'॥ ॥హరి॥

వ. అని యివ్విధంబున నుతింపుచు రామదాసుగారు 'ఇన్నిదినంబులనుండి నిన్నాశ్రయించి యున్నాఁడఁగాన నీ దర్శనంబి'మ్మని కీర్తనము చేయుచున్నారు.

రాగము - అసావేరి - ఏకతాళము.

'రామా నీముద్దుమోముఁ-జూపరా సుందర రామా ॥
నీముద్దుమోము జూపరా రామా ॥
భద్రాచలధామా-త్యాగరాజనామా ॥ రామా ॥ ॥రామా॥

౧

నీముద్దుమోము నేఁ గంటిఁగా-నిన్ను
చాలా నెరనమ్మి యున్నానుగా-నే
నితరదైవముల వేఁడ బోనుగా-
విడువని బిరుదు గట్టుకొన్న నిన్నే కాని
యొట్టుపెట్టుకొంటి-నొప్పులకుప్పవంటి

౨

మురిపెంపుకొప్పుబిగి పీడఁగా_ఆణి
ముత్యాలసిరు లల్లల్లాడఁగా-లేమి
కినవయిన నడుమసియాడఁగా-అట్టె
[illegible]బిర వచ్చి మీ-పినతల్లి సుమిత్ర
స్థిరముగ కస్తూరి_తిలకము దిద్దిన॥ రామా॥

3

డాల్తైన వలెవాటు గుల్కఁగా-నింద్ర
నీలాల గుంపు సొంపు గుల్కఁగా-నిట్లు
హేలాద్రిబ్రహ్మమని పల్కఁగా-చిన్ని
బాలుఁడవయినట్టి జాబిల్లికూనవంటి॥ రామా॥

౪

ముక్కున ముత్తెమింపు మీఱఁగా-నుదుఁ
[illegible] బొట్టము ముద్దుగుల్కఁగా-జను
ముక్కున పాలధార లొల్కఁగా-ప్రేమ
[illegible] [illegible]మున వచ్చి-మీతల్లి కౌసల్య
[illegible] [illegible]జేర్చి పాలు-బాలుఁ జూపినయట్టి రామా॥

౫

ముద్దు గదురు నింపొందఁగా-మోద
మందించుచును లా-లింపఁగా-ముద్దు
లన్నా! రమ్మని దీపింపఁగా-సురలు
చెన్నుఁడే రాముఁడని-వినుతించ భద్రాద్రి
చెన్నుఁడ వయినట్టి-చిన్నారిబాలుఁడ॥ రామా॥

వ. ఈ తీరున స్తుతింపుచు రామదాసుగారు తానీషా యిచ్చిన వరహాలు జాగీరు ఫర్మానాలు శాల్వాలు భూషణంబులు మొదలయిన సమస్తంబును దీసికొని గృహంబునకుఁ బోవుటకు ముందు హృదయకమలనివాసుఁడగు రాముని నివాసంబునకుం జని సమర్పించి దర్శనం బొనర్చి రావలయునని వచ్చుచుండ, నా భద్రాచలమున నివసించు భక్తసమూహంబులు తంబుర చిటితాళమృదంగాదులగు గానసాధనంబులంగొని పరమాంతరంగభక్తుండగు రామదాసుగారిని దర్శించుటకయి గంధ పుష్ప తాంబూలఫలద్రవ్యంబులం గొని యెదురేఁగియాభక్తునకు ననురక్తి మీఱ ఆనందాఱును సాష్టాంగదండనమస్కారంబు లొనర్చిన, వారిం గూడుకొని నామకీర్తనంబులు పాడుచు భద్రశైలంబునకుఁ బోవుచున్నారు.

రాగము—పున్నాగవరాళి—ఆదితాళము

"జానకీరమణా కల్యాణగుణా—సజ్జనావన నిర్గుణా
ఓనామాలు వ్రాయఁగానే—నీనామమే తోఁచు జా॥

౧

ఎందు చూచిన నీదు-అందమే గానవచ్చె
ముద్దుమోమును జూచి-మునులెల్ల మోహించిరి జా॥

౨

దుష్టులు నిన్నుజూడ-దృష్టితాకును గాని
ఎన్నిజన్మాలెత్తిన—నిన్నే భజింపనీవే జా॥

౩

ముక్తినే నొల్ల నీదు-భక్తిమాత్రము చాలు
జాతి నాతిగఁ జేసె—నీతిరువడిగ లేగదా జా॥

నారదాదిమునులు—పరమందిరిగి దా
సత్యస్వరూపమున—ప్రత్యక్షమైనావు
భద్రాచలనివాస—పాలితరామదాస జానకీ

వ. ఈ గతి హరిదాసులం గూడుకొని పరమానందమున రామ
భజనము సేయుచు భద్రశైలశిఖరముం జేర నంతకుంబూ
ర్వమే యర్చకులు రామదాసుగారికిదర్శనంబొసంగుటకయి
గుడిబీగములు దీయించి సమస్తపూజాద్రవ్యములు నాయ
త్తము చేసికొని కాచియుండగాతానా రామదాసు గోపుర
ద్వారప్రవేశము చేయుచు నానందబాష్పములు దొరుంగ
'సంతతకాలంబునకు రాముల గనుంగొన గలిగెంగదా'యని
కీర్తనము చేయుచున్నా రెటువలెను.

రాగము — పంతువరాళి — ఆదితాళము.

'రామనామము పల్కవే—పాపజిహ్వా
రామనామము పల్కవే

౧

రామనామము నీవు—ప్రేమతోం బల్కిన
స్వామి యెల్లప్పటికి—కామితార్థము లిచ్చు రామ॥

౨

మతిలేనివారలెల్లా—సీతాపతిని
సతతము దలచినను
హితవుగ వారిపూర్వ—కృతములెల్ల మాన్పి
అతులితసామ్రాజ్యా—నంద మొందఁజేయు రామ॥

౩

సారసుందరరూపుని—వేసారకెపుడు
కోరి భజింపుము నీ
భూరికృతకల్మష—దోషములన్నియు
చేరనియ్యక కొట్టి—పాఱఁదోలెడి రఘు రామ॥

౪

దాసులను బ్రోచుచు—భద్రగిరి ని
వాసుఁడయి జగము లేలుచు
దోసములెల్లఁ బాసి—వాసిగధరలో రామ
దాసులహృదయని—వాసుఁడైన సీతా॥

వ. ఇవ్విధంబున మానసనియమనపూర్వకముగా స్తుతిఁ జేయుచు ప్రాకారప్రదక్షిణము సేయుచు ధ్వజస్తంభము కడ నిలువంబడి కీర్తనము సేయుచున్నారు.

రాగము - నాథనామక్రియ - ఆదితాళము.

భజరే శ్రీరామం హే మానస
భజరే రఘురామం

౧

భజరే రఘురామం భంజితసీమం(?) భజ॥
రజనిచరౌఘవిరామం రామం భజ॥

౨

వనరుహనయనం కనదహిశయనం
మనసిజకోటిసమానం నూనం

౩

తారకనామం దశరథరామం
శ్రీతులసీదళ శ్రీకరదామం ‖భజ‖

౩

శ్యామలగాత్రం సత్యచరిత్రం
రామదాసహృద్రాజీవమిత్రం'

వ. అని యివ్విధమున కీర్తనముం జేసి సాష్టాంగనమస్కారముఁ జేయుచున్నా రెట్లనిన.

శ్లో‖ 'హే రామ భద్రాశ్రయ హే కృపాళో!
హే భక్తలోకైక శరణ్యమూర్తే!
పునాతు మాం త్వచ్చరణారవిందం
జగత్పవిత్రం శరణం మమాస్తు‖' ‖భజ‖

వ. ఇవ్విధంబున ధ్వజస్తంభమువద్ద వందనంబొనర్చి రామదాసుగారు దాసులం గూడి ప్రాకారప్రదక్షిణం బొనర్చుచుఁ గీర్తనంబు చేయుచున్నారు.

రాగము – కన్నడ – ఆదితాళము

'రామ రామ రామ 'సీతా రామ రామ సీతా

౧

యేడి లేదా నామీఁద నింకనయిన దయ రాదా
పాదములను మ్రొక్కెద పలుమారును విన్నవించెదా ‖రామ‖

౨

తప్పులెంచఁబోకు నీకు గొప్పతనము చెల్లునా
ఎప్పుడు నిన్నే నమ్మితి తప్పక నన్ను రక్షించు ‖రామ‖

౩

యేల ప్రత్యక్షము కావయ్య యేమి సేతు రామయ్య
జాలము సేయకుమయ్య శరణంటి నిగదయ్య॥ ॥రామ॥

౪

ఎంత బలమొ నీదుమాయ యెన్నటికి తెలియదాయె
అంతరంగము తెలియదాయె ఆపదలు తొలఁగవాయె ॥రామ॥

౫

పతితపావనబిరుదు పాలించుకో మోస
పోకు మితరులను వేఁడ నీకు జగదీశ్వరా ఏల పరాకు॥

౬

నమ్మినేర్తు నిన్నే కాక నాచేత నేమౌ నీకృప లేక
మిమ్ములను వేడెదెందాక మీ నామ్మోప రాక॥ రామ॥

౭

ఇక్ష్వాకువంశమున పుట్టి యేమయ్యా నను జేపట్టి
రక్షింపవి దేటి న్యాయమో ఏ శరథుపట్టి॥ రామ॥

౮

భద్రగిరిధామ రామ పాదభక్తి వదలలేమా
క్షుద్రదైవములఁ గొలిచేమా చూడు మాదయ నుఱచేమా॥

వ. ఇవ్విధంబునఁ బ్రాకారప్రదక్షిణంబు గావించి గర్భగృహం బులోపలం బ్రవేశించి శ్రీసీతాలక్ష్మణసహితుండై నివసించి యున్న శ్రీరాములంజూచియానందపరవశుండై కన్నుల నానందబాష్పంబులు దొరుఁగ మైమఱచి మనంబును రామమూర్తియందు లీనంటుచేసి చిత్రించిన చిత్రంబుకైవడిఁ గొంతతడవు నిలిచి గద్గదస్వరంబున నిట్లని కీర్తించు చున్నారు.

రాగము - నాదనామక్రియ - ఆదితాళము

'కంటి నేఁడూ మా రాములఁ గనుగొంటి నేఁడు

౧

కంటి నేఁడు భక్త గణములపాలి మా
పంట భద్రగిరి నంటియున్నవాని॥ కంటి॥

౨

చెలువొప్పుచున్నట్టి సీతాసమేతుని
కొలువుదీరిన మన కోదండరాముని॥ కంటి॥

౩

కస్తూరితిలకము ఘననీలగాత్రము
కరుణారసము కురియు కండోయి గలవాని॥

౪

హారుమంజిముత్యాల సరములు మెఱయంగ
మురిపెంపుఁ జిరునవ్వు మోము గల్గినవాని॥

౫

ఘలుఘల్లుమని పైఁడి గజ్జె లందెలు మ్రోయ
తళుకుబెళుకు పాదతలము గల్గినవాని॥

౬

కరకుబంగరుచేల కాంతి జగము గప్ప
శరచాపములు కేల ధరియించు స్వామిని॥ కంటి॥

౭

ధరణిని శ్రీరామదాసుని రక్షించు
పరమపురుషుండైన భద్రగిరీశుని॥' కంటి॥

వ. ఇవ్విధంబునం గీర్తనంబుచేసి నిలువంబడియున్న రామ
దాసుగారికి రాములవారిదర్శనం బిప్పించుటకై యున్న

యర్చకులు రాములవారికిషోడశోపచారపూజలు గావించి, తులసీసహస్రార్చనంబుఁ జేసి ధూపదీపంబులొసంగి తీర్థతిరుమాలశఠకోపంబులు నా రామదాసున కొసంగిన నతఁడు శ్రీరాములనుగూర్చి యిట్లని కీర్తనము సేయుచున్నారు.

౧

శ్లో. 'శ్రీరామచంద్ర! కరుణాకర దీనబంధో!
సీతాసమేత! భరతాగ్రజ! రాఘవేశ!
పాపార్తిభంజన! భయాతురదీనబంధో!
పాపాంబుధౌ పతిత ముద్ధర మా మనాథమ్॥

౨


వందే రామ మనాదిపూరుషమజం వందే రమానాయకం
వందే హారకిరీటకుండలధరం వందేంద్రనీలద్యుతిమ్।
వందే చాపకలంబకోజ్జ్వలకరం వందే జగన్మంగళం
వందేపఙ్క్తిరథాత్మజంమమగురుంవందే సదా రాఘవమ్॥

౩

వందే శౌనకగౌతమాద్యభినుతం వందే ఘనశ్యామలం
వందే తారకపీఠమధ్యనిలయం వందే జగన్నాయకమ్।
వందే భక్తజనౌఘదేవవిటపిం వందే ధనుర్వల్లభం
వందే తత్త్వమసీతివాక్యజనకం వందే సదా రాఘవమ్॥

౪

వందే సూర్యశశాంకలోచనయుగం వందే జగత్పావనం
వందే పత్రసహస్రపద్మనిలయం వందే పురారిప్రియమ్।
వందే రాక్షసవంశనాశనకరం వందే సుధాశీతలం
వందే దేవకపీంద్రకోటివినుతం వందే సదా రాఘవమ్॥



గోపన్న శ్రీరామచంద్రుని దర్శించి ఆనందమొందుట.

౫

వందే సాగరగర్వభంగవిశిఖం వందే జగజ్జీవనం
వందే కౌశికయాగరక్షణకరం వందే గురూణాం గురుమ్।
వందే బాణశరాసనోజ్జ్వలకరం వందే జటావల్కలం
వందే లక్ష్మణభూమిజాన్వితకరం వందే సదా రాఘవమ్॥

౬

వందే పాండురపుండరీకనయనం వందేఽబ్జబింబాననం
వందే కంబుగళం కరాబ్జయుగళం వందే లలాటోజ్జ్వలమ్।
వందే పీతదుకూల మంబుదనిభం వందే జగన్మోహనం
వందే కారణమానుషోజ్జ్వలతనుం వందే సదా రాఘవమ్॥

౭

వందే నీలసరోజకోమలరుచిం వందే జగద్వందితం
వందే సూర్యకులాబ్ధికౌస్తుభమణిం వందే సురారాధితమ్।
వందే సాధకపంచకప్రహరణం వందే జగత్కారణం
వందే వింశతిపంచతత్త్వరహితం వందే సదా రాఘవమ్॥

౮

వందే సాధకవర్గకల్పకతరుం వందే త్రిమూర్త్యాత్మకం
వందే నాదలయాంతకస్థలగతం వందే త్రివర్గాత్మకమ్।
వందే రాగవిహీన చిత్తసులభం వందే సభానాయకం
వందేపూర్ణదయామృతార్ణవమహంవందేసదారాఘవమ్॥

౯

వందే సాత్త్వికతత్త్వముద్రితతనుం వందే సదానాయకం
వందే చారుచతుర్భుజం మణినిభం వందే షడబ్జస్థితమ్।

వందే బ్రహ్మపిపీలికాదినిలయం వందే విరాడ్విగ్రహం
వందే పన్నగతల్పశాయిన మహం వందేసదారాఘవమ్॥

వ. ఇవ్విధంబున శ్రీరాములవారిదర్శనంబొనర్చి పరమసంతోషంబున గృహంబునకుఁ బోవుటకై మరలి వచ్చునపుడు హరిదాసులం గూడుకొని భగవద్గుణానుకీర్తనంబుఁ జేయుచు వచ్చుచున్నారు.

రాగము - సౌరాష్ట్రము - ఆదితాళము.

రామచంద్రా నన్నే లేవో-రక్షించేవో నేనేమెఱుఁగా
నీచిత్తము నాభాగ్యము-నిన్నే నెఱ నమ్మితి॥

౧

భరతునివలెను నేను-పాదుకలు పూజింపనేర
కోరి లక్ష్మణునివలె-కొల్వఁగా నేరా
ఓర్పుతోను గుహునివలె-నోడ నడుపఁగా నేరను
నేర్పుతో నా వాలివలె ని-న్నెఱుఁగఁగా నేరా॥ రామ॥

౨

అంగదునివలె నేను-అడపమును పట్ట నేర
సంగరమున సుగ్రీవునివలె-సాధింప నేరా
గాలి పక్షివలె నేను-దాలిమిగ మోవనేర
బలిమితో హనుమంతునివలె-బడలనేరా॥ రామ॥

3

లీలతో శబరివలె-లాలించి విందిడనేర
మేలిమిగ సీతవలె-మెప్పించనేరా!

గజరాజువలె నేను-గట్టిగా మొఱపెట్టనేరా
విజయుని సతివలె నిన్ను-వినుతింప నేరా॥ రామ॥

౪

గుటిగా జాంబవంతునివలెఁ గోరి భజియింపనేర
చేరి విభీషణునివలె_శరణననేరా
పరఁగ జటాయువువలెఁ-బ్రాణము నే నియ్యనేర
తిరముగా నహల్యవలె కీ-ర్తింపగా నేరా॥ రామ॥

౫

నేను రామదాసులవలె-పూని మిము భజయింపనేరా
దీనుని రక్షించు భద్రా-చలరామ ధీరా॥ రామ॥

రాగము_మోహన_ఆదితాళము.

రామా సుధాంబుధి ధామా నాపై
నెందుకు దయ రాదురా?
వేమఱు వినయముతో-వివరించినా నాదు
విన్నపమూ వినవేమిరా ? రామ॥

౧

మక్కువ నేనెంత బ్రతిమాలుకొన్న నీ
మనసు కరఁగదేమిరా ?
నిక్కముగా తల్లివి-తండ్రివి నీవని
నెఱ నమ్మియున్నానురా॥ రామ॥

౨

దిక్కు నీవని యున్న దయఁజూడవింక మాకు
దిక్కెవ్వ రున్నారురా

యెక్కడ నున్నావో—నామొఱాలకించ
వింత పరాకేలరా॥ రామ॥

3

ప్రతిదిన ముదరపోషణ సేయుటే దొడ్డ
వ్రతమని తిరిగితిరా
మితిలేని ధనికులే-గతియని దినము నే
స్తుతిసేయ సాగితిరా॥ రామ॥

౪

సతతము మాయ సంసారము నమ్మి దు
ర్గతి నొందపాలైతిరా
పతితపావన! చాల—వెతనొంది వచ్చితి
గతి చూపి రక్షించరా॥ రామ॥

౫

నీపాదసేవ చేసే సజ్జనులకు నే
పాపము లంటవురా
తాపత్రయ వ్యథలు—మాన్పి నన్ను నీ
ధరిచేర్చి కావవేరా? రామ॥

౬

ఈపట్ల రక్షించి కాపాడకున్న నే
నెవరివాఁడ నౌదురా?
ఆపద్బాంధవ భ—ద్రాద్రిరామదాసుఁ
డనుచు నన్నేలుకోరా॥ రామ॥

మఱియు నా గిరిరాజంబు డిగ్గి రాజవీథులందు భక్తులం గూడుకొని భద్రగిరి శైలంబునకుఁ బ్రదక్షిణంబు సేయుచు రామదాసుగా రానందనృత్యంబు సలుపుచున్నా రెట్లనిన.

రాగము - వరాళి - రూపకతాళము

'శ్రీరాములదివ్యనామ-స్మరణసేయుచున్నఁ జాలు
ఘోరమైన తపములను-గోర నేటికే? మనసా!

౧

తారక శ్రీరామనామ-ధ్యానముసేసినఁ జాలు
వేఱువేఱు దైవములను వెదక నేటికే మనసా! శ్రీ॥

౨

భాగవతుల పాదజలము-పైని జల్లుకొన్నఁ జాలు
బాగుమీఱినట్టి యమృత-పానమేటికే మనసా! శ్రీ॥

౩

పరుస హింససేయకున్న-పరమధర్మమంతే చాలు
పరులను రక్షింతునని_పల్క నేటికే మనసా! శ్రీ॥

౪

దొరఁకొని పరులధనము-దోఁచకున్ననంతే చాలు
గుఱుతుగాను గోపురములు-గూర్ప నేటికే మనసా! శ్రీ॥

౫

పరఁగ దీనజనులయందు-పక్షముంచి తంతేచాలు
పరమాత్మునియందు ప్రీతి-పట్ట నేటికే మనసా! శ్రీ॥

౬

హరిదాసులకు పూజ-లాచరించినను జాలు
హరిని పూజసేతునన్నే-యుహామ దేటికే మనసా! శ్రీ॥

౭

జపతపోఽనుష్ఠానములు-చేసిరి మరాధులకై బుధులు
జగదీశుని దివ్యనామ-చింతకోసమై మనసా! శ్రీ॥

౮

చపలము లేక యేవేళ-చింతించే మహాత్ములకు
జపతపోఽనుష్ఠానములు-సేయనేటికే మనసా! శ్రీ॥

౯

అతిథి వచ్చి యాఁకలన్న-నన్నమిడినదే చాలు
క్రతువు సేయవలయుననెడి-కాంక్ష లేటికే మనసా! శ్రీ॥

౧౦

సతతము మా భద్రగిరి-స్వామిని నమ్మినఁజాలు
ఇతరమతములని యేటి-వెతలవేటికే మనసా!' శ్రీ॥

౫. లోకైకనాథుండగు శ్రీమన్నారాయణునిఁ గొల్వక జన్మ సాఫల్యంబు గాదని కీర్తించుచున్నారు.

రాగము - జంఝూటి - చాపుతాళము.

'నరహరిని నమ్మక-నరులను నమ్మితే
నరజన్మ మీడేరునా ?
చెఱకు లుండగ వెఱ్ఱి-చెఱకులు నమలితే
జిహ్వకు రుచి పుట్టునా మనసా॥ నర॥

౧

కాళ్ళు ఉండఁగ మోఁ-కాళ్లతో నడిచితే
కాశికి పోవచ్చునా ?
నీళ్ళు ఉండఁగ నుమ్మి-నీళ్లను ద్రింగితే
నిండుదాహము దీఱునా మనసా! నర॥

౨

బొమ్మ యుండఁగ కొయ్య-బొమ్మతోఁగలసితే
కోరిక కొనసాగునా ?
అమ్మ ఉండఁగ పెద్దమ్మను గోరితే
యర్థము చేకూరునా మనసా ! నర॥

౩

అన్నముండఁగ నాను-బియ్యము దినినంత
నాఁకలివెత దీఱునా ?
మిన్నలుండఁగ చిన్ని-కన్నెలఁ గలసితే
కామమువ్యథ తీరునా మనసా! నర॥

౪

క్షుద్రబాధలచే ను-పద్రవపడువేళ
నిద్ర కంటికి వచ్చునా?
భద్రగిరీశుని-భక్తిలేని నరుఁడు
పరమును గననేర్చునా మనసా!' నర॥

వ. ఈ తీరునఁగీర్తనంబు సేయుచు రామదాసుగారుస్వగృహంబునకు ముందు నిలువంబడి యిట్లని కీర్తింపుచున్నారు.

రాగము - మోహన - ఏకతాళము.

'మానసమా నీవు మఱువకుమీ- పెన్ని-
ధానము రామమంత్రానుసంధానము మానసమా॥

౧

సారపు గురుభక్తి మీఱకుమీ- నార
ఘోరపుటవిలో దూఱకుమీ-దరి

చేరని కోర్కుల కోరకుమీ—అయి
దాటింటి వెనువెంటఁ బాఱకుమీ—భ్రష్ట మానసమా॥

2

పరదైవతములకు మొక్కకుమీ—లోల
సరసిజముఖులకు దక్కకుమీ—ఘోర
నరకదుఃఖము లెల్లఁ బాయసుమీ—దా-
శరథి కథామృతము గ్రోలుసుమీ మానసమా॥"

3

చిద్రూపము వెలుగొందుసుమీ—అజ
రుద్రాదులకెల్ల విందుసుమీ—దా
రిద్ర్యవ్యాధికి మంచి మందుసుమీ—శ్రీ
భద్రాచల రామదాసపోషభక్త మానసమా॥

వ. ఇవ్విధంబున భగవద్దర్శనంబుచేసి నెమ్మదింజెంది రేయుం బవళ్లు రామదాసుగారు హరినామస్మరణంబుగావించుచు విప్రుల భోజనంబులఁ దృప్తులం జేయుచు పరమానందంబున నుండ, నచ్చట భద్రగిరియందు సీతాదేవి రాములం జూచి 'ఇట్టి యంతరంగభక్తుండగు రామదాసునకు దర్శనం బొసంగక మ్లేచ్ఛుఁడగు తానీషాకు దర్శనం బొసంగితి రిది కపటకృత్యం; బనాదిగా మీయందు నిత్యంబయ్యె నీటులు చేయుటకుఁ గతం బెఱింగింపుఁ'డనిన శ్రీరాముఁడు మొగంబునఁ జిఱునగ వంకురింప సీతాదేవి కిట్లనుచున్నారు.

—: తానీషా పూర్వజన్మ వృత్తాంతము :—

క. 'గంగానది యుత్తరమున
శృంగారంబై చెలంగు - శివునకు భక్తిన్

గంగాజలమున దినమును
మంగళస్నానంబు గడఁగి-మనుజుఁడుసేయన్.

క. దేవేంద్ర పదవిఁ జెందును
ధ్రువంబుగా ననుచుఁ బలుకు-దృఢవాక్యంబుల్
కోవిదుఁ డొక విప్రుఁడు విని
యావిధి నొనరించుచుండె-హాయన మెలమిన్.

క. ఒకదినము కొఱఁత గలనాఁ
డికఁ బరమేశ్వరుఁడు గలుగఁ డీయెడ ననుచున్
వికలముగఁ దలఁచి విప్రుం
డొక జలఘట మీశుతలను నొగిఁ బడవైచెన్.

ఉ. నిండి వెలుంగుమూర్తిఁగమ-నీయభుజంగమ రాజమండలీ
మండను నర్ధచంద్రపరి - మండితమస్తకుఁ జారుమల్లికా
పాండురవర్ణుఁ జండతర-భండను హేమగిరీంద్ర చారుకో
దండుమహేశుగంధగజ దానవఖండనుఁగాంచెముందటన్

వ. ఇట్లు ప్రత్యక్షంబైన యుమేశుఁ బలు విధంబులఁ గొని యాడఁదొడంగె.

రగడ.

జయజయ శంకర సాధువశంకర
జయజయ రిపుభట జయనాశంకర
శరణు నిరంజన సజ్జనరంజన
శరణు ప్రభంజన జగదవభంజన
పాహి పురాపహ బంధురవిక్రమ
పాహి యవిద్యా పంకరవిక్రమ

యచ్చుగ నిను దెలియవు తొలిచదువులు
మెచ్చిన నిత్తువు మేలగు పదములు
నీ కెవ్వరిపై నిల్వదు కోపము
లోకుల కింత దెలుపుదు ప్రతాపము
పరుఁడు స్వజనుఁడను భావవిభేదము
పొరయదు నీమది పూర్ణామోదం
బభవుని భవుని న్నమితదయాపరు
నభినుతింప బ్రహ్మాదులు నోపరు
ఖలుఁడ మదాంధుఁడఁ గలుషోత్కృష్టుఁడఁ
జలచిత్తుఁడఁ గడు జడుఁడ నికృష్టుఁడ
నే మిము పొగడఁగ నెంతటివాఁడను
స్వామీ! మదమటి శరణన్నాఁడను
నీ దాసుఁడ నిఁక నేరము లెంచకు
నా దుర్వృత్తి మనంబున నుంచకు
ఎఱుఁగక చేసితి నీ యపచారము
శరణన్నను గడచవదె విచారము
వలచితి నీసేవకుల మహత్త్వము
తెలిసితి నీయెడ దేవరసత్త్వము
నీ కను దెఱచిన నెగడును జగములు
నీ కనుమూసిన నిలువవు జగములు
ఇట్టి నీకు సరి యేనని హెచ్చితిఁ
బొట్టక్రొవ్వున పొగడఁగ వచ్చితి

నా గుణమెంచకే నను పాలింపుము
నీ గుణమెంచెద నీ వాలింపుము'

వ. అని యిట్లనేకప్రకారంబులఁ బ్రార్థించిన.

క. 'తామసమతి మ్లేచ్ఛుఁడవై
భూమండలిఁ బుట్టి దీవు భూమీశుడవై
సామజవరదునిదర్శన
మామెయి నీకబ్బు నాదుమన్నన గలుగున్.'

వ. అని యానతిచ్చి యంతర్హితుండైన

క. ఆతఁడు మ్లేచ్ఛకులంబున
భూతలమున జాతమొంది భూమీశుండై
ఖ్యాతిగ రాజ్యం బేలెను
ప్రీతిగ తానీష యనెడు పేరిల నిగుడన్.

వ. ఓ సీతా! అతనికి దర్శనంబు గలుగు నటులు పశుపతివరం బగుటంజేసి దర్శనం బొసంగితి; నిఁక రామదాసు పూర్వ జన్మవృత్తాంతంబు విను' మని యిట్లనియె.

శ్రీరామదాసు పూర్వజన్మవృత్తాంతము.

ఉ. 'పూర్వభవనంబునందుబహుపుణ్యములీతఁడొనర్చిభూసురా
శీర్వచనానుమోదితవిశేషవికాసితచిత్తపద్ముఁడై
శార్వరిచంద్రుపోల్కి నిలఁ జాలఁ బ్రసిద్ధికినెక్కి పేర్మితో
శర్వునిఁపూజసేయుచును శాసితదుష్కృతుఁడై చెలంగుచున్

శా. క్రీడానక్తతనొక్కకీరమునుదాఁగించిదక్షుఁడై తెచ్చి మేల్
జాడంబొల్పగుగూఁటనుంచి ఫలముల్సాల్యన్నముంబెట్టి యా

నీడాగారకులేంద్రముం బెనిచి బల్ నీతిజ్ఞుఁడై రామ యం
చాడన్నేరిపి చిల్కపల్కులకెదన్ జాలంబ్రియంబందుచున్.

సీ. ఉనికికతమున నీజన్మమునకు నాదు
భక్తియొదవెను జిల్క నిర్బంధపెట్టి
నందునను బంధిఖానల నొందవలసె
నిప్పుడా కర్మశేషంబు నీఁగె మగువ!

ఆ. ఆ కర్మశేష మిప్పటి
కీ కరణిం దీఱెఁ గాన నీతం డిఁక నా
కేకాంతభక్తుఁడై తుదిఁ
గోకస్తని! నాదుపదము గురుతుగఁ జేరున్.

వ. కావున నితం డింత ప్రయాసకు లోనయ్యె. 'అవశ్యమనుభో
క్తవ్యం కృతం కర్మ శుభాశుభం'' అనియున్నది గావునఁ
గల్మషములు శేషించి యుండెనేని నాకు పరమభక్తుఁ
డైనను జన్మాంకురకారి యగుటంజేసి యితనికి జన్మంబు
లేకుండఁ జేయుతలంపునఁ బూర్వజన్మకృతదోషంబుల
ననుభవింపఁజేసితి' ననియె; నంత భద్రాద్రియందు రామ
దాసుగారు ప్రతిదినంబును రామభజనంబు సేయుచు భక్తు
లతోడం గూడి రామనామప్రభావంబును వర్ణించు కీర్తన
లనిన.

రాగము - ధన్యాసి - చాపుతాళము.

'అబ్బబ్బా రామనామం అత్యద్భుతం
గొబ్బున నే భాగ్యశాలి కబ్బునో శ్రీరామ నామం ॥అబ్బ॥

౧

సారహీనసంసారసాగరమీఁదే - రామనామం
పాఱదోలు మున్నూటఱువది - భవరోగములన్నీ
చేరి పంచేంద్రియములన్ని - చేరక పోఁదోలునామం
ఘోరమైన యమదూతలను కొట్టెడి నామం॥ అబ్బ॥

౨

దినదినము జిహ్వా కింపై - తియ్యగా నుండేటి నామం
ధనకనకవస్తువులూ - దయసేయు నామం
అనలుకొనలు నెక్కను శ - మాభివృద్ధిచేయు నామం
తనువును రెండనుచూ మదిని—(?) తారకనామం॥ అబ్బ॥

౩

ముక్కంటిసతికి శాశ్వత — కీర్తి నిచ్చే రామనామం
యెక్కువైన వాల్మీకిఋషి — యెప్పుడనుష్ఠానం
ఒక్కసారి రామా యంటే ఓం భూస్స్వాహా పాపములన్నీ
మ్రొక్కి రెండు మాఱులంటే - మోక్షమిచ్చే రామనామం॥

౪

దగ్గఱ రాఁడు మన్మథుని - దవులనుంచు రామనామం
గొబ్బున మోహపాశములఁ దెగఁగోసేటి నామం
మబ్బుదూదికొండవంటి—మెయినిపుట్టిన పాపములన్నీ
అగ్గిమిణుగురువలె కాల్చునా రామనామం॥ అబ్బ॥

౫

కామక్రోధలోభ మోహ-గర్వమడఁచే రామనామం
స్వామి భద్రాద్రీశునితోడి—సద్గతినామం

నీమముతోఁ బలికితేను - నిత్యమోక్షపదవి నామం
రామదాసు నేలినట్టి-(శ్రీ) రామనామం॥' అబ్బ॥

వ. ఈ తీరున భాగవతవతంసులాలంకారుండు భజనంబు సేయు చుండ కొందఱు మూఢజనులు "గోవును జంపి చెప్పుల దాన మని చెప్పినట్లు ఇతండు రాజద్రోహంబు చేసి యీ రాతికి నలంకారము సేయ నేమిఫలంబు గాంచు" నని వీథు లం దనుకొనుచుండుట, గొందఱు హరిభక్తులు విని రామదాసుగారితోఁ దెల్ప నతం డిట్లనుచున్నాఁడు.

రాగము - బిలహరి - ఆదితాళము.

'ఎవరు దూషించిన నేమి - మెచ్చి
యెవరు భూషించిన నేమి?
అవగుణంబులు మాన్పి-యార్చేరా తీర్చేదరా?
నవనీత చోరుఁడు - నారాయణుఁ డుండ॥ ఎవ॥

౧

పిమ్మటలాడిన నేమి-మంచి-ప్రియములు పల్కిన నేమి?
కొమ్మరో రమ్మని కోరికలొసఁగెడి-సమ్మతి నాపాలి సర్వే
శుఁ డుండ॥ ఎవ॥

౨

వాసిపంతము మాకేల-వట్టి-వాదులతోడ పోరేలా
దూషించేవారితోఁ పలుమాఱు పొందేల-కాచి రక్షించెడి
ఘనుఁడు రాముఁ డుండ॥ ఎవ॥

౩

అపరాధముల నెంచువారు-మాకు-ఉపకారులై యున్నవారు
విపరీతచరితలు విచుచు నెల్లప్పుడు-కపటనాటక
ధారి కనిపెట్టి యుండగఁ ॥ఎవ॥

౪

వాసివన్నెలు సల్పనేల-మూఁడు-వాసనలను బ్రమయనేల
వాసిగ భద్రాద్రివాసుఁడై నిరతము-భాసురముగ
రామదాసుడై యుండంగ' ఎవ॥

ఇవ్విధంబున వారల నాశ్వాసించి యిట్టి జనులకు భగవ ద్భక్తి కలుగునటులనైనఁ దెల్పెదంగాక యని మృదంగాదిసాధనములు గొని సన్నాహమున పురవీథులందు హరి నామకీర్తనము చేయుచు 'నో జనులారా! నిఖిలభవరోగ హారంబగు నా రామజోగిమందు గొనుం' డని కీర్తనముఁ జేయుచున్నారు.

భాస్కరవిలసితవృత్తము.

'రాముఁడు నరుఁడని చూచి దురాచా
రాదినటనల జనులు మనరైరా
రాముఁడు గురుఁడని చూచి సదాచా
రాదినటనల బుధులు మనినా శ్రీ
భూమిని పరమపదంబు విచారిం
పుఁడు కనఁబడు తెలివిని దగ హృ
ద్ధాముని హరిని వినా యణుమా
త్రం బేమియు జగతిఁ గలుగదని చూడన్.

రాగము - నాదనామక్రియ - ఆదితాళము.

రామజోగిమందు కొనరే! - సామరులారా
రామజోగిమందు కొనరే!

౧

రామజోగిమందు మీరు - ప్రేమతో భుజియించినప్పుడే
కామక్రోధములనెల్ల - కడకు పాఱదోలు మందు॥ రామ॥

౨

మదమత్సరలోభములను - మాటలో నిలిపేటి మందు
గుదిగొన్న కర్మములను - గూడక యెడదోలు మందు॥ రామ॥

౩

కాటుకకొండలవంటి - కర్మము లెడఁబాపు మందు
సాటిలేదు జగమునందు - స్వామి రామజోగిమందు॥ రామ॥

౪

కోటిధనము లిత్తునని - కొన్నను దొరకని మందు
సాటిలేని భాగవతులు - స్మరణ చేసి తలఁచుమందు॥ రామ॥

౫

ముదముతో భద్రాద్రియందు - ముక్తిపొందించే మందు
సదయుఁడైన రామదాసు - సద్భక్తితోఁ గొలిచే మందు॥

వ. ఇవ్విధంబున సమస్తజనుల కాహ్లాదము సంధిల్ల నగము
శాంతస్వరూపుండయి రామదాసుగారు వర్తింపుచుండ
నా రాముల బ్రహ్మోత్సవాంకురార్పణదినంబగు చైత్ర
శుద్ధప్రతిపదాదిగా బ్రహ్మోత్సవంబు సాంగముగా పాంచ
రాత్రాగమోక్తప్రకారంబున జరిపించి సీతాకల్యాణంబునుం
గావించి బ్రాహ్మణులను భోజనంబులం దృప్తిఁ జెందించి

యవరోహణాదినంబునఁ గలశోద్వాసనంబును జేయించిన పిమ్మట నర్చకులా రామదాసునకు శ్రీశఠకోపమును తీర్థతిరుమాలలు నొసంగి గీత వాద్యములతో గృహమునకుఁ బంపునపుడు రామదాసుగారేమని కీర్తింపుచున్నారు.

రాగము - నాదనామక్రియ - ఆదితాళము.

ఆనందమానందమాయెను-శ్రీ
జానకీపతిస్మరణ సేయను నేఁ
డార్యులకృప మాకుఁ గల్గెను - ఇప్పు
డిరువైయే డిట నున్న-పరమాత్మునిఁ జూడగానె ఆనంద॥

౧

పరమభక్తి శ్రద్ధ గల్గెను-బహు
దురితజాలములెల్లఁ దొలఁగెను-పటు
రాగద్వేషములెల్ల వీడెను-ప్రబ్బె
రాజయోగంబున-రాజుఁ జూడగానె॥ ఆనంద॥

౨

పూర్వపుణ్యము లొనఁగూడెను-శ్రీ
పార్వతీజపమంత్ర మీడెను-ఆ
పూర్వకృతిని గనబడెను-పరమ
పావనమైన శ్రీహరి పాదసేవ గల్గె నేఁడు॥ ఆనందం॥

3

సామాన్యచెంతఁ జేరము-వట్టి
పామరజనుల నీకఁ గూడము-విషయ

కామరసబుద్ధుల వేఁడము-మాకు
హరినామస్మరణచేయు-భాగవతులే దిక్కు. ॥ఆనంద॥

౪

రామభక్తులఁ జేరఁగలైను-ఇతర
కామములెల్ల వీడఁగలైను-పర
భామలపయి భ్రాంతి దొలఁగెను-మేము
పరులు దోషములెన్న-నెదురాడము ॥ఆనంద॥

౫

ఇతరచింతన లేక చేయము-ఇతర
దైవములఁ గొనియాడము-ధరా
పతులకుఁ జిక్కి చింత సేయము-ఇన
కులచంద్రుఁడౌ భద్రా-చలరాముఁ గొలుతుము ॥ఆనంద॥

౬

భద్రాద్రిస్వామి మాకు దైవము-నేఁడు
క్షుద్రదేవతలను దలంపము-దా
రిద్ర్యములెల్ల మది నెంచము-భద్ర
గిరిరామదాసునేలు-పరమదయాళుఁడుఁగలఁడు ॥ఆనంద॥

వ. ఈ ప్రకారంబున రామదాసుగారు ప్రతిసంవత్సరంబును శ్రీరాములవారి బ్రహ్మోత్సవముఁ జేయుచు భగవత్కైంకర్యమునందు బ్రాహ్మణపూజనములయందు నాసక్తచిత్తుండయి యుండం గొన్నిదినంబుల కా రామదాసుగారికిఁ గాలునొప్పి కనుపించిన భద్రశైలంబునకుఁ బోయి స్వాములవారిదర్శనముఁ జేయుటకు శక్తి చాలక రామదాసుగారు విచారగ్రస్తులై యిట్లని చింతింపుచున్నారు.

రాగము - కాంభోజి - ఆదితాళము.

"ఎక్కడ కర్మము లడ్డపడెనో ఏమి సేతునే రామా
అక్కట! నాకన్నులనెప్పుడు హరిని జూతునో రామా॥

౧

ప్రకటమాయె పాప మెటులబాధకోర్తు రామా
సకలలోక రాజ్యపదవి సన్నుతింప రామా ఎక్క॥

౨

పృథివిలోన పూర్వజన్మ పూజ లింతేకా
వ్రతము గడుపవలయు విషయవాంఛ వదలక ఎక్క॥

3

మూడు నెలలాయె రాముని యందు నిల్వక
ఎన్నడిట్లుండి నేను నెఱుగ రాఘవా। ఎక్క॥

౪

కోరి భద్రాచలము రాముని కొలుతునంటిని
రామదాసునికో రెక్కలొసగి రక్షించుమంటిని॥' ఎక్క॥

వ. ఇవ్విధంబునఁ జింతించి రామనామస్మరణముఁ జేయు చున్నవాఁడే కృతార్థుండనియు, నటులు సేయని వాని జన్మము నిరర్థకంబనియుఁ జెప్పుచున్నారు.

రాగము . కల్యాణి - రూపకతాళము.

"రామ రామ యని నోట-రవ్వంత సేపైన
నియమము తప్పక మంచి-నీ బల్కనివాఁడు
మత్తుఁడూ మూఢచిత్తుఁడూ. రామ॥

౧

దేహ మశాశ్వతమని- తెలియక దుర్బుద్ధిచేత
సాహసమున సాధుజనుల-సంకటపెట్టితినాఁడు
పాతకీ-బ్రహ్మఘాతకీ రామ॥

౨

కండలు పెంచుచు నేను-దండివాఁడ ననుచు చాల
చండితనము గలిగి పరుల-దండను గొట్టినవాఁడు
నిక్కునా-భువిలో నెక్కునా ? రామ॥

3

మన్ననతో పిన్న పెద్దల-కన్నులఁ గానకను భాగ్య
మున్నదని గర్వమున-నన్నము పెట్టనివాఁడు
హీనుఁడూ-దుస్సంధానుఁడూ ! రామ॥

౪

ధనమెంతో కలిగియున్న-దానధర్మములుఁ లేనివాఁడు
హీనుఁడయ్యె భూమిలోను-మానుగ నన్నాళ్ళు బ్రతికిన
నేటికీ-తా ముమ్మాటికీ? రామ॥

౫

పరిపాటి తెలియకను-పరుల ద్రవ్యము హరించి
కరుణ లేకా పేదసాదల-కష్టము పెట్టితివాఁడు
తిట్టునా-తుదముట్టునా? రామ॥

౬

దూరభారము తెలియ లేక-దుర్బుద్ధి తలపోసి
మేరదప్పి పరులసతుల-మెల్లన సాగదేటివానికి
మోసమూ-చాలాదోసమూ! రామ॥

౭

స్నేహము చేసినవానికై-ద్రోహము చేసినవానికి
కుహకమున యమునిదూతలు-కులిశమునను మొండు
గోతురయా-కొఱతల వేతురయా! రామ॥

౮

రామదాసుని నేలినట్టి-ప్రేమతో శ్రీభద్రశైల
ధామసీతారామచంద్రుల-గామించి కొలువకున్నా
గొబ్బునా-మోక్షమబ్బునా ?' రామ॥

1. ఇవ్విధంబున రామనామమాహాత్మ్యంబు చెప్పి యప్పటికి నాకాళ్లనొప్పిబాధ విశేషమగుచుండఁగా రామదాసుగారు గర్భముఁజొచ్చినది మొదలు పడిన బాధలను దలఁచుకొని యిట్లని యనుచున్నారు.

రాగము_వరాళి_రూపకతాళము.

'అయ్యయ్యో నేఁజెల్ల యీ జీవునకు సుఖ
మయ్యెడలేదు గదా-జన్మాలు-ఎన్నెన్నో కలవుగదా॥

౧

చయ్యన రఘుకుల-సార్వభౌమ! యే
చందాన బ్రోచెదవో-రామయ్య॥ అయ్య॥

౨

వనజనాథునిమాయ-తెలియక నే వెఱ్ఱి
నగలఁ బొందుచునుంటిగా-కొన్నాళ్ళు
మును(?) చేసిన పాప-పుణ్యసంఘములచే
మునిగిఁ తేలుచునుంటిగా-కొన్నాళ్ళు

ఎనుబదినాల్గు ల-క్షల యోనులం దెల్ల
వేసరక పుట్టితిఁగా-కొన్నాళ్లు
అనయము నరకము—లనుభవించి స్వర్గ
మంతటఁ జొచ్చితిఁగా-ఓ రామ॥ అయ్యో॥

3

ఆలంబనము లేక - యాకాశమందున
నలసట నొందితిఁగా-కొన్నాళ్లు
మేలు దెలియఁగ లేక-మించు గోపలఁ జిక్కి
మినుకుచునుంటిఁగదా-కొన్నాళ్లు
ఈలాగు తా వచ్చి - మేఘమధ్యమునందు
నిడుములఁ బడుచుంటిఁగా-కొన్నాళ్లు
జాలినొంది సూర్య-కిరణములోఁ జొచ్చి
చలనము నొందితిఁగా-ఓ రామ॥ అయ్యో॥

౪

వర్షములోఁ జిక్కి—వసుమతిమీఁద నే
వర్తింపుచుంటిఁ గద-కొన్నాళ్లు
వరుస శేషసస్య-గతమయిన ధాన్యములు
వరలి వర్తించితిఁగా—కొన్నాళ్లు
పురుషుఁ డారగించు-నన్నముతోఁ డాసి
పొట్టఁ జేరి యుంటిఁగా—కొన్నాళ్ళు
వరనరుని రేతస్సు-వల్ల నాఁటిగన్న
నరకానఁ బడియుంటిఁగా-ఓ రామ॥ అయ్యో॥

౫

త్రిప్పుడు తిత్తిలోన–దినదినము ప్ర
వర్ధిల్లుచుంటిఁగదా–కొన్నాళ్లు
అప్పుడు మా తల్లి - యుప్పుపులుసు దిన
నంగలార్చుచుంటిఁగా–కొన్నాళ్లు
ఎప్పుడే నిందుండి–బయలు వెళ్లుదు నని
యెదురుచూచుచుంటిఁగా–కొన్నాళ్లు
చెప్పరానియట్టి–ద్వారములోనుండి
జననము నొందితిఁగా ఓ రామ॥ అయ్యా॥

౬

పొరలుచు దుర్గంధపు–పొత్తిలిలోఁ దగిలిఁ
పొదలుచునుంటిఁగదా–కొన్నాళ్ళు
పెరుగుచు బాల్యావ–స్థల కొన్ని దినములు
పరుగులాడుచుంటిఁగాఁ–కొన్నాళ్ళు
తరుణులతోఁ గూడి–మదమత్సరములను
తన్నుఁగనియుంటిఁగదా–కొన్నాళ్ళు
తరువాత దారపు–త్రాదిమోహముల
దగిలి వర్తించితిఁగా–ఓ రామా॥ అయ్యా॥

౭

తల వెల్లన దం–తము లూడి వణఁకుచు
తడఁబడుచుంటిఁగదా–కొన్నాళ్లు
[illegible] శ్రీ–[illegible] నెల్ల
తగిలి తిట్టుచునుంటిఁగా–కొన్నాళ్ళు

పిలిచిన రాని పెండ్లాము-బిడ్డలచేత
నిడుమలఁ బడుచుంటిఁగా-కొన్నాళ్లు
బలిమి దీఱె కండ్లు-పొగలుగప్పి-పగుల
బతిమాలుచుంటిఁగద-ఓ రామ ॥ అయ్యా॥

౭

అంతట మృతిఁబొంది-యాలయుచు యమునిచే
అతిబాధ లొందితిఁగా కొన్నాళ్లు
వింతగా నీ రీతి-పుట్టుచును గిట్టుచు
వేదనంబడుచుంటిఁగా-కొన్నాళ్లు
కంతుజనక భద్రా-చలపతివని నిన్ను
గన లేక తిరిగితిఁగా-కొన్నాళ్లు
వింతగ నే రామ-దాసుడనైతిని
ఇఁక నెట్లు బ్రోచెదవో-ఓ రామ ॥ అయ్యా॥

శా. బాలత్వంబునఁ గొన్ని నాళ్లు పదపః
భామాకుచాలింగనా
లోలాభ్యున్నతిఁ గొన్ని నాళ్లు మఱి యి
ల్లుః ముంగిలిః గొన్ని నా
ళ్లీలీలః విహరించితిః సుఖఫలం
బింతేమియుః లేదుగా
హాళి న్నీపదసేవ చేసెదను రా
మం! యార్తరక్షామణీ!'

వ. ఇవ్విధంబున రామదాసుగారు జీవులకుఁ గలిగెడి గర్భవేదనాదిక్లేశంబులు విచారించి తన కిఁక జన్మము లేకుండునటుల

దయచేసి కాపాడుమని శ్రీరామునిం దలంచి కీర్తింపుచున్నారు.

రాగము - పరాళి - ఏకతాళము

'ఎన్నిజన్మము లెత్తఁగవలయునో
యేలాగు తాళుదునూ—ఓ రామా

౧

నన్నింత కన్నడ—సేయుట నీకిఁక
న్యాయముకాదు సుమీ—ఓరామ
మొదటి నిబంధన—మున నగమాయువు
నిదురపాలై పోయెఁగా—ఓరామా
పదపడి తక్కి—న—సగములో పదియేండ్లు
బాలత్వమునఁ బోయెఁగా—ఓరామా — ఎన్ని

౨

వదలక యౌవన—మున పరభామల
వలలఁ దగుల నాయెఁగా—ఓరామా
ముదిసి సంసారాంధకూపములోఁ జిక్కి—
మునిఁగి తేలఁగ నాయెఁగా—ఓరామా
తను వస్థిరంబని—తారకనామము
తలపోయ లేనైతిఁగా. ఓరామా
దినదినమును బొట్ట—కొఱకు దీనుల వేఁడి
దీనత్వ మొందితి గా—ఓరామా
అనుదినమును గురు—నుప దేశ యోగము
నభ్యసింప నైతిఁగా—ఓరామా — ఎన్ని

ఎనసి నిమిషమైన మీపాదములపైని
మనసు నిల్పఁగనైతిఁగా—ఓ రామా
వాసిగ నిహములోఁ—బడిన పాటులెల్ల
పాసిన పాళముగా—ఓ రామా
మీసేవ చేసియు—మిమ్మే నమ్మిన భవ
పాశము లంటవుగా—ఓ రామా
లేశమైన కృపఁ—జేసి భద్రశైల
వాస కావఁగ రావుగా—ఓ రామా
ఆశతో నే రామ—దాసుఁడని ము నకు
దోసిలి యొగ్గితిఁగా—ఓ రామా ఎని॥

తో హా రా

ఇఁక నీ సంసారాంబుధిలోఁ బడఁ [illegible] నకలంకా! నీ పదమునఁ జేరిచి ఆదరింపవేల.

—ఇది [illegible]

వ. అని యివ్విధంబునఁ గోరి [illegible] చింతించి శ్రీరామచంద్ర పదార్చనంబొనర్చెడి సాక్షాత్ [illegible] రాముఁడే గలఁడని నిశ్చయించి రామదాసు [illegible] గుల నుతిసేయుచున్నా రెటువలె ననిన.

—:చతుర్వింశతి నామప్రతిపాదక ప్రస్తావ సమాప్తి:—

'శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండభాండ
తండోపతండ కరండమండలాఖండిత దీపిత [illegible]

నిర్గుణాతీత సచ్చిదానంద పరాత్పర తారకబ్రహ్మా
హ్వాయ దశదిశాప్రకాశం-సకల చరాచరా
ధీశం; కమలసంభవ శచీధవప్రముఖ నిఖిలబృం
దారకబృంద వంద్యమానసందీప్త దివ్యచరణా
రవిందం-శ్రీముకుందం, దుష్టనిగ్రహ శిష్టపరి
పాలనోత్కట కపటనాటకసూత్ర చరిత్రాం
చిత బహువిధావతారం శ్రీరఘువీరం;

కౌసల్యాదశరథమనోరథామందానంద
కందళితనిరూఢ క్రీడావిలోలన శైశవం-శ్రీ
కేశవం;

విశ్వామిత్ర యజ్ఞ విఘ్నకారణోత్కట
తాటకా సుబాహుబాహుబలవిదళన బాణ
ప్రవీణ కోపసరాయణం-శ్రీమన్నారాయణం;

నిజపాదజలరజఃకణాస్పర్శనీయ శిలా రూప
శాపవిముక్తగౌతమసతీవినుత మహీధవం
శ్రీమాధవం;

ఖండేందుధర ప్రచండకోదండ ఖండనో
ద్దండదోర్దండ కౌశికలోచనోత్సవ జనకచక్రే
శ్వర సమర్పిత సీతావివాహోత్సవానందం-శ్రీ
గోవిందం;

పరశురామభుజాఖర్వగర్వ నిర్వాపణాతా
నుగతరణవిజయవర్ధిష్ణుం-శ్రీవిష్ణుం;

పితృవాక్య పరిపాలనోత్కటజటావల్క-
లోపేత సీతా లక్ష్మణసహిత మహిత రాజ్యా-
భిమత దృఢవ్రత కలితప్రయాణారంగద్గంగా-
వతరణసాధనం-శ్రీమధుసూదనం;

భారద్వాజోపచార నివారిత శ్రమక్రమా
నిరాఘాత చిత్రకూట ప్రవేశక్రమం-శ్రీత్రి
విక్రమం;

జనకవియోగశోకాకులిత భరతశత్రుఘ్న
లాలనానుకూల బద్ధపాదుకాప్రదానసుధాసిక్త
తాంతఃకరణ దుష్టచేష్టాయమాన క్రూరకాకా
సుర గర్వోపశమనం-శ్రీవామనం;

దండకాగమన నిరోధ క్రోధ విరాధా
నలజ్వాలానిర్వాపణ జలధరం శ్రీధరం;

శరభంగ సుతీక్ష్ణాత్రిదర్శనాశీర్వాద ని
ర్వ్యాజకుంభసంభవ కృపాలబ్ధ మహాదివ్యా
స్త్రసముదయార్చితప్రకాశం-శ్రీహృషీకేశం;

పంచవటీతటీసంఘటిత విశాలపర్ణశాలా
గత శూర్పణఖానాసికాచ్ఛేదనావమాననావ
బోధన మహాహవారంభణావిజృంభణ రావణస
యోగ మాయామృగసంహార కార్యార్థలాభం
శ్రీపద్మనాభం;

రాత్రిచరవరవంచనాపహృత సీతాన్వే
షణపథపక్షిరథక్షోభశిథిలీకృత పక్షజటాయు

మోక్ష బంధుప్రియావసాన నిర్బంధన కబంధవ
క్త్రోదర శరీరనిరోదరం-శ్రీదామోదరం;

శబర్యుపదేశపంపాతటహనుమత్సుగ్రీవ
సంభాషిత బంధురోద్బంధుర దుందుభికళేబరో
త్పతన సప్తసాలచ్ఛేదన వాలివిదారణప్రసన్న
సుగ్రీవసామ్రాజ్యసుఖమర్షణం—శ్రీసంకర్షణం;

సుగ్రీవాంగద నీలజాంబవత్పనస కేసరిప్ర
ముఖ నిఖిల కపినాయక సేనా సముదయార్చిత
దేవం-శ్రీవాసుదేవం;

నిజదత్త ముద్రికా జాగ్రత్సమగ్రాంజనే
య వినయవచన రచనాంబుధి లంఘనోల్లంఘిత
లంఖిణీ ప్రాణోల్లంఘన జనకజాదర్శనాక్షకు
మారమారణలంకాపురీదహన తత్ప్రతిష్ఠిత సు
ఖప్రసంగ ధృష్టద్యుమ్నం శ్రీప్రద్యుమ్నం;

అగ్రజోదగ్రమహోగ్రనిగ్రహ పలాయ
మానావమాననీయ నిజశరణ్యాగణ్యపుణ్యాను
నయ విభీషణాభయ ప్రదానానిరుద్ధం-శ్రీమద
నిరుద్ధం;

అపారలవణపారావార సముజ్జృంభితో
త్కరణ గర్వ నిర్వాపణదీక్షా సమర్థసేతు ని
ర్మాణ ప్రవీణాఖిలతరుచరో త్తమం-శ్రీపురుషో
త్తమం;

నిస్తుల ప్రహస్త కుంభకర్ణేంద్రజిత్కుం
భ నికుంభాగ్నివర్ణాతికాయ మహోదర మహా
పార్శ్వాదిదనుజతను ఖండనాయమానానన కోదం
డగుణ శ్రవణశోషణ హతశేష రాక్షస వ్రజం
శ్రీ అధోక్షజం;

అకుంఠిత సాహోపకంఠ సముత్కంఠ దనుజ
కంఠీరవ కంఠ లుంఠనాయమానానన జయసమా
రంభం, శ్రీనారసింహం;

దశగ్రీవానుజ పట్టభద్రత్వాంకశక్యవిభవ
లంకాపురీస్ఫురత్ సకలసామ్రాజ్య సుఖాన్వి
తం-శ్రీమదచ్యుతం;

సకలసురాసురాద్యుత్ప్రజ్వలిత పావక
ముఖ పూతాయమాన సీతాలక్ష్మణానుగత
మహనీయ పుష్పకాధిరోహణ నందిగ్రామస్థిత
భ్రాతృభిర్యుత జటావల్కలవిసర్జనాంబర భూ
షణాలంకృత శ్రీయోవిసర్జనం-శ్రీజనార్దనం;

అయోధ్యానగర పట్టాభిషేక విశేష మ
హోత్సవ నిరంతరదిగంత విశ్రాంత హార హీర
కర్పూర పయఃపారావార పారద వాణీ కుం
దేందు మందాకినీ చందన సురధేను శరదం
బుదాళీ దరదంభోళి శతధారా ధావళ్య సుధ
కీర్తిచ్ఛటాంతర పాండురీభూత సభావిభా

జమాన నిఖిల భువనైక యశస్సాంద్రం-శ్రీమ
దుపేంద్రం;
భక్తజనతా సంరక్షణ దీక్షాకటాక్ష
విజృంభమాణశుభోదయ సముజ్జ్వరిం-శ్రీహరిం;
కేశవాది చతుర్వింశతినామగర్భసందర్భి
తనిజకథాంగీకృత మేధావరిష్ఠం - శ్రీవిష్ణుం;
సర్వసుపర్వ పార్వతీహృదయకమలతా
రక బ్రహ్మనామం సంపూర్ణకామం రామం;
భవతరణానుగుణసాంద్రం భవజనితభ
యోచ్ఛేదచ్ఛిద్రమచ్ఛిద్రం, భక్తజనమనోర
థోన్నిద్రం శ్రీమద్భద్రాచల రామభద్రం
రామదాస సుప్రసన్నం భజేఽహం భజేఽహం
భజేఽహం భజేఽహమ్'॥

అని యిట్లు బహువిధంబుల వినుతించి మఱియుం గృష్ణ
నామాభివర్ణనంబు సేయుచున్నా రెట్లనిన.

రాగము - అసావేరి - చాపుతాళము.

కలయే గోపాలం-కస్తూరీ
తిలకసుఫాలం-కుండలరుచి-లలితకపోలం
జలదసన్నిభ కాంతికాంతం
జగన్నాథపుర నిశాంతం॥ కల॥

౧

అనుపమరూపం-మహితమణి
కనకకలాపం-విగతగోప వనితానుతాపం

మునిమనోనీరేజతరణిం
వనజసన్నిభచారుచరణం॥ [illegible]॥

౨

అవితద్విజాతం—కరాంభోజ
నవనవనీతం—కమలభవ—భవమునిగీతం
వివిధకుసుమాలంకారం
విమలబృందావనవిహారం॥ [illegible]॥

౩

భాసితభానుం—భద్రాద్రిని
వాసనిదానం—దివ్యానంద—భాసురగానం
రాసకేళీవిరాజమానం
రామదాసస్తుతినిదానం॥'

వ. మఱియు నేమని వేఁడుకొనుచున్నాఁడు.

రాగము - మణిరంగు - ఆదితాళము.

'నందబాలం—భజరే—నందబాలం
బృందావన వాసుదేవ—బృందాలోలం॥ నందబాలం॥

౧

జలజసంభవాదివినుత—చరణారవిందం—కృష్ణ
లలితమోహనరాధావదన—నళినమిళిందం॥ నందబాలం॥

౨

నిటలతటస్ఫుటకుటిల—నీలాలకబృందం—కృష్ణ
ఘటితశోభితగోపికా—ధరమకరందం॥ నందబాలం॥

3

గోదావరీతీరవాసం—గోపికాకామం-కృష్ణ
ఆదిత్యవంశాబ్ధిసోమం—భద్రాద్రిధామం॥' నందబాలం॥

వ. ఈ ప్రకారంబుగా రామదాసుగారు రాముని వినుతింపుచు
న్న సమయంబునందు.

శ్లో॥ హ॥ రా॥

అతులితనుతివిని యార్తశరణ్యుం—డదృశ్యుండై వేగముగా
సుతోషుండా! నీవిఁక పాలయకు మెచ్చితి—సుఖపదమిచ్చెద బాగా
అని జగదీశుండు రాముండిచ్చెను అడిగినవరముల నన్ని
ఘను నరత్నా! యీభువిలోనుండుమిఁక నుత్కర్షంబులు కొన్ని
అనుల నీవు నంగీకరించుటకు-నంపెద సుమిరథ మేను
భువనంబులు పొగడంగ రమ్ము నాభువనమునకు రయమునను
—ఇది వినరయ్యా

వ. అని యిట్లదృశ్యుండై యా దేవుం డానతిచ్చిన మధురవచ
నంబులు కర్ణగోచరంబులగుటయు రామదాసుగారందు
వలనం గలిగిన యానందాతిశయంబునం బరవశులై రామ
నామం బఖిలజగన్మయం బని వచింపుచున్నారు.

రాగము — వరాళి — ఆటతాళము.

అంతా రామమయం—బీ జగ
మంతా రామమయం

1

అంతరంగమున—నాత్మారాముం డ
నంతరూపముల—వింతలు సలుపఁగ

సోమసూర్యులును-సురలు తారలును
ఆ మహాంబుధులు-వనసీజంబులు॥ (రా॥ తా॥)

2

అండాండంబులు-పిండాండంబులు
బ్రహ్మాండంబులు-బ్రహ్మలు మొదలుగ
నదులువనంబులు-నానామృగములు
విదితకర్మములు-వేదశాస్త్రములు॥ (రా॥ తా॥)

3

అష్టదిక్కులును-నాదిశేషుడును
అష్టవసువులును-నరిషడ్వర్గము
ధీరుడు భద్రాచలరామదాసుని
కోరిక లొసంగెడి-తారకనామము॥ (రా॥ తా॥)

మ. ప్రకటోంకారనివాసమున్ ప్రా[illegible]
భద్వేషిజపత్యంబు తా
రకమున్ మౌనినుతంబు నాజకులమం
త్రంబౌసురధ్వంసమున్
సకలార్త్యావనమున్ జగత్ప్రకటమున్
సన్ముక్తిమార్గంబు మ
మకషడ్వర్గహరంబు రామ విలస
న్మంత్రంబు నస్ఫోప్రవుతన్.

వ. ఇట్లు రామనామాభివర్ణనం బాచరించి దాసీయుఁ జనసిద్ధికిఁ గారణంబగు వైరాగ్యం బత్యుత్తమంబని వివరించుచు చున్నారు.

రాగము-నాదనామక్రియ-ఆదితాళము.

భళిరా వైరాగ్యమెంతో-బాగై యున్నాదీ-చం
చలమైన నామనసు నిశ్చలమై యున్నాదీ॥ భళి॥

౧

అరిషడ్వర్గములు-నన్నంటకున్నావి శ్రీ
హరినామస్మరణ జిహ్వా-కనువై యున్నాది॥ భళి॥

౨

గురుధ్యానమందే మనసు-కుదురై యున్నాది-చిత్త
మరుగుపదియాఱింటిమీఁద-నిరవై యున్నాది॥ భళి॥

౩

పరులధనము జూడ పెచ్చు-పెరుగకున్నాదీ-అల
పరభామలయందు మాతృ-భావమున్నాదీ॥ భళి॥

౪

పరమశాంత మెన్నఁగను-బాగై యున్నాదీ-మాకు
పరతత్త్వమందే బుద్ధీ-పట్టియున్నాదీ॥ భళి॥

౫

విరసము వేరు లేని-విధమై యున్నాదీ-ప్రకృతి
శిరఁబాసి మోక్షమునకు-తెరువై యున్నాదీ॥ భళి॥

౬

గురుఁడు భద్రాద్రీశునందే-గుఱుతై యున్నాదీ-యెప్పు
డరలేక రామదాసుఁ డనఁదగి యున్నాదీ॥ భళి॥

ఉ. తత్తభోగానువిహారచిత్తులకుం బొం
దన్ దూరమై భక్తిసం

యుతయోగీంద్రుల కెల్లఁ బ్రాపగుచు నే
ద్యుఁడై చిదానందసాంద్రుఁడై
క్షితిపుత్రీహృదయప్రమోదకరుఁడై
చెల్వొందు శ్రీరాముఁడే
సతతంబున్ శరణంబు నేఁ డెపుడు మా
కు శ్రీసమాకాంతుఁడై.'

వ. ఇవ్విధంబున వైరాగ్యప్రభావంబు [illegible] బులయందాసక్తి లేక [illegible] జరాభారంబుచేఁ బీడింపఁబడక [illegible] చేరఁగలిగెడినో కదా! యని రామదాసుగారు [illegible] చేయుచున్నారఁట!

రాగము - మోహన - ఆదితాళము.

'గోవిందా సుందర మోహన-దీన
మందార గరుడవాహన-భవ
బంధాదిదుష్కృతదాహన-భక్త
వత్సల త్రైలోక్యపావనా గోవిం॥

౧

సతిసుతులపై ప్రేమ రోసితి-సత
తము నీపై భారము వేసితి-మది
నినుఁ గనులఁ జూడఁ గోరితి, నీ
దయ కెప్పుడెదురుచూచితి గోవింద

౨

[illegible] గసములనుండి వేడితీ-ఎంతో
[illegible] రాగములు విడనాడితీ
[illegible] నీనామము పాడితీ-మెరసి
[illegible] విధము వేడితీ గోవిం॥

3

[illegible] వెండుసూ-ఏ
[illegible] కృపం గందునూ-నా
[illegible] నమ్మియుందునూ-నా
[illegible] చేకొననే మందునూ గోవిం॥

౪

అ[illegible]వని నమ్మినందుకూ-ఆశ్ర
[illegible]చిన శ్రమపెట్టేదెందుకూ-మిము
[illegible] కొలిచేటెందుకు-మా
[illegible]ర్వాకృతమనేటందుకూ గోవిం॥

౫

[illegible]నచ్చె నిదిగో వార్థకం-ఇంక
[illegible]పేదుట చాల సాన్నిధ్యం ఎం
తని వినిపింతు నీగోప్యం-మీ
[illegible]డు చూపెదరో మీరూపం॥ గోవిం॥

౬

భద్రగిరియందు లేవేమో-ఉనికి
ని[illegible]మైన మొఱ విని రావేమో-క

రిని గాచిన హరివి కావేమో—రామదా
సుని మొఱ విని వేగరావేమో॥ గోవింద॥

రాగము - కల్యాణి - ఆదితాళము.

రామ కృష్ణ గోవింద నారాయణా—శ్రీ
రామ కృష్ణ గోవింద నారాయణా॥ రామ॥

౧

రామ కృష్ణా యని ప్రేమతో పిలిచిన
మోమైనఁ జూపవేమి నారాయణా॥ రామ॥

౨

అండజవాహన పుండరీకాక్ష నీ
దండఁజేరినానయ్య నారాయణా॥ రామ॥

౩

మాధవ విష్ణు మధుసూధన శ్రీధర
శేషశయన శ్రీమన్నారాయణా॥ రామ॥

౪

వాసుదేవ ముకుంద—వనమాలి చక్రధర
నారసింహాచ్యుత నారాయణా॥ రామ॥

౫

పతితుఁడనని మిమ్ము—బతిమాలుకొన్న సీతా
పతి నన్ను కావవేమి—నారాయణా॥ రామ॥

౬

రామదాసుని బ్రోవ—ప్రేమతో భద్రాచల
ధాముఁడవైన శ్రీమన్నారాయణా॥ రామ॥

౭

వ. అని యివ్విధంబున రామదాసుగారు నిర్మలచిత్తంబున దేహాద్యభిమానంబులు వదలి రాముని యనంతనామంబుల సర్తనంబు సేయుచున్నారు.

తోహరం.

నగుణానగుణానతిక్రమ మొప్పంగఁగడపె రామదాసిలలోన్
సగుణపదంబును జేరుపంటా పుష్పకముం పెనుదాసునకున్.
రఘపముఁ జూంచిరయూ రామదాసుఁడతిరమ్యముగా నందఱికిన్
సదయతఁజెప్పుచుసన్నుతి జేయుచు సాగెను శ్రీహరిపురికిన్

—ఇది విఁరయ్యా

వ. ఇట్లు విమానరాజంబు శ్రీహరిప్రేరితంబై సాక్షాత్కరించిన నా యభిమానంతుం డత్యంత సంతుష్టాంతరంగుండై కృతార్థుండ నైతి; నింక నీ విమానంబు నధిరోహించి మహీకుమారికా మనోనాయకుని పాదారవిందంబు లర్చింపం జని యెదంగాక యని సకలేంద్రియంబులను వశ్యంబుఁ జేసి కొని మోహంబు నిర్మూలంబు చేసి సత్పురుషుల కాశ్రితనసంబు సేయుటనై జంబు గావునఁ బహుదినంబులనుండి తనకు శుశ్రూషలు సేయుచు నాశ్రయించియున్న తన భార్యం బిలిచిన నా సాధ్వి కొంచెము పనియున్న దివచ్చెదననిన నీ ప్రాప్తం బింతియ యని విమానంబుపయి గూర్చుండి పురంబునందలి భగవద్భక్తులం గని యిట్లని యనుచున్నారు.

రాగము—పున్నాగవరాళి—ఆదితాళము

తరలీ పోతాము చాలా—దయయుంచండి—ఇకను
మళ్లీ జన్మాలకు రాము—మదిలోనుంచండి॥ తరలీ ॥

౧

బాళ్లగట్టి భక్తవరులు భజనలు సేయుచుండగా సమారాధన
పేళ్లుగలసినట్టి దాగి - నోరెఁగి తేగముగా
సోహమని యెడి కత్తిగిని - చేసి పూసి - యిష్ట
మోహపాశములనెల్ల - మొదటికే త్రెంగిన సాక్షి ॥

౨

ఈషణత్రయములనెల్ల - నిలలోనే డుంగి - నేను
తోషసాగరమునందే - సంచరించుచుండగా
తారకమంత్రోపదేశ - ధారలను గ్రోలి - నేను
మీఱగాను మోక్షపదవి - మెచ్చి నేఁ గాంచి సాక్షి ॥

౩

ఆరుకమలములమీఁద - సద్భాగ్యమైన - సహ
స్రారకమలమందుఁ జేరి - సుఖాసీనుఁడగుచు
చక్కని భద్రాద్రిరామ - స్వామికృపను గాంచి
పెక్కు రామదాసుఁడను - పేరు చేకొనుచు సాక్షి ॥ శ్రీరామ ॥

శా. గాలిం దూలిన వానచేఁ దడిసినన్
గాఢాగ్నిచేఁ గ్రాఁగినన్
వ్యాళం బాత్మవిముక్తకంచుకముచే
వ్యామోహముం దాల్ప ని
ట్లాలోలాంగముసై నిరూఢమను తా
హంకారముల్ లేక యా
త్మాలోకస్థితి నుండెఁ బండితుఁడు ని
త్యానందమున్ బొందుచున్.

దోహా.

[illegible] శ్రీరామదాసుఁడిల సద్గతి కేఁగఁగ వేగా
[illegible] గురిసిరి యమరులు అతిహర్షముతో బాగా.
—ఇది వినరయ్యా

[illegible] రామదాసు[illegible].

సీ. [illegible] ప్రదీప్తశర
[illegible] రఘునాశకారియై
[illegible]
[illegible] శ్రీ[illegible]సం
[illegible]
డై సహాలక్ష్మణుఁడై చరించు సు
[illegible] రఘురాము సంస్మరణ
చేసి యభీష్టము నొందె ధీరుఁడై.

వ. [illegible] రామదాసుభార్య తన పెనిమిటి పిలిచినపుడు చే
యుచున్న గృహకృత్యమును దీర్చుకొని వెలపలికి వచ్చి
సింహాసనముం జూచుచు నూర్ధ్వముఖులై యుండెడి పురజ
నంబులం జూచి కొంతెనడి యూరక నిలిచియుండి పిదప తన
భర్త పరమపదంబునకుం బోవుచు తన్నుఁ బిలుచుట దెలిసి
[illegible] బమ్మహాత్ముని సేవఁ జేయని నేరమిం
జేసి యిపుడు నిర్భాగ్యదశ నొందితిఁగదా యని చింతించి
గృహమును పరిత్యజించి భద్రశైలశిఖరంబున శ్రీరామ
దేవుని యాలయముఖమంటపంబునందుఁ జేరి యిట్లని
మొఱఁబెట్టుచున్నది.

రాగము - సావేరి - ఆదితాళము.

'అయ్యయ్యో నేనేరనైతిని - ఆది
నారాయణుఁ దెలియనైతిని
నెయ్యాలు జన్మాల నెలలఁ జెందితిఁగాని
చయ్యన సద్గతి సాధింపలేనైతి ॥అయ్యయ్యో॥

౧

మోసమేమని తలఁచి [illegible]
వాసనల తగిలినే విందు
ఆశాపాశములను-నరసి త్రోఁచి [illegible]
వాసిగ వైరాగ్య-వాసనఁ గననైతి ॥అయ్యయ్యో॥

౨

మూఁడు మేలని నమ్మియుంటి - నిగు
మూఁడు శత్రులఁ గూడియుంటి
మూఁటి రెంటి గూర్చి మూఁటి [illegible]
కూటస్థుఁ బొడగని - కూడఁగలేనైతి ॥అయ్యయ్యో॥

౩

బంధకములు ద్రుంచివేసి-భద్ర
గిరిరాఘవులఁగోనే గలసి
సదయుఁడై నెలకొన్న శ్రీ [illegible]
స్థిరముగ చేపట్టి—పోషించు మననైతి' ॥అయ్యయ్యో॥

వ. ఇవ్విధంబునఁ జింతించి యా ర్తశరణ్యుఁడు నన్ను [illegible] గూర్చకపోయెనేని నే నీముఖమంటపంబు [illegible] శనవ్రతంబున నసువుల విడిచి [illegible]

బాధే లేదనని పరమద్భుతీభూతచిత్తురాలై యున్న యామెచి త్తంబు రాముఁ డెరింగి యామెకు ప్రత్యక్షంబై 'శీఘ్రముగా నీ కు పరమపదంబిచ్చెద: నిచ్చటికో వెలలో ధర్మకార్య ములు నెఱవేర్చుచు నీసుతుండీధర్మంబులను పరిపాలనంబు సేయునట్టి ప్రాయంబు వచ్చు పర్యంతం బీ భద్రశైలంబున గోలసీనస్కైంకర్య బు చేయుచుండు' మని యాజ్ఞాపించి యంతర్హితుండై నంత నాయమయును రామాజ్ఞాప్రకారం బున గోలసీ కైంకర్యంబు చేయుచు ప్రారబ్ధంబు ననుభవిం చి పరమపదంబుఁ జేరెను.

తోహరా.

రామదాసుకథ వరదరామదాస్ రచియించెనుసూచనగా ప్రేమతో డ సింగరిదా సీకథ ప్రకటనపఱచెను బాగా.
ఈ చరిత్రమును నింపుగ విని పఠియించినవారలకెల్లన్
శ్రీహరిరును గైవల్యపదవి సీతా రాములదయవల్లన్.
ఇది వినరయ్యా శ్రీహరిగోవిందా యనరయ్యా జనులూ
సదయుండు శ్రీరామదాసు కథ విని సద్గతిగనరయ నరులూ.
శీఘ్రముగ భద్రాచలమందున చెలఁగు శ్రీరాములకృపనూ
ప్రాకటముగ రామదాసుండరిగె పరమపదంబునకూనూ
—ఇది వినరయ్యా

శ్లో. మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే।
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్॥

వేదవేదాంత వేద్యాయ మేఘశ్యామలమూర్తయే।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళం॥

చ. ప్రకటితకోసలేంద్రునకు
భవ్యగుణాఢ్యునికిం జక్రవర్తికిన్
త్రకునకు సార్వభౌమునకు
రామునకు న్నిగమాంత వేద్యునకున్
సకమల మేఘవర్ణునకు
సర్వజగజ్జన మోహనస్వరూ
పకునకుఁ బుణ్యకీర్తికిం గృపా
నిధి కెప్పుడు భద్ర మయ్యెడున్.

మంగళహారతులు

(౧. వ మంగళహారతి)

రామచంద్రాయ జనక–రాజజామనోహరాయ
మామకాభీష్టదాయ–మహితమంగళం॥ ॥రామ॥

౧

కోసలేశాయ మంద హాసదాసపోషణాయ
వాసవాదివినుతస–ద్వరద మంగళం॥ ॥రామ॥

౨

చారుకుంకుమోపేత–చందనానుచర్చితాయ
హారకటకశోభితాయ–భూరిమంగళం॥ ॥రామ॥

౩

లలితరత్నకుండలాయ-తులసీవనమాలికాయ
జలజసదృశ దేహాయ-చారుమంగళం॥ రామ॥

౪

దేవకీపుత్రాయ-దేవదేవోత్తమాయ
చాపజాతగురువరాయ-భవ్యమంగళం॥ రామ॥

౫

పుండరీకాక్షాయ-పూర్ణచంద్రాననాయ
అండజాతవాహనాయ-అతులమంగళం॥ రామ॥

౬

విమలరూపాయ వివిధ-వేదాంతవేద్యాయ
సుజనచిత్తకామితాయ-శుభగమంగళం॥ రామ॥

౭

రామదాసమృదులహృదయ తామరసనివాసాయ
స్వామి భద్రగిరివరాయ-సర్వమంగళం॥ రామ॥

(౨.వ మంగళహారతి)

జయమంగళం నిత్య శుభమంగళం

౧

శ్రీగుణునకు వసుధిగం-భీరునకు దుష్టసం
హారునకు ఘనమణీ-హారునకును
హారనీహారకర్పూర-సార హీర పటీర
తారాధిప కీర్తి-స్ఫారునకును॥ జయమంగళం॥

౨

మంగళము రామునకు—మహిత గుణధామునకు
మంగళము క్షీరాబ్ధి—మందిరునకు
మంగళము మునిబృంద—మానస నివాసునకు
మంగళము సర్వగుణ—మందిరునకు॥ జయమంగళం॥

౩

ఆద్యునకు బ్రహ్మాది—వేద్యునకు సర్వసం
వేద్యునకు భవరుజా—వైద్యునకును
సద్యఃఫలప్రదున—కాద్యంతరహితునకు
విద్యావివేకజన—హృద్యునకును॥ జయమంగళం॥

౪

జైత్రునకు సౌమిత్రి—మిత్రునకు భక్తజన
చైత్రునకు నవపద్మ నేత్రునకును
మిత్రవంశాబ్జ—సన్మిత్రునకు వినుత
పాత్రునకు జగదవన—సూత్రునకును॥ జయమంగళం॥

3. వ మంగళహారతి

మంగళం మంగళం మంగళం—శుభ
మంగళాలయ భవతే !

౧

కోటిమన్మథ సమరూపా—శత కోటికీర్తికలాపా
హాటకాంబర తాటకాంతక—ఘోటకాదిని శాటసంహారా ॥ మం॥

విమలనై భవనముల—వెలయుచుండే నేగ్రహణా
రమణతో నెలసితివి—రఘురామ చంద్రా॥

హెచ్చరిక

హెచ్చరిక శ్రీరామ—హెచ్చరిక రామా
హెచ్చరిక రఘురామ—హెచ్చరిక రామా॥

౧

బంగారుగిన్నియల—పొంగుచున్నది పాలు
అంగనలు దెచ్చినా—రన్న హెచ్చరికా
పచ్చకర్పూరమునిదె—హెచ్చుగా సీతమ్మ
ఇచ్చుచున్నది రామ—దేవ హెచ్చరికా॥

౨

పరగ బంగరుపళ్లె—రములు వారు భక్తు
వరు లేయుచున్నారు—వరద హెచ్చరికా
పరిమళద్రవ్యములు—పన్నీరు లిప్పినారో
పరమదయ గొను సార్వ—భౌమ హెచ్చరికా॥

౩

బోటు లిరువురు వీవ—నలూటి సేవింత్రు
నీటుగను వినుతట్టి—మేటి హెచ్చరికా
వాసిగా నరసింహ—దాసపోషా శ్రీని
వాసుడా భద్రాద్రి—ధీశ హెచ్చరికా॥



రామాయణకథానిబద్ధమంగళ

[illegible]

[illegible] మర్దించి
[illegible] సవనంబుఁ గాంచి పిదప
[illegible] శైవగురువిల్లు
[illegible] విఱిచి చెలువుఁగాంచి
[illegible] సత్కీర్తి
[illegible] భంగపఱిచి
[illegible] సోదరా
[illegible] వనము కేఁగి
[illegible] గోల్పించి
[illegible] రాక్షసులఁ ద్రుంచి
[illegible] మారీచుని వధించి
వనితను గోల్పోయి యనుజుఁ గూడి
[illegible] నొకచోట
గృధ్రరాజునకుఁ బరక్రియ లొనర్చి
[illegible] జవి చూచి భక్షించి
[illegible] కీశనాథు
వాలిని [illegible] వనచరరాజ్యంబు
సుగ్రీవున కొసంగి సుగుణి వైన
[illegible] వైదేహి యున్నట్టి
చోటు నెఱింగి వనాటకోటి

కొలువఁగా నడిచి వే జలధిఁ దాఁటెను శ్రీ
సేతుబంధ మొనర్చి శీఘ్రముగను
రావణాదిక సర్వ రాక్షసులను ద్రుంచి
లంక విభీషణున కిచ్చి

తే. భూమిజను గూడి సాకేతపురమునఁ
ధరణిలోపల సింగరి దాసుఁ బ్రోవఁ
బట్టభద్రుండైనట్టి పరమ పురుషు
దయను కృతిఁ బ్రోవు మాచంద్రతారకముగను.

శ్రీ భద్రాచలరామదాసు చరిత్రము

సంపూర్ణము.

